
అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సోమవారం 2-01-2023 సమగ్ర తెలుగు దినపత్రిక



జమ్ముకాశ్మీర్‌లోని గుల్మర్గ్‌లో మంచుకురుస్తున్న వేళ పర్యాటకుల సందడి..

సంపుటి : 8 సంచిక : 318 | Published from Khammam, Rangareddy, Hyderabad, Karimnagar | www.navatelangana.com | 10 పేజీలు వెల : 6.50

అందర్నీ కలిపేది పుస్తకమే



ఆస్తికునికి..నాస్తికునికి సమాన హక్కు

- లెఫ్టిస్టయినా..రైటిస్టయినా పుస్తకాలు చదవాలి.. చర్చించాలి
- పిల్లల్లో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలి
- మార్పు అనివార్యం..స్వాగతించాలి
- మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రైటిస్టు అయినా, లెఫిస్టు అయినా, ఇంకే భావజాలమున్నప్పటికీ మనుషులందర్నీ కలిపే గొప్పతనం పుస్తకానికి ఉందని మహారాష్ట్ర మాజీ గవర్నర్, కేంద్ర మాజీ మంత్రి చెన్నమనేని విద్యాసాగర్‌రావు చెప్పారు. ఆస్తికునికి, నాస్తికునికి ఈ దేశంలో సమాన హక్కు ఉందనీ, ఏ అంశంపైనైనా క్షుణ్ణంగా చదివి సహృదయ వాతావరణంలో చర్చ జరిపితే బాగుంటుందన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని కళాభారతిలో జరుగుతున్న హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ముగింపుసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నిరంతర సాహిత్య చర్చల ద్వారా తాత్విక చింతనను, భారతి విజ్ఞానాన్ని, ఉపనిషత్తులను, ఇతిహాస గ్రంథాల విజ్ఞానాన్ని దర్శించవచ్చని అన్నారు. భాస్కరాచార్య గ్రంథాలను ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేశానన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా సమతా స్ఫూర్తిని ప్రజలమధ్య నింపడానికి కృషిచేశారని పేర్కొన్నారు. పిల్లలందరిలోనూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని తయారు చేయించడం అభినందనీయమన్నారు. హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రాంగణానికి ఒగ్గుకథ కళాకారుడు మిద్దెరాములు, చర్చావేదికకు అలిశెట్టి ప్రభాకర్ పేర్లు పెట్టడం అన్నివిధాలా ఆమోదయోగ్యమన్నారు. ఈ బుక్ ఫెయిర్‌లో 80 ఏండ్లకు పైబడిన రచయితలు తమ పుస్తకాలను అమ్ముతుంటే కండ్లల్లో నీళ్లు తిరిగాయని చెప్పారు. ఈ వయస్సులోనూ పుస్తకాలు రాయడం, తమ భావాలను ప్రజలకు అందించాలనే తపన స్ఫూర్తిదాయకం అన్నారు. అలాంటి మార్పును

...9లో

ఎర్రజెండానే ప్రజల గొంతుక

పుస్తకావిష్కరణలో జూలూరు గౌరి శంకర్, పాశం యాదగిరి



వివరాలు 9లో..

కొత్త ఏడాది బండ బాదుడు



వాణిజ్య సిలిండర్‌పై రూ. 25 పెంపు

న్యూఢిల్లీ : కొత్త ఏడాదిలో జనాల జేబులకు చిల్లులు పెట్టే చర్యను మోడీ సర్కారు మొదలు పెట్టింది. తాజాగా గ్యాస్ ధరల పెంపునకు దిగింది. వాణిజ్య ఎల్పీజీ సిలిండర్‌పై రూ. 25 పెంచింది. గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ ధరలలో మాత్రం ఎలాంటి మార్పూ లేదు.

అయితే, ఈ పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలు గృహిణులపై భారం మోపనప్పటికీ.. రానున్న రోజుల్లో హోటళ్లు, రెస్టారెంట్లలో ధరల పెరుగుదలకు కారణం కానున్నాయి.

అలాగే, చిరువ్యాపారులపై ఈ పెరిగిన ధరలు భారం మోపనున్నాయి. ఇది పరోక్షంగా వినియోగదారులు, సామాన్యుల పైనే ప్రభావం చూపుతుందని దేశ ప్రజలు మోడీ సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా పెరిగిన ధరల ప్రకారం దేశ రాజధానిలో వాణిజ్య సిలిండర్ ధర రూ. 1769కి చేరింది. దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో చూస్తే.. చెన్నైలో రూ. 1917,

...9లో

ఆందోళనలో రైతాంగం

ఎరువులు కొనలేం

భరించలేని స్థాయిలో ధరలు..తగ్గుతోన్న వినియోగం

- కాంప్లెక్స్, పొటాష్‌లకు దూరం
- యూరియా, డీఏపీ వైపు మొగ్గు

నానాటికీ పెరుగుతున్న ఎరువుల ధరలను భరించలేక రైతులు అనివార్యంగా వాటి వినియోగాన్ని తగ్గించుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాస్త తక్కువ రేట్లపై లభించే యూరియా, డీఏపీ వంటి ఎరువుల వైపు రైతాంగం మొగ్గు చూపుతున్నది. దాదాపు మూడేండ్లుగా ఒక వైపు కోవిడ్ సంక్షోభం సాగుదారులను అతలాకుతలం చేయగా, ఇదే సమయంలో కేంద్రం ఎరువుల సబ్సిడీలకు కోతలు పెట్టింది.



న్యూఢిల్లీ : అంతర్జాతీయంగా ముడి సరుకుల ధరలు పెరుగుతున్నాయంటూ రాయితీలను తగ్గించడంతో పాటు నగదు బదిలీ (డీబీటీ) విధానాన్ని అమలు చేస్తోంది. పోషకాధారిత సబ్సిడీ (ఎన్‌బీఎస్) పాలసీతో యూరియా మినహా తతిమ్మా ఎరువుల ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఎరువుల కంపెనీలు ఇష్టానుసారం కాంప్లెక్స్, పొటాష్ ఎరువుల ధరలను పెంచుకుంటూ పోతున్నాయి. ఎరువుల ధరలు కంపెనీ కంపెనీకో విధంగా, రోజుకో తీరుగా మారిపోతున్నాయి.

తక్కువ ధర ఫెర్టిలైజర్ వైపు

కేంద్రం ఎన్‌బీఎస్ పాలసీలో నైట్రోజన్ (ఎన్)కు మాత్రమే సబ్సిడీ ఇచ్చి ధరలను నిర్ణయిస్తోంది. ఫాస్పరస్ (పీ), పొటాష్ (కే) ఎరువులకు ఎప్పటికప్పుడు పోషక ఆధారంగా నిష్పత్తి ప్రాతిపదికన కిలోల వంతున సబ్సిడీ నిర్ణయిస్తోంది. పెరిగిన ముడి సరుకులకు తగ్గట్టు సబ్సిడీ నిర్ణయించకుండా ఎంతో కొంత నిర్ణయించి చేతులు దులుపుకుంటోంది. దాంతో కాంప్లెక్స్, పొటాష్ ఎరువుల ధరలు ప్రస్తుత కాలంలో విపరీతంగా

...9లో

ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో

నుమాయిష్ ఒకటి

దేశం నలుమూలల నుంచి పాల్గొని ఆస్వాదించండి

- నుమాయిష్ ప్రారంభోత్సవంలో మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నుమాయిష్ ప్రపంచ వ్యాపార సమ్మేళనాల్లో ఒకటని ఎగ్జిబిషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చెప్పారు. దేశ నలమూల నుంచి పాల్గొని నుమాయిష్‌ను ఆస్వాదించాలని కోరారు. దీనికి ఇంత పేరు తెచ్చేందుకు ఎంతో మంది కృషి చేశారని గుర్తు చేశారు. ఎగ్జిబిషన్ సొసైటీ, ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడిగా తెలంగాణ వ్యాప్తంగా 19 విద్యాసంస్థలకు నిధులు సమకూరుస్తున్నదన్నారు. సుమారు 30,000 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నదని తెలిపారు. ప్రత్యేకంగా మహిళా విద్యను ప్రోత్సహించేందుకు విద్యాసంస్థలు నడుపుతున్నదని వివరించారు. 1938 లో ప్రారంభించిన నుమాయిష్ దేశ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పొందిందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లిలోని ఎగ్జిబిషన్ సొసైటీ నిర్వహిస్తున్న 82వ ఎగ్జిబిషన్‌ను మంత్రి ప్రారంభించారు. రైలు బండిపై తిరిగి అన్ని స్టాళ్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ హైదరాబాద్, సికింద్రాబాద్‌ల్లోనే కాకుండా కుల్కచర్ల, పరిగి, నిర్మల్ వంటి దూర ప్రాంతాల్లోనూ విద్యాసంస్థలు ప్రారంభించిందని తెలిపారు. అందులో సుమారు 2,000 మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. దీని ద్వారా ప్రతి ఏటా దాదాపు 10వేల మంది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఉపాధి పొందుతున్నారని అన్నారు. నుమాయిష్ ఇంత ఇమేజ్ సంపాదించడం సామాన్యమైన విషయంకాదన్నారు. తద్వారా

...9లో

రూపు రేఖలే మారిపోయాయి

సివరేజ్ పనులు పూర్తయితే..మొట్ట మొదటి నగరంగా హైదరాబాద్ : మంత్రి కేటీఆర్

- కొత్తగూడ-గచ్చిబౌలి ఫ్లై ఓవర్ ప్రారంభం



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ రూపురేఖలే మారిపోయాయని, అందుకు సీఎం కేసీఆర్ దిశా నిర్దేశమే కారణమని మున్సిపల్ పట్టణాభివృద్ధి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె. తారక రామారావు అన్నారు. కొత్తగూడ నుంచి గచ్చిబౌలి వరకు రూ.263 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఫ్లై ఓవర్‌ను ఆదివారం మంత్రి ప్రారంభించారు. ఫ్లై ఓవర్ శిలా ఫలకాన్ని ఆవిష్కరించగా ప్రాజెక్టు సీఈ దేవానందం, ఎస్‌సీ వెంకట రమణ రిబ్బన్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రానున్న ఏప్రిల్ వరకు సివరేజ్ పనులు పూర్తయితే దేశంలోనే వందకు వంద శాతం సివరేజ్ కలిగిన మొట్ట మొదటి నగరంగా హైదరాబాద్ నిలుస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని మౌలిక వసతులు హైదరాబాద్‌లో కల్పిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌కు విద్య, ఉపాధి కోసం పలు రాష్ట్రాల నుంచి ప్రజలు వస్తున్నారని, ఈ నేపథ్యంలో

...9లో



భారత్‌లో పెరిగిన నిరుద్యోగం

డిసెంబర్‌లో 16 నెలల గరిష్టానికి

- నిరుద్యోగ రేటు 8.30 శాతంగా నమోదు : సీఎంఐఈ

న్యూఢిల్లీ : దేశంలోని మోడీ పాలన నిరుద్యోగుల పాలిట శాపంగా మారుతున్నది. కేంద్రం అనుసరిస్తున్న అస్తవ్యస్త విధానాలు, ప్రయివేటీకరణే లక్ష్యంగా ప్రభుత్వ ఆస్తుల అమ్మకం, కార్పొరేట్ల ప్రయోజనాలకే ప్రాధాన్యతనివ్వడం.. వెరసి భారత్‌లో నిరుద్యోగం ఏటికేడూ పెరిగిపోతున్నది. ఈ సారి కూడా భారత్‌లో గతేడాది డిసెంబర్‌లో నిరుద్యోగ రేటు 8.30 శాతానికి పెరిగింది. ఇది 16 నెలల గరిష్టం కావడం గమనార్హం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమి (సీఎంఐఈ) నుంచి వెలువడిన సమాచారంలో ఈ విషయం వెల్లడైంది.

సీఎంఐఈ సమాచారం ప్రకారం.. భారత్‌లో నిరద్యోగ రేటు గతేడాది నవంబర్‌లో 8 శాతంగా ఉన్నది. అయితే, అది డిసెంబర్‌లో 8.30 శాతానికి పెరగడం గమనార్హం. ఇటు పట్టణ ప్రాంతాల్లోనూ నిరుద్యోగ రేటు ఆకాశాన్ని చూసింది. ఇక్కడ నిరుద్యోగ రేటు నవంబర్‌లో 8.96 శాతంగా నమోదు కాగా.. అది డిసెంబర్‌లో 10.09 శాతానికి ఎగబాకింది. అయితే, గ్రామీణ భారతంలో మాత్రం నిరుద్యోగ రేటు స్వల్పంగా తగ్గింది. ఇది నవంబర్‌లో 7.55 శాతం నుంచి డిసెంబర్‌లో 7.44 శాతానికి పడిపోయింది. కాగా, డిసెంబర్‌లో పెరిగిన నిరుద్యోగ రేటు హర్యానాలో అధికంగా 37.4 శాతంగా నమోదైంది. ఆ తర్వాతి స్థానంలో రాజస్థాన్ (28.5 శాతం), ఢిల్లీ(20.8 శాతం) లు ఉన్నాయి.

దేశంలో నానాటికి పెరిగిపోతున్న నిరుద్యోగంపై దేశంలోని

...9లో

తాగుతూ...తూలుతూ...

6 రోజుల్లో రూ.1,111.29 కోట్ల మద్యం అమ్మకాలు



- 'మత్తు'తో కొత్త ఏడాదికి స్వాగతం

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా యువతరం మద్యం తాగడాన్ని ఫ్యాషన్‌గా భావిస్తుండటంతో 'కిక్కు' లేకుండా ఏ కార్యం జరగట్లేదు. దుఖానికీ, సంతోషానికీ, బంధాలకు మద్యం వారధిగా నిలుస్తూ, మత్తుతో యువతరాన్ని నిద్రపుచ్చి,

...9లో

చంద్రబాబు సభలో మళ్లీ తొక్కిసలాట


ముగ్గురు మహిళలు మృతి

- కానుకల పంపిణీ సందర్భంలో గుంటూరులో ఘటన



గుంటూరు : గుంటూరు వికాస్ నగర్‌లో ఉయ్యూరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి చేపట్టిన జనతా వస్త్రాలు, సంక్రాంతి కానుకల పంపిణీలో పెద్ద ఎత్తున తొక్కిసలాట తలెత్తి ముగ్గురు మహిళలు మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకా కొంతమంది మహిళలు స్వల్ప

...9లో



బీఆర్ఎస్ వైపు.. ఏపీ నేతల చూపు...

బీజేపీ, జనసేనల నుంచి వలసలు

- కేసీఆర్ సమక్షంలో నేడు చేరికలు
- గులాబీ తీర్థం పుచ్చుకోనున్న మాజీ మంత్రి రావెల, విశ్రాంత ఐఆర్ఎస్ పార్థసారథి
- ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ ?
- అధికారికంగా ప్రకటించనున్న గులాబీ బాస్
- త్వరలో విజయవాడలో కార్యాలయం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆర్ఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)గా మార్చిన తర్వాత ఇప్పటి వరకూ ఎలాంటి హడావుడి లేకుండా స్తబ్దుగా ఉన్న ఆ పార్టీ... కొత్త ఏడాది తొలి రోజున ఒక్కసారిగా వార్తల్లోకెక్కింది. గతంలో ప్రకటించినట్టు పొరుగు రాష్ట్రాల్లోనూ కార్యకలాపాలను ప్రారంభిస్తామంటూ చెప్పిన ఆ పార్టీ అధినేత కేసీఆర్ ముందుగా పొరుగు రాష్ట్రం.. అందునా సోదర తెలుగు ప్రాంతం మీద కన్నేశారు. అక్కడి బలమైన సామాజిక వర్గాలకు చెందిన నేతలను బీఆర్ఎస్ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నించి.. సఫలీకృతులయ్యారు. ఏపీలో అడుగు పెట్టేందుకు వీలుగా కేసీఆర్ అక్కడ వివిధ పార్టీల్లో పనిచేసి.. స్థానికంగా పరిచయాలున్న నాయకులతో చర్చలు నిర్వహించి.. వారితో ఓకే అనిపించుకున్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు సీనియర్ నేతలను ఆకర్షించగలిగారు. ముఖ్యంగా బీజేపీ, జనసేన నుంచి ముఖ్యులు కారెక్కేందుకు సిద్ధమయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ భవన్ (తెలంగాణ భవన్) వారి చేరికలకు వేదిక కానుంది. కేసీఆర్‌తో చర్చలు.. సమాలోచనలు.. రాబోయే ఎన్నికల్లో గెలుపోటములకు గల అవకాశాలపై లెక్కలేసుకున్న తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తోట చంద్రశేఖర్.. తాను బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్టు ప్రకటించారు. ఆయనతో పాటు మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి పార్థసారథి కూడా ఆ పార్టీలో చేరబోతున్నారు.

గతంలో ఐఏఎస్‌గా పనిచేసిన తోట చంద్రశేఖర్ వీఆర్ఎస్ తీసుకుని సినీ నటుడు చిరంజీవి ఏర్పాటు చేసిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు. ఆ పార్టీ నుంచి 2009లో గుంటూరు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో వైసీపీ తరపున ఏలూరు నుంచి ఎంపీగా పోటీ చేసి ఓటమి

...3లో



నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణమండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

ఈ ఏడాది సుప్రీంకోర్టులో
మరో 9మంది రిటైర్

ప్రస్తుతం 6 ఖాళీలు..

- కొలీజియం సిఫారసుల్ని పెండింగ్‌లో పెట్టిన కేంద్రం
- పెద్ద నోట్ల రద్దుపై నేడు సుప్రీంతీర్పు



న్యూఢిల్లీ : ఈ ఏడాది మరో 9మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రిటైర్ కాబోతున్నారు. ఇప్పటికే ఆరుగురు జడ్జీలు రిటైర్ కాగా, ఈ స్థానాలు ఇంకా భర్తీ కాలేదు. దీంతో కేసుల విచారణ విషయంలో సుప్రీంకోర్టుపై తీవ్ర ఒత్తిడి పెరగనున్నది. దేశవ్యాప్తంగా న్యాయ వ్యవస్థల్లో ఖాళీల సంఖ్య పెద్దఎత్తున ఉండటంతో, కేసుల విచారణ నత్తనడకన సాగుతోంది. సుప్రీంకోర్టు, హైకోర్టు, సబార్డినేట్ కోర్టుల్లో జడ్జీల ఖాళీలు లక్షల సంఖ్యలో పేరుకుపోయాయి. దీంతో మొత్తంగా న్యాయస్థానాల్లో పెండింగ్ కేసులు భారీగా పెరిగిపోయాయి. సుప్రీంకోర్టు, హైకోర్టులలో జడ్జీలను కొలీజియం ఎంపిక చేస్తోంది. కింది స్థాయి కోర్టుల్లో న్యాయమూర్తులు, సిబ్బంది ఎంపిక అంతా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేతుల్లోని అంశం. కొలీజియంకు వ్యతిరేకంగా మోడీ సర్కార్ గళాన్ని వినిపిస్తోంది. 34 మంది న్యాయమూర్తులు ఉండాల్సిన సుప్రీంకోర్టులో ప్రస్తుతం 28 మంది ఉన్నారు. ఖాళీల భర్తీపై భారత ప్రధాన న్యాయమూర్తి డి.వై.చంద్రచూడ్ తరుచూ ప్రస్తావిస్తున్నారు. కార్యనిర్వాహక అధికారాలతో న్యాయమూర్తుల ఎంపిక అనేది సరైన విధానం కాదని ఆయన పలు ప్రసంగాల్లో వ్యక్తం చేశారు. చివరి కొలీజియం సమావేశం తర్వాత ఐదుగురు పేర్లను సిఫారసు చేయగా, దీనిపై కేంద్ర న్యాయ శాఖ ఎటూ తేల్చలేదు. ఈ ఏడాది ఏర్పడే ఖాళీల విషయానికొస్తే, జనవరి 4న జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, మే నెలలో జస్టిస్ దినేశ్ మహేశ్వరి, జస్టిస్ ఎం.ఆర్.షా, జూన్‌లో జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగి, జస్టిస్ వి.రామసుబ్రమణియన్, జులైలో జస్టిస్ కృష్ణమురారి, అక్టోబర్‌లో జస్టిస్ ఎస్.రవీంద్రభట్, డిసెంబర్‌లో జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ రిటైర్ కాబోతున్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో ఉండాల్సిన న్యాయమూర్తుల సంఖ్య 34. ఇందులో ఇప్పటికే ఆరు ఖాళీలు ఏర్పడగా, ఈ సంఖ్య 2023లో 15కు చేరుకునే అవకాశముంది. కొలీజియం ద్వారా ఎంపికవుతున్న జడ్జీల జాబితాకు ఆమోదముద్ర వేయకుండా మోడీ సర్కార్ పెండింగ్‌లో ఉంచుతోంది. న్యాయవ్యవస్థపై రాజకీయంగా పైచేయి సాధించేందుకు కేంద్రంలోని పాలకులు ప్రయత్నిస్తున్నారు. సుప్రీంకోర్టు స్వతంత్రతను దెబ్బతీసేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని ప్రతిపక్షాల నాయకులు, న్యాయ నిపుణులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెద్దనోట్ల రద్దుపై ఏం చెప్పనుంది?

పెద్ద నోట్లను రద్దు చేస్తూ 2016లో కేంద్రం తీసుకున్న నిర్ణయంపై సుప్రీంకోర్టు నేడు తీర్పు వెలువరించనున్నది. ఆనాడు మోడీ సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై జస్టిస్ ఎస్.ఎ.నజీర్ సారథ్యంలోని ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరిపింది. పెద్ద నోట్ల రద్దు నిర్ణయానికి సంబంధించిన రికార్డులను తమకు సమర్పించాలని గత డిసెంబర్ 8న కేంద్రం, ఆర్బీఐని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. అనంతరం తీర్పును రిజర్వ్ చేసింది. శీతాకాల సెలవుల అనంతరం సుప్రీంకోర్టు సోమవారం తిరిగి ప్రారంభం కానున్నది.

డిప్యూటీ మేయర్‌గా పారిశుద్ధ్య కార్మికురాలు ఎన్నిక



న్యూఢిల్లీ : ఇటీవల జరిగిన పురపాలక ఎన్నికల్లో బీహార్‌లోని గయ మున్సిపాలిటీ ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారు. డిప్యూటీ మేయర్ పదవికి పారిశుద్ధ్య కార్మికురాలిని ఎన్నుకున్నారు. గయ పట్టణంలో చింతాదేవి పారిశుద్ధ్య కార్మికురాలిగా గత 40ఏండ్లుగా పనిచేస్తున్నారు. ఎన్నికల్లో తన సమీప అభ్యర్థిపై 16వేల పైచీలుకు ఓట్లతో విజయం సాధించారు. గయ ప్రజలు 1996లో కూడా అణగారిన వర్గాలకు చెందిన ఒక రాళ్లు కొట్టుకుని జీవించే భగవతీ దేవి అనే సాధారణ మహిళను లోక్‌సభకు పంపారు. చింతాదేవి గెలుపుపై గయ పట్టణంలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. సోషల్ మీడియాలోనూ ఈ వార్త వైరల్‌గా మారింది. బీహార్‌లో ఈసారి జరిగిన పురపాలక ఎన్నికల్లో మహిళా అభ్యర్థులు చరిత్ర సృష్టించారు. 16 మేయర్ స్థానాల్లో, 11 డిప్యూటీ మేయర్ స్థానాల్లో గెలుపొందారు. పురపాలక ఎన్నికల్లో ఇంతకు ముందు ఓటర్లు కేవలం వార్డ్ కౌన్సిలర్లను మాత్రమే ఎన్నుకునేవారు. మొదటిసారిగా ఓటర్లు తమ ఓటుతో నేరుగా మేయర్, డిప్యూటీ మేయర్ పదవులకు అభ్యర్థుల్ని ఎంపికచేశారు.

రూ.1,49,507 కోట్లు జీఎస్టీ వసూలు

- గతేడాది కంటే 15 శాతం పెరుగుదల




న్యూఢిల్లీ : జీఎస్టీ వసూళ్లు 15శాతం పెరిగినట్టు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. నవంబర్‌లో రూ.1,49,507 కోట్ల జీఎస్టీ వసూలు అయినట్టు ఆదివారం కేంద్ర ఆర్థిక శాఖ ప్రకటించింది. ఈ వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.26,711 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ.33,357 కోట్లు, ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ రూ.78,434 కోట్లు (వస్తువుల దిగుమతిపై సేకరించిన మొత్తం రూ.40,263 కోట్లతో కలిపి), సెస్ రూ.11,005 కోట్లు (వస్తువుల దిగుమతిపై సేకరించిన రూ.851 కోట్లతో కలిపి) ఉందని తెలిపింది. డిసెంబర్ నెల వసూళ్లు గత ఏడాది ఇదే నెలలో సాధించిన వసూళ్ల కంటే 15 శాతం అధికంగా ఉందని వివరించింది. డిసెంబర్ వసూళ్లలో వస్తువుల దిగుమతుల ద్వారా వచ్చిన ఆదాయం 8 శాతం ఎక్కువ ఉండగా, దేశీయ లావాదేవీల (సేవల దిగుమతితో సహా) వల్ల వచ్చే ఆదాయాలు 18 శాతం ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది.

తెలంగాణలో 11 శాతం, ఏపీలో 16 శాతం పెరుగుదల

ఆంధ్రప్రదేశ్‌లో గతేడాది డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ.2,532 కోట్లు ఉండగా, అది ఈ ఏడాది 26 శాతం మేర పెరిగి రూ.3,182 కోట్లకు చేరిందని తెలిపింది. ఇక తెలంగాణలో గత ఏడాది రూ.3,760 కోట్లుగా ఉన్న జీఎస్టీ వసూళ్లు 11 శాతం మేర పెరిగి, రూ.4,178 కోట్లుగా ఉందని వెల్లడించింది.

శనివారం ఒక్కరోజే 3.5లక్షల బిర్యానీల డెలివరీ ..



న్యూఢిల్లీ : 2022 ఏడాది చివరిరోజైన డిసెంబర్ 31 ఒక్కరోజే 3.50 లక్షల బిర్యానీ ఆర్డర్‌లను డెవవరీ చేసినట్టు స్విగ్గీ తెలిపింది. శనివారం రాత్రి 7.20 గంటల సమయానికి దేశవ్యాప్తంగా 1.65 లక్షల బిర్యానీ ఆర్డర్‌లను డెలివరీ చేయగా, రాత్రి 10.25 గంటల సమయానికి 61వేల పిజ్జాలను పంపినట్టు కంపెనీ వర్గాలు తెలిపాయి. అలాగే రాత్రి 9 .18 సమయానికి సుమారు 12,334 కిచిడీ ఆర్డర్లు వచ్చాయని వెల్లడించారు. హైదరాబాదీ బిర్యానీకి 75.4 శాతం ఆర్డర్లు వచ్చాయని, లక్నో 14.2 శాతం మరియు కోల్‌కతాలో 10.4 శాతం ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ పేర్కొంది. వీటిలో బిర్యానీ 3.50 లక్షల ఆర్డర్‌లతో అగ్రస్థానంలో ఉన్నట్టు వెల్లడించింది. అత్యధికంగా డెలివరీ చేసిన ఆహార పదార్థాల్లో బిర్యానీయే టాప్‌లో ఉందని తెలిపింది. హైదరాబాద్‌లో బిర్యానీకి అత్యంత ప్రాచుర్యం పొందిన 'బావర్చి' రెస్టారెంట్ శనివారం రోజు నిమిషానికి రెండు బిర్యానీలు డెలివరీ చేయడం గమనార్హం. డిమాండ్‌ను అందుకునేందుకు ఈ రెస్టారెంట్ 15 టన్నుల బిర్యానీని సిద్ధం చేసినట్టు స్విగ్గీ తెలిపింది. మరోవైపు దేశవ్యాప్తంగా డోమినోస్ ఇండియాకు చెందిన 61,287 పిజ్జాలను శనివారం డెలివరీ చేసినట్టు తెలిపింది. సాయంత్రం 7 గంటల సమయానికి 1.76 లక్షల చిప్స్ ప్యాకెట్లకు ఆర్డర్ అందినట్టు స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ తెలిపింది.

సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్

- 2023లో 9 రాష్ట్రాలకు వరుస ఎన్నికలు..
- త్రిపుర నుంచి తెలంగాణ వరకు 116 లోక్‌సభ స్థానాల పరిధిలో



న్యూఢిల్లీ : తెలంగాణ సహా..అనేక రాష్ట్రాల అసెంబ్లీలకు ఈ ఏడాది ఎన్నికలు జరగనున్నాయి. కర్నాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు..2024 సార్వత్రిక ఎన్నికలకు సెమీ ఫైనల్స్‌గా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈశాన్య రాష్ట్రాలైన త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీకు ఫిబ్రవరి-మార్చి మధ్య ఎన్నికలు జరగనున్నాయని సమాచారం. ఈ రాష్ట్రాల ప్రస్తుత అసెంబ్లీ గడువు మార్చితో ముగిసిపోతోంది. 2023లో మొత్తంగా 9 రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్నాయి. అధిక ధరలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం నేపథ్యంలో ప్రస్తుత పాలకులపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. రైతులు, కార్మికులు, యువత, మహిళలు ఆందోళనబాట పడుతున్నారు. 9 రాష్ట్రాల్లో జరిగే ఎన్నికలు 116 లోక్‌సభ స్థానాల పరిధిలో ఉండబోతున్నాయి. దేశంలో నెలకొన్న ఆర్థిక అసమానతలు, మతపరమైన విభజనలు, సామాజిక అస్థిరతలు, రాజకీయ కక్షసాధింపు చర్యలు ఈ ఎన్నికల్ని ప్రభావితం చేస్తాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ప్రధాని మోడీ వ్యక్తిగత ఛరిష్మా మతపరమైన అంశాలు, హిందూత్వం ఆధారంగా పలు రాష్ట్రాల్లో బీజేపీ ఓటర్లను పెద్ద ఎత్తున ప్రభావితం చేస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల్ని దృష్టిలో పెట్టుకొని మోడీ సర్కార్ అనేక నిర్ణయాలు తీసుకుంటోంది. హిందువుల్ని మతపరంగా ప్రభావితం చేయడానికి సోషల్‌మీడియాను నమ్ముకుంది. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టే కేంద్ర బడ్జెట్ కూడా ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సిద్ధం చేస్తోంది. బడ్జెట్ కాగితాలపై అంకెలను ఘనంగా చూపుతూ...మరోవైపు ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలను దెబ్బకొట్టేందుకు ప్రణాళికలు వేస్తోంది. సెప్టెంబర్‌లో జరిగే జీ-20 సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వబోతోంది. విదేశీ వ్యవహారాల్లో, అంతర్జాతీయ సంబంధాల్లో తమ విజయంగా ఈ సదస్సును చూపుతూ ప్రచారం చేసుకోవటాన్ని బీజేపీ నాయకులు ఇప్పటికే ప్రారంభించారు. ఎన్నికల జరిగే రాష్ట్రాల్లో ఓటర్లను లక్ష్యంగా చేసుకొని వాట్సాప్, యూట్యూబ్‌లో వీడియోలు రాబోతున్నాయి. జమ్మూకాశ్మీర్‌లో ఎన్నికలు, అయోధ్యలో రామ మందిర నిర్మాణం పూర్తిచేయటం ద్వారా హిందువుల ఓట్లను పోలరైజ్ చేయాలనే వ్యూహానికి ప్రధాని మోడీ, అమిత్ షా ద్వయం పదును పెడుతోంది. కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్‌లో జోష్‌ను నింపుతోంది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలో ఉంది. ఇటీవలే పార్టీ సారథ్య బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున ఖర్గే...కాంగ్రెస్ అంతర్గత పోరుల్ని చక్కదిద్దే పనుల్ని నిమగ్నమయ్యారు. అనేక రాష్ట్రాల్లో ఓడుతున్నా, ఆయా రాష్ట్రాల్లో ప్రతిపక్షాలను కలుపుకొని బీజేపీకి గట్టిగా సవాల్ విసిరే అవకాశాలు కాంగ్రెస్‌కు మెండుగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు.

186 మంది ఉగ్రవాదులు హతం

- వీరిలో 56 మంది విదేశీయులు
- పడిపోయిన ఉగ్రవాదుల నియామకాలు
- గతేడాది గణాంకాలు వెల్లడించిన జమ్మూకాశ్మీర్ పోలీసులు

శ్రీనగర్ : గతేడాది జమ్మూకాశ్మీర్‌లో మొత్తం 186 మంది ఉగ్రవాదులు చనిపోయారు. వీరిలో 56 మంది విదేశీయులు ఉన్నారు. లోయలో మొత్తం 93 ఎన్‌కౌంటర్‌లో జరిగాయి. జమ్మూకాశ్మీర్ పోలీసులు ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ ప్రాంతంలో 37 శాతం మిలిటెంట్ రిక్రూట్‌మెంట్ తగ్గిపోయిందని కాశ్మీర్ జోన్ పోలీస్ ఒక ట్వీట్‌లో పేర్కొన్నది. అలాగే, మిలిటెంట్లు, వారి సహాయకుల నుంచి 360 ఆయుధాలను స్వాధీనపర్చుకున్నట్టు వివరించింది. ఇక అంతకముందు ఏడాదులతో పోలిస్తే.. కిందటేడాది భద్రతా దళాలలకు సంబంధించిన మరణాలు తక్కువగా నమోదయ్యాయని జమ్మూకాశ్మీర్ డీజీపీ దిల్‌బాఘ్ సింగ్ జమ్మూలో నిర్వహించిన పత్రికా ప్రకటనలో తెలిపారు. 2022లో 14 మంది పోలీసులు, భద్రతా దళాల సిబ్బందికి చెందిన 17 మంది చనిపోయారని వివరించారు. చనిపోయిన ఉగ్రవాదుల్లో అధికంగా 108 మంది లష్కర్-ఎ-తోయిబా, దాని సంబంధిత ది రెసిస్టెన్స్ ఫ్రంట్‌కు చెందినవారని కాశ్మీర్ అదనపు డీజీపీ (ఏడీజీపీ) విజయ్ కుమార్ చెప్పారు. ఆ తర్వాతి స్థానాల్లో జైష్-ఎ-మహమ్మద్ (35), హిజ్బుల్ ముజాహిదీన్ (22) సంస్థలు ఉన్నాయి. 2022లో ఉగ్రవాదులో చేతిలో 29 మంది పౌరులు మృతి చెందారని ఏడీజీపీ చెప్పారు.

శ్మశానంలో.. దెయ్యాల్లా..

కొత్త సంవత్సర వేడుకలు..!

- అంధ విశ్వాసాలను రూపుమాపేందుకు యువకులు వినూత్నంగా



పంజాబ్ : 2023 నూతన సంవత్సర వేడుకలను ప్రపంచమంతా శోభాయమానంగా ఎవరికి నచ్చిన రీతిలో అలా చేసుకుంటూ ఆనందిస్తే... ఇడియట్ క్లబ్ ఆధ్వర్యంలో యువత మాత్రం వినూత్నంగా నూతన సంవత్సర వేడుకలను చేసుకుంది. ఇంతకీ కొత్త సంవత్సర వేడుకలు ఎక్కడనుకున్నారు? శ్మశానంలో.. అవును మీరు చదివింది నిజమే.. శ్మశానంలోనే..! అంతేకాదండోయ్... వికృత రూపాలతో ఉన్న దెయ్యాల ముసుగులతో మాస్కలను ముఖానికి ధరించి శ్మశానంలోని ఓ ఊడలమర్రికి వేలాడారు. సమాధుల చుట్టూ తిరుగుతూ... పాటలు పాడుతూ, నత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. తర్వాత ఓ సమాధి వద్ద కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఎందుకిలా చేశారు? అనుకుంటున్నారా? యువత చేసిన ఈ చర్య వెనుక గొప్ప ఆలోచన ఉంది. అందుకే పంజాబ్‌లోని అమత్‌సర్‌లో కొందరు యువకులు కొత్త ఏడాదికి వినూత్నంగా స్వాగతం పలికారు. సదరు యువత మాట్లాడుతూ ... సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంధ విశ్వాసాలను రూపుమాపేందుకు 25 ఏండ్ల క్రితం ఇదే శ్మశానంలో ఇడియట్ క్లబ్ ఏర్పాటైనట్టు చెప్పారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న నిజమైన పిశాచాలు అంధవిశ్వాసాలు, తీవ్రవాదం, డ్రగ్స్, అవినీతి, లంచం అని, వాటిని ప్రతిబింబించేలా ఈ మాస్కలు ధరించినట్టు వివరించారు.

మహారాష్ట్రలో భారీ అగ్ని ప్రమాదం



నాసిక్ : మహారాష్ట్రలోని నాసిక్‌లో ఆదివారం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు చిక్కుకుపోయినట్టు అధికారులు తెలిపారు. నాసిక్‌లోని ముండేగావ్ గ్రామంలోని ఓ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలడంతో మంటలు చెలరేగాయి. అగ్నిమాపక యంత్రాలు మంటలను ఆర్పేందుకు యత్నిస్తున్నాయి. ప్రమాదం నుంచి 11 కార్మికులను రక్షించగలిగామని.. మరికొంతమంది చిక్కుకుని ఉంటారని అన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రమాదానికి సంబంధించి మరింత సమాచారంతెలియాల్సి వుందని అన్నారు. భవనం నుండి పొగ, మంటలు వెలువడుతున్న దృశ్యాలు మీడియాలో వైరల్ గా మారాయి. పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

నిరుద్యోగులే టార్గెట్‌గా దేశంలోనే అతిపెద్ద స్కామ్

భువనేశ్వర్ : నిరుద్యోగులే టార్గెట్‌గా దేశంలోనే అతిపెద్ద స్కామ్ వెలుగుచూసింది. ఒడిశా పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ ఈ కుంభకోణాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. ఉత్తర్ ప్రదేశ్ అలీఘర్ కేంద్రంగా ఈ స్కామ్ జరుగుతోందని, దీనివల్ల ఇప్పటి వరకు 50,000 మంది నిరుద్యోగులు మోస పోయినట్లు పోలీసులు తెలిపారు. గుజరాత్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో వేలాది మంది నిరుద్యోగ యువత వీరివలలో చిక్కుకున్నట్లు సమాచారం. ఒడిశా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ కేసుకు సంబంధించి ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్‌లో సివిల్ లైన్స్‌లో నివసించే జాఫర్ అహ్మద్ (25)ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇంజనీర్ అయిన జాఫర్ ప్రాథమిక నిందితులలో ఒకరు. అతనిని అలీఘర్‌లోని స్థానిక కోర్టులో హాజరుపరచగా, ఐదురోజుల ట్రాన్సిట్ రిమాండ్‌ను మంజూరు చేసింది. భువనేశ్వర్‌లోని కోర్టులో హాజరుపరచనున్నారు. కొంతమంది డెవలపర్‌ల సహాయంతో యుపికి చెందిన కొందరు వ్యక్తులు ఈ స్కామ్ ను నడుపుతున్నారు. దీని కోసం ప్రత్యేకంగా 50 మందితో ఓ కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేశారు. అందులో పనిచేసే ఉద్యోగులకు నెలకు రూ. 15,000 చొప్పున జీతం కూడా ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. వీరంతా జమాల్ పూర్, అలీఘర్ ప్రాంత వాసులే. 1000 పైగా సిమ్ కార్డులు, 530 హ్యాండ్ సెట్లను ఉపయోగించి స్కామ్‌కు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, ఇతర పథకాల పేరుతో ఉద్యోగాలు కల్పిస్తామని చెబుతూ నిరుద్యోగులను వలలో వేసుకుంటున్నారు. ప్రభుత్వ వెబ్ సైట్ ను పోలిన మరో వెబ్ సైట్ డెవలప్ చేసి, ప్రధానంగా ఆరోగ్యం, స్కిల్ డిపార్ట్మెంట్ జాబ్స్ ఆఫర్ చేస్తూ ప్రభుత్వ ప్రకటనలను ప్రదర్శించేలా వెబ్ సైట్ రూపొందిస్తారు. నిరుద్యోగులను మోసగించేందుకు "ప్రధాన్ మంత్రి స్కీమ్స్" ఉపయోగిస్తున్నారని పోలీసులు వెల్లడించారు. కేటుగాళ్లు తమ ఫోన్లను వాడకుండా జాగ్రత్తలు తీసుకునే వారు. ట్రూ కాలర్ లో కూడా గవర్నమెంట్ స్కీమ్స్ వచ్చే విధంగా జాగ్రత్తలు తీసుకునేవాళ్లు. ఈ స్కామ్ కోసం మొత్తం 100 బ్యాంక్ అకౌంట్లను వినియోగించారు. జన్ సేవా కేంద్రం నుంచి డబ్బును విత్ డ్రా చేసుకునేందుకు "జన్ సేవా కేంద్రాల"ను మాత్రమే ఉపయోగించుకునే వారు.

ఈ క్రమంలో అభ్యర్థులు వీళ్ల వలలో పడిన వెంటనే రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూ శిక్షణ, ఇతర వాటి కోసం రూ. 3000- రూ.50,000 వరకు వసూలు చేస్తారు. సాధారణంగా ఉద్యోగం కోసం నమోదు చేసుకున్న వారందరిని ఎంపిక చేసేవారు. కొన్ని సందర్భాల్లో స్థానిక వార్తా పత్రికల్లోకూడా ప్రకటనలు ఇచ్చేవారు. ఇలా ఈ స్కామ్ ద్వారా కోట్లాది రూపాయలు కొల్లగొట్టినట్లు పోలీసులు గుర్తించారు.

దేశం కోసం కొత్త జాతి పిత ఏం చేశారు : నితీష్ కుమార్

పాట్నా : ప్రధాని మోడీపై బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ఆదివారం విమర్శలు సంధించారు. "న్యూ ఇండియా కొత్త జాతి పిత దేశం కోసం ఏమిచేశారంటూ ఎద్దేవా చేశారు. ఇటీవల మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ భార్య అమత ఫడ్నవీస్ ప్రధాని మోడీని "న్యూ ఇండియా ఫాదర్ ఆఫ్ నేషన్" అని ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై నితీష్‌కుమార్ సెటైరికల్‌గా స్పందించారు. కొత్త జాతిపిత దేశానికి ఏం చేశారని ప్రశ్నించారు. స్వాతంత్ర్య పోరాటంతో ఆర్‌ఎస్‌ఎస్‌కు సంబంధం లేదని.. ప్రధాని మోడీని న్యూ ఫాదర్ ఆఫ్ నేషన్ అని ప్రశంసించడం ఇటీవల చదివానని.. మరి దేశంకోసం కొత్త జాతిపిత ఏం చేశారో చెప్పాలని అన్నారు.

కాబూల్‌లో ఆర్మీ ఎయిర్‌పోర్ట్ వద్ద భారీ పేలుడు..

- 10 మంది మృతి



కాబూల్ : ఆఫ్ఘనిస్థాన్‌లో ఆదివారం భారీ పేలుడు జరిగింది. కాబూల్‌లోని ఆర్మీ ఎయిర్‌పోర్ట్ సమీపంలో ఆదివారం ఉదయం 8 గంటల సమయంలో పెద్ద శబ్దంతో పేలుడు జరిగినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో 10 మంది మరణించగా,. పదుల సంఖ్యలో గాయపడినట్టు ఆర్మీ ప్రతినిధి అబ్దుల్ నఫీ టాకోర్ మీడియాకు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టామని అన్నారు. ఈ పేలుడుకు బాధ్యులమని ఎవరూ ప్రకటించలేదని అన్నారు. ఆ ప్రాంతాన్ని భద్రతా బలగాలు తమ అదుపులోకి తీసుకున్నాయని, రహదారులను మూసివేశారని అన్నారు. గతేడాది డిసెంబర్ 12న ఓ గుర్తు తెలియని సాయుధుడు కాబూల్‌లోని ఓ హెూటల్‌లో కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే.

యూనిఫామ్ అలవెన్సు అందలే

- సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి
- హర్యానా, యూపీలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఇబ్బందులు
- మూడు నెలల్లో ముగియనున్న విద్యా సంవత్సరం
- బీజేపీ ప్రభుత్వాల అలసత్వం



న్యూఢిల్లీ : రెండు నెలల క్రితమే చలికాలం ప్రారంభమైనా.. హర్యానా, యూపీ లలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్‌ల భత్యాలు ఇంకా అందలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ సొంత జేబుల నుంచి ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోపక్క రానున్న మూడు నెలల్లోనే విద్యా సంవత్సరం ముగియనున్నది. దీంతో ఈ రెండు రాష్ట్రాల్లోని బీజేపీ ప్రభుత్వాల అలసత్వ వైఖరితో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ భత్యం కోసం వారు ఎదురు చూస్తున్నారు. హర్యానాలోని ఫరీదాబాద్ జిల్లాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు శీతాకాలపు యూనిఫామ్ భత్యాలు ఇంకా అందలేదు. శీతాకాలపు యూనిఫామ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం 1 నుండి 5 తరగతులకు చెందిన ప్రతి విద్యార్థికి రూ. 800, ఆరు నుండి 8వ తరగతి చదువుతున్న వారికి రూ. 1000 అందజేస్తుంది. జిల్లాలోని ప్రభుత్వ ఆధ్వర్యంలోని 230 ప్రాథమిక, 50 ప్రాథమికోన్నత పాఠశాలలు ఉన్నాయి. వీటిలో దాదాపుగా 85 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రతి విద్యార్థి బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం భృతిని నేరుగా జమ చేస్తుంది. ప్రభుత్వ సమాచారం ప్రకారం సాంకేతిక కారణాల వలన, అవసరమైన షరతులను పాటించకపోవడం వలన 20 శాతం మంది విద్యార్థులకు ఖాతాలు లేవు. భృతి విడుదలలో జాప్యాన్ని హర్యానా ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షుడు చతర్‌సింగ్ ఖండించారు. ఇక్కడి విద్యార్థులలో చాలా మంది వలసకార్మికుల చిన్నారులున్నారనీ, వారి వద్ద ఆధార్‌కార్డుల కోసం స్థానిక చిరునామా లేదనీ, ఫలితంగా వారు బ్యాంకు ఖాతాను తెరవలేకపోయారని తెలిపారు. కాగా, భత్యం విడుదలలో జాప్యం వెనక కారణం తనకు తెలియదని జిల్లా విద్యాశాఖాధికారి మునీశ్ చౌదరి తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన చెప్పారు. 2022-23 అకడమిక్ సెషన్ మరో మూడు నెలల తర్వాత ముగుస్తుందనీ, ఇప్పటికీ విద్యార్థులకు భత్యం అందలేదని, ఈ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చాలా మంది ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందినవారని డిపార్ట్‌మెంట్‌కు చెందిన మరొక అధికారి తెలిపారు. ఈ ఒక్క జిల్లా మాత్రమే కాదు.. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుండి 8వ తరగతులలో చేరిన 16 లక్షల మందికి పైగా విద్యార్థులకు ఈ అకడమిక్ సెషన్‌లో యూనిఫామ్ అలవెన్స్ ఇంకా రాలేదు. చలికాలం నుంచి విద్యార్థులను రక్షించేందుకు చాలా మంది తమ జేబులో నుంచి యూనిఫాం కొనుగోలు చేయగా.. భత్యం విడుదల చేయడంతో జాప్యం కారణంగా తల్లిదండ్రులు పాఠశాలల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితి ఒక్క హర్యానాలోనే కాదు.. యూపీ లోని ప్రభుత్వ పాఠశాలలోనూ ఇదే తీరు కనబడింది. యూపీలోని చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల యూనిఫామ్‌లు కొనుగోలు చేయడానికి అల వెన్సులు కూడా అందలేదని వెల్లడైంది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం.. యూపీలోని 1.35 లక్షల ప్రాథమిక పాఠశాలల్లో (1 నుంచి 8వ తరగతి వరకు) 1.91 కోట్ల మంది విద్యార్థులున్నారు. వీరిలో కేవలం 90 వేల మంది విద్యార్థుల తల్లిదండ్రులకు యూనిఫాం, స్కూల్ బ్యాగులు కొనుగోలు చేసేందుకు నిధులు అందాయి. యూనిఫాం కొనుగోలుకు విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు రూ. 1100 వినియోగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ప్రారంభంలో ప్రకటించింది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఈ బదిలీ కోసం ఎదురుచూస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు వెంట నే విద్యార్థుకు అందాల్సిన నిధులను విడుదల చేయాలని సామాజికవేత్తలు, విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో విద్యార్థులకు మౌలిక వస తుల కల్పన ఎలా ఉన్నాయో తెలుసుకోవడానికి ఈ రెండు రాష్ట్రాల పరిస్థితులే ప్రత్యక్ష ఉదాహరణ అని వారు తెలిపారు.

ఐపీఏటీ ఒలింపియాడ్‌లో
శ్రీచైతన్య సంచలనం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ (ఐపీఏటీ-2022) ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, ఆస్ట్రానమీ, మ్యాథ్స్ ఒలింపియాడ్ ఫలితాల్లో శ్రీచైతన్య సంచలనం సృష్టించింది. అత్యధికంగా వంద సెలక్షన్లు సాధించి సత్తా చాటింది. ఈ మేరకు శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేషనల్ స్టాండర్డ్ ఎగ్జామినేషన్ (ఎన్ఎస్ఈ) ఫిజిక్స్‌లో 27 సెలక్షన్లు, కెమిస్ట్రీలో 30 సెలక్షన్లు, బయాలజీలో రెండు సెలక్షన్లు, ఆస్ట్రానమీలో 30 సెలక్షన్లు, మ్యాథ్స్‌లో 11 సెలక్షన్లు మొత్తం వంద సెలక్షన్లు ఒక్క శ్రీచైతన్య విద్యార్థులే సాధించి చరిత్ర సృష్టించారని తెలిపారు. అటు బోర్డ్ పరీక్షలతోపాటు పోటీ పరీక్షలు, ఒలింపియాడ్స్‌లోనూ తమ సంస్థ విద్యార్థులే టాపర్లుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌లు, నిపుణులైన ఉపాధ్యాయులు, మైక్రో ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ ఈ విజయాలకు కారణమని వివరించారు. ఈ ఒలింపియాడ్‌లో సెలక్షన్లు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక, బోధనేతర సిబ్బందిని శ్రీచైనత్య విద్యాసంస్థల అధినేత బీఎస్ రావు అభినందించారు.

గ్రూప్-2 అభ్యర్థులకు ర్యాంకర్లతో అవగాహన తరగతులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టీఎస్‌పీఎస్సీ త్వరలో నిర్వహించబోయే గ్రూప్-2 రాతపరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులకు ర్యాంకర్లతో ఈనెల నాలుగు నుంచి ఎనిమిదో తేదీ వరకు ఐదురోజులపాటు ఉచిత అవగాహన తరగతులను నిర్వహిస్తున్నట్టు 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమి చైర్మెన్ పి క్రిష్ణప్రదీప్ తెలిపారు. ప్రతిరోజూ ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో ఉండే తమ అకాడమి సెమినార్ హాల్‌లో నిర్వహిస్తామని ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-2 అధికారులు ఎస్ రాజు (ఎంపీవో), ఆనంద్‌కుమార్ (ఏసీటీవో), సాయి స్ఫూర్తి (ఏఎస్‌వో), డాక్టర్ శాలిని (ఏసీటీవో), శ్రీలతారెడ్డి (ఏఎంవీఐ) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. పాలిటీ, ఎకానమీ, చరిత్ర, తెలంగాణ ఉద్యమం, సామాజిక నిర్మాణం వంటి అంశాలపై విశ్లేషణాత్మకంగా అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. గ్రూప్-2 అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మార్చి 12 నుంచి కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు తుది పరీక్షలు

- ఈనెల 5న ముగియనున్న దేహదారుఢ్య పరీక్షలు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో దాదాపు 17వేల కానిఐస్టేబుల్, ఎస్సై పోస్టులకు జరుగుతున్న దేహదారుఢ్య పరీక్షలు ఈ నెల 5న ముగియనున్నాయి. అలాగే, మార్చి 12 నుంచి తుది పరీక్షలు నిర్వహించడానికి రాష్ట్ర పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌పీ) సన్నాహాలు చేస్తున్నది. దీనికి సంబంధించిన షెడ్యూల్‌ను టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మెన్ వీవీ శ్రీనివాసరావు ఆదివారం ప్రకటించారు. డిసెంబర్ 8 నుంచి కానిస్టేబుల్, ఎస్సై అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ పరీక్షలు ఈనెల 5న ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో దేహదారుఢ్య పరీక్షలలో నెగ్గిన అభ్యర్థులకు వెసులుబాటు కోసం తుది పరీక్షల వివరాలను ప్రకటిస్తున్నట్టు బోర్డు చైర్మెన్ వివరించారు.

మార్చి 12 నుంచి ఎస్సై, కానిస్టేబుల్ పోస్టులకు గాను అభ్యర్థులకు తుది పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వాటి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. మార్చి 12న ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు మూడు గంటల పాటు ఎస్సై (ఐటీ అండ్ సీవో) అభ్యర్థులకు టెక్నికల్ పేపర్ ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఎస్సై(ఫింగర్ ప్రింట్స్ బ్యూరో) అభ్యర్థులకు టెక్నికల్ పేపర్ ఉంటుంది. మార్చి 26న ఎస్ఐ (పీటీవో) అభ్యర్థులకు 10 నుంచి 1 వరకు టెక్నికల్ పేపర్ ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుంది. ఇక ఏప్రిల్ 2న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు కానిస్టేబుల్ డ్రైవర్, ఆపరేటర్ పోస్టుల అభ్యర్థులకు టెక్నికల్ పేపర్ ఆబ్జెక్టివ్ టైప్‌లో ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు కానిస్టేబుల్ (మెకానిక్) అభ్యర్థులకు టెక్నికల్ పేపర్ ఉంటుంది. అలాగే ఏప్రిల్ 8న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఎస్సై, ఏఎస్సై అభ్యర్థులకు అర్థమేటిక్ అండ్ మెంటల్ ఎబిలిటీ, రీజనింగ్‌లో పరీక్ష ఉంటుంది. మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఎస్సై, ఏఎస్సై అభ్యర్థులకు ఇంగ్లీష్ భాషలో పరీక్ష ఉంటుంది. అలాగే ఏప్రిల్ 9న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 వరకు ఎస్సై అభ్యర్థులకు జనరల్ సైన్స్‌లో పరీక్ష ఉంటుంది.

అదే రోజు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు ఎస్సై అభ్యర్థులకు తెలుగు, ఉర్దూలో పరీక్ష ఉంటుంది. అలాగే ఏప్రిల్ 23న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు కానిస్టేబుల్, ట్రాన్స్‌పోర్టు, ఎక్సైజ్ కానిస్టేబుల్‌లకు జనరల్ స్టడీస్‌లో పరీక్ష ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు కానిస్టేబుల్(ఐటీసీవో) అభ్యర్థులకు టెక్నికల్ పరీక్ష ఉంటుంది.

పల్లావి అహంకారపు మాటలు

- కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ అన్వేష్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతుల సమస్యల విషయంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అహంకారపూరితంగా మాట్లాడుతున్నారని కిసాన్ కాంగ్రెస్ చైర్మెన్ సుంకేన అన్వేష్‌రెడ్డి విమర్శించారు. మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పల్లా నోటికి ఏదోస్తే అది మాట్లాడటం సరైందికాదని తెలిపారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంటనష్టం పరిహారాన్ని ఇవ్వలేదన్నారు. ఏకకాలంలో రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతులపై భారం పడుతున్నదని చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 16 లక్షల మంది రైతులు రుణాలు చెల్లించలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటనష్టాన్ని పట్టించుకోలేదంటూ రైతు స్వరాజ్య వేదిక చేస్తున్న విమర్శలను ప్రభుత్వం సమీక్షించుకోవాలని ఆయన సూచించారు.

అసెంబ్లీ ఎన్నికల బరిలో 'పొంగులేటి' టీం..!



సమయం.. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు వెల్లడిస్తా...

- ప్రజాహితమే నా అభిమతం.. తప్పకుండా వారి కోరిక నెరవేరుస్తా
- న్యూఇయర్ వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు

నవతెలంగాణ-ఖమ్మంప్రాంతీయప్రతినిధి

రాబోయే 2023 అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగేందుకు శీనన్న టీం సిద్ధంగా ఉందని.. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తానని.. ప్రజాహితమే తన అభిమతంగా భావించే తానూ.. తప్పకుండా వారి కోరిక నెరవేరుస్తానని ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఖమ్మంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో ఆదివారం జరిగిన నూతన సంవత్సర వేడుకలకు ఖమ్మం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వేలాదిమంది ఆయన అనుచరులు, అభిమానులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. గడిచిన నాలుగున్నరేండ్లలో ఏం జరిగింది, ఎందుకు జరిగిందనేది మనందరికీ తెలియంది కాదన్నారు. ఈనాడు మనంతా బీఆర్ఎస్ పార్టీలో ఉన్నామని, ఈ పార్టీలో మనకు జరిగిన గౌరవం ఏంటి...? భవిష్యత్తులో ఉండబోయే గౌరవం ఏంటనేది ఒక్కసారి మనంతా ఆలోచించాల్సిన అవసరం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ వేదిక మీద ఉన్న వివిధ నియోజకవర్గాల ముఖ్య నాయకులందరూ కూడా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కచ్చితంగా పోటీచేసి తీరుతారని స్పష్టం చేశారు. ప్రజల ప్రేమ, అభిమానాలు పొందిన, పొందుతున్న ప్రతి నాయకుడూ ప్రజాప్రతినిధి కావాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. అలా అయినప్పుడే ప్రజలకు మంచి జరుగుతుందని, న్యాయం జరిగి ప్రజాహిత పరిపాలన అందుతుందన్నారు. ఇది రాజకీయ వేదిక కాదని, సమయం.. సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు మీతో చర్చిస్తానని చెప్పారు. తప్పకుండా మీ దీవెనలతో.. మీ ఆశీర్వాదంతో.. మీరు ఏదైతే కోరుకుంటున్నారో.. కోరుకునేది తప్పకుండా చేసి చూపిస్తామని హామీ ఇస్తున్నానంటూ ప్రసంగాన్ని ముగించారు.

బంజరాహిల్స్‌లో కారు బీభత్సం..

ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

- మరో రోడ్డు ప్రమాదంలో.. దంపతులు మృతి







నవతెలంగాణ-బంజారాహిల్స్/ కంటోన్మెంట్

కొత్త ఏడాది మొదటి రోజే హైదరాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 3లో ఓ కారు బీభత్సం సృష్టించడంతో ఇద్దరు మృతి చెందారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం తెల్లవారుజామున 5:38 నిమిషాలకు జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు నుంచి పంజాగుట్ట వైపు వెళుతున్న ఓ కారు బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 3లో రాయల్ టిఫిన్ సెంటర్ వద్ద డివైడర్‌ను ఢీకొని అదుపు తప్పింది. ఈ క్రమంలో మరో రెండు కార్లను ఢీకొట్టింది. అదే సమయంలో రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న ఓ మహిళ, మరో వ్యక్తిని బలంగా ఢీకొట్టడంతో వారు గాల్లోకి ఎగిరి కిందపడి అక్కడికక్కడే మృతిచెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కారణమైన కారులో ఉన్న ప్రణవ్, వర్ధన్‌ను అరెస్టు చేశారు. మృతదేహాలను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతి చెందిన వారిని ఏపీలోని రావులపాలెం గ్రామానికి చెందిన శ్రీనివాస్, భీమవరానికి చెందిన ఈశ్వరిగా గుర్తించారు. ఈశ్వరీ ఇండ్లలో పనిచేసుకొని జీవనం సాగిస్తుంది. శ్రీనివాస్ పెయింటర్‌గా పనిచేస్తున్నారు. ఇక నిందితలిద్దరూ మణిపాల్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్నారు. నిందితులు మద్యం తాగి వాహనం నడిపినట్టు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు వారి రక్త పరీక్షలు చేయించినట్టు తెలిసింది.

కొడుకుని చూడటానికి వచ్చి..

బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన మరో ఘటనలో కొడుకుని చూడటానికి వచ్చిన వృద్ధ దంపతులను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో మృతి చెందారు. వివరాల్లోకెళ్తే.. నిర్మల్ జిల్లా బాకాయిపేట గ్రామానికి చెందిన తులసీదాస్, రాజమణి దంపతులు. గచ్చిబౌలిలో ఉన్న తమ కుమారుడిని చూసేందుకు ఆదివారం వారు నగరానికి వచ్చారు. బోయిన్‌పల్లి వద్ద బస్సు దిగి మరో బస్సు ఎక్కేందుకు రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా బోయిన్‌పల్లి కూడలి వద్ద వారిని వేగంగా వచ్చిన జీడిమెట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దాంతో దంపతులకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. బస్సు డ్రైవర్ నరహరిపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. తన తల్లిదండ్రుల మరణ వార్త విని కుమారుడు శోక సంద్రంలో మునిగిపోయాడు.

విద్యానామ సంవత్సరం కావాలి



- టీఆర్టీఎఫ్ డైరీ ఆవిష్కరణలో మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలన్నీ పరిష్కరించబడి విద్యానామ సంవత్సరంగా 2023 కావాలని ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు కొత్త వైభవం సంతరించుకుంటుందన్నారు. టీఆర్టీఎఫ్ డైరీని మంత్రి హరీశ్‌రావు, క్యాలెండర్‌ను మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి, టేబుల్ క్యాలెండర్‌ను రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ బోయినపల్లి వినోద్‌కుమార్ ఆదివారం హైదరాబాద్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం విద్యారంగాన్ని ప్రత్యేక ప్రణాళికతో, పటిష్టమైన కార్యాచరణను రూపొందించి బలమైన ప్రభుత్వ విద్యారంగాన్ని ఏర్పాటు దిశలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచిస్తున్నారని చెప్పారు. విద్యారంగం, ఉపాధ్యాయ సమస్యలకు ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల సంక్షేమం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదిలీలను నిర్వహించేలా సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు న్యాయపరమైన చిక్కుల్లేకుండా పరిష్కరిస్తామని చెప్పారు. సెలవుల్లేకుండా వార్షిక పరీక్షల వరకు పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, భౌతిక శాస్త్రం, జీవశాస్త్రం విడివిడిగా పరీక్షల నిర్వహణ, పదో తరగతి పరీక్షలు రోజు విడిచి రోజు ఉండేలా రెండు, మూడు మార్కుల ప్రశ్నలకు ఐచ్ఛికం ఉండేలా అధికారులు, విషయ నిపుణులతో చర్చిస్తామన్నారు. వినోద్‌కుమార్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధతో మన ఊరు-మనబడి, మన బస్తీ-మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ బడులను బలోపేతం చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కావలి అశోక్‌కుమార్, కటకం రమేష్, నాయకులు సుంకిశీల ప్రభాకర్‌రావు, కోలా రాజునాయక్, మధుసూదన్‌రెడ్డి, సమత, మధుచంద్ర, లోకేష్, పురుషోత్తమాచారి, యాదగిరిచారి తదితరులు పాల్గొన్నారు.

నితీష్, లాలుప్రసాద్‌కు అభినందనలు : వీహెచ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బీహార్ సీఎం నితీష్‌కుమార్, ఆర్‌జేడీ సీనియర్ నేత లాలుప్రసాద్ యాదవ్ సమర్థించడం పట్ల మాజీ ఎంపీ వి హనుమంతరావు అభినందనలు తెలిపారు. ఇది మంచి శుభ పరిణామమని చెప్పారు.

ఆదివారం హైదరాబాద్‌లోని ఫతేమైదాన్ క్లబ్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఇతర పార్టీలు కూడా ప్రధాని అభ్యర్థిగా రాహుల్ గాంధీకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని విమర్శించారు.

కాంట్రాక్టు అధ్యాపకులు జీతాలు చెల్లించాలి : సీఎల్ఎఫ్ జేఏసీ


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని కాంట్రాక్టు అధ్యాపకులకు మూణ్నెల్లుగా జీతాలు అందడం లేదని కాంట్రాక్టు లెక్చరర్ల ఫోరం (సీఎల్ఎఫ్) జేఏసీ ఆందోళన వ్యక్తం చేసింది. ఈ మేరకు ఆ సంఘం కన్వీనర్ సయ్యద్ జబీఉల్లా ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సకాలంలో జీతాలు రాక కాంట్రాక్టు అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జీతాలను చెల్లించాలని కోరారు. క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రకటనలకే పరిమితమైందని విమర్శించారు. కొత్త సంవత్సరంలోనైనా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవ తీసుకుని ఆ ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

గ్రామాల్లో పల్లె ప్రగతి ఫలాలు

సంతోషంలో సర్పంచులు...ఆదాయంలో పంచాయతీలు

- ఆర్గానిక్ వ్యవసాయం వైపు పల్లె ప్రగతి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో అమలవుతున్న ప్రతిష్టాత్మక పథకాల్లో పల్లె ప్రగతి ప్రత్యేకమైందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. పల్లెలు దేశానికి పట్టుకొమ్మలన్న జాతిపిత గాంధీజి స్ఫూర్తితో సిఎం కేసీఆర్ పల్లెలను పటిష్టం చేసేందుకు ప్రారంభించిన పథకం పల్లె ప్రగతి కార్యక్రమమని స్పష్టం చేశారు. పల్లెలను స్వయం సమృద్ధిగా తయారు చేయడం, పల్లెల్లో పరిశుభ్రత పాటించడం, పచ్చదనం పెంపొందించడం ఈ పథకం ప్రధాన లక్ష్యాలుగా 2015లో దీనిని ప్రారంభించగా... ఆ ఆశయాలు నేడు ఆచరణగా మారిందని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో ఆదిలాబాద్ జిల్లా, ఇచ్చోడ మండలం, ముఖరాకే గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించిన తీరును మంత్రికి వివరించారు. తమ గ్రామంలో తయారు చేసిన వర్మి కంపోస్ట్ ను సర్పంచ్ దంపతులు మంత్రికి బహూకరించారు. పల్లె ప్రగతి విజయవంతంగా అమలు చేసి స్వయం సమృద్ధి గ్రామంగా అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. పల్లె ప్రగతి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన ట్రాక్టర్, అమలు చేస్తున్న తడి, పొడి చెత్త విధానం, డంపింగ్ యార్డు నిర్వహణ, కంపోస్ట్ ఎరువు తయారి గ్రామానికి ఆదాయ మార్గంగా మారాయని తెలిపారు. ఏడాదిన్నర కాలంలో పల్లె ప్రగతి వర్మి కంపోస్ట్ తయారి ద్వారా ఏడు లక్షల రూపాయల ఆదాయం సంపాదించారని పేర్కొన్నారు. ట్రాక్టర్ ద్వారా చెత్త సేకరించడం, తడి, పొడిచెత్తగా వేరు చేయడం, దానిని వర్మి కంపోస్ట్ ఎరువుగా మార్చడం ద్వారా ఈ గ్రామ సర్పంచ్ గాడిగె మీనాక్షి విజయవంతం అయ్యారని మంత్రి చెప్పారు. సంపాదనలో వచ్చిన డబ్బుతో నాలుగు లక్షలు ఖర్చు చేసి సోలార్ లైట్లు ఏర్పాటు చేసి, రెండు లక్షలతో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు చేశారన్నారు. ఆర్గానిక్ కంపోస్ట్ తయారు చేయడమే కాకుండా దానిద్వారా వచ్చే లాభాలను రైతులకు వివరించడం ద్వారా 100మంది రైతులు ఆ గ్రామంలో ఆర్గానిక్ పంటలు పండిస్తున్నట్టు తెలిపారు. ముఖరాకే గ్రామ సర్పంచ్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు. ఇందుకు సహకరించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు.. ఆర్గానిక్ వ్యవసాయం చేయడం వల్ల మట్టికి, మనుషులకు మేలు జరుగుతుందన్నారు. రసాయనాలను నివారించడం వల్ల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చన్నారు.



సందేశాత్మకమైన 'రంగవల్లిక'

నవతెలంగాణ-పరకాల

నూతన సంవత్సరం-2023 వేడుకల సందర్భంగా ప్రజలు ఆలోచించేలా అమరవీరుల పోరాట దృశ్యమాలిక, మరో జలియన్ వాలాబాగ్ దృశ్యాలను సందేశాత్మకంగా రంగవల్లిగా రూపొందించారు. హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని పాత ఏటీఎం సెంటర్ ఎల్లంకి శోభ-వీరేష్ ఇంటి ఆవరణలో ఆదివారం ఈ రంగవల్లిక వేశారు. ఇది అందరిని ఆలోచింప చేసేలా ఉండటంతో పలువురు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఎల్లంకి శోభ మాట్లాడుతూ.. కాగా తోటి మిత్రులు, కుటుంబ సభ్యుల సహకారంతో రంగవల్లిక వేసినట్టు తెలిపారు. పరకాల ప్రాంతంలో రజాకారుల పోరాటాలు అద్దం పట్టేలా, ఆనాడు పరకాల ప్రాంత ప్రజలు జాతీయ జెండా ఎగరేయడానికి పూనుకున్నప్పుడు వేలాదిమందిని కాల్చి చంపిన సంఘటనకు నిదర్శనంగా రంగవల్లిక వేసినట్టు తెలిపారు. అమరవీరుల త్యాగాల గురించి పాఠ్యపుస్తకాల్లో చేర్చాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

నూతన సంవత్సర వేడుకల్లో కాసాని



నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి -హైదరాబాద్

ఎన్టీఆర్ భవన్‌లో నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ కేక్‌ను కట్ చేసి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ , యావత్ తెలుగుదేశం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సింహగర్జన సభ విజయవంతం కోసం మూడు జిల్లాలలో బహిరంగ సభలు నిర్వహిస్తామని చెప్పారు. బస్సుయాత్ర ద్వారా ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం చేపట్టనున్నట్టు ప్రకటించారు. ఎప్పుడు ఏ స్థాయి ఎన్నికలు వచ్చినా, రాబోయే ఎన్నికలకు అన్ని ప్రాంతాల్లో పార్టీ శ్రేణులు సర్వం సన్నద్ధంగా ఉండాలని తెలుగుదేశం తెలంగాణ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ బహిరంగ సభ తర్వాత పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం వెల్లివిరుస్తుందని అన్నారు. రాబోయే రోజులలో మూడు లేదా నాలుగు జిల్లాల్లో భారీ బహిరంగ విజయవంతం కు సభలు నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు.

బీఆర్ఎస్ వైపు.. ఏపీ నేతల చూపు...

(మొదటిపేజీ తరువాయి)

పాలయ్యారు. ఆ తర్వాత జనసేనలో చేరిన ఆయన 2019లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసినా ఫలితం దక్కలేదు. ఆ క్రమంలో 2020 నుంచి జనసేనకు దూరంగా ఉంటూ వస్తున్న ఆయన...ఇప్పుడు బీఆర్ఎస్‌లో చేరబోతున్నట్టు ప్రకటించారు.

ఇక మాజీ మంత్రి రావెల కిశోర్‌బాబు విషయానికొస్తే... ఐఆర్ఎస్ అధికారి అయిన ఆయన ఆ పదవికి రాజీనామా చేసి 2014లో టీడీపీలో చేరారు. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి... చంద్రబాబు కేబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. రెండున్నరేండ్ల తర్వాత మంత్రివర్గ విస్తరణలో ఆయన తన పదవి కోల్పోయారు. 2018లో రావెల జనసేనలో చేరారు. అంతకు ముందు గెలిచిన ప్రత్తిపాడు నుంచి ఆ పార్టీ తరఫున పోటీ చేసిన ఆయన... మూడో స్థానానికే పరిమితమయ్యారు. ఆ తర్వాత బీజేపీలో చేరినప్పటికీ ఆ పార్టీలో ఇమడలేక ఏడాది క్రితం దానికి గుడ్ బై చెప్పారు. అప్పటి నుంచి క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉంటున్న రావెల... ఇప్పుడు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నారు. మరోవైపు 2019లో అనకాపల్లి పార్లమెంట్ స్థానం నుంచి జనసేన తరపున పోటీ చేసిన మాజీ ఐఆర్ఎస్ చింతల పార్థసారధి కూడా బీఆర్ఎస్ గూటికి చేరనున్నారు. ఎంపీగా ఓటమిని చవి చూసిన తర్వాత ఆయన బీజేపీలో చేరారు. అయితే ఆ పార్టీతో అంటీముట్టనట్టుగా వ్యవహరించిన ఆయన ఇప్పుడు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరబోతున్నారు.

ఏపీ నుంచి నేతల చేరికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలుగా త్వరలోనే విజయవాడలో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కేసీఆర్ ఇప్పటికే నేతలను ఆదేశించారు. అతి త్వరలోనే అక్కడ ఆఫీసును ఏర్పాటు చేస్తామంటూ వారు చెబుతున్నారు. దీంతోపాటు గుంటూరులోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో కూడా బీఆర్ఎస్ కార్యకలాపాలు మొదలయ్యాయి. అక్కడ ఆ పార్టీ అనుబంధ విద్యార్థి, యువజన విభాగాలను ఏర్పాటు చేసేందుకు కొందరు ముందుకొచ్చారు. ఏపీ స్టూడెంట్స్, యూత్ జేఏసీకి చెందిన రాయపాటి జగదీష్ ఈ మేరకు ప్రెస్‌మీట్ కూడా ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించటం గమనార్హం. మరోవైపు కాపు సామాజిక వర్గానికి చెందిన తోట చంద్రశేఖర్‌ను బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడిగా నియమించే అవకాశముంది. ఆ నిర్ణయాన్ని కేసీఆరే స్వయంగా ప్రకటిస్తారని తెలిసింది.

రాష్ట్ర హోంమంత్రిని కలిసిన కొత్త డీజీపీ



నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర నూతన డీజీపీ అంజనీకుమార్ ఆదివారం ఉదయం రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీని ఆయన నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి ఆయన పుష్పగుచ్ఛమిచ్చారు. అనంతరం రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి గురించి కొద్ది సేపు ఆయన మంత్రికి వివరించారు. హోంమంత్రిని కలిసిన వారిలో నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్ కూడా ఉన్నారు.

కలిసి మెలిసి శాంతి భద్రతలను కాపాడుదాం

- తోటి ఐపీఎస్‌లకు అంజనీకుమార్ పిలుపు

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో శాంతి భద్రతలను అందరం కలిసి మెలసి కాపాడుతూ, నేరాలను అరికడదామని నూతన డీజీపీ అంజనీకుమార్ తోటి ఐపీఎస్ అధికారులకు పిలుపునిచ్చారు. ఆదివారం మాసబ్‌ట్యాంక్‌లోని పోలీసు అధికారుల మెస్‌లో నూతన సంవత్సరం కేక్‌ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమిష్టి కృషితోనే దేనినైనా సాధించగలమని అన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతలు సవ్యంగా ఉంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలను అరికట్టగలమనీ, నేరస్తులకు ముకుతాడు వేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, రవిగుప్తా, జితేందర్, శివధర్‌రెడ్డి, సంజయ్ జైన్, విజయ్‌కుమార్, మహేష్ భగవత్‌లు పాల్గొన్నారు.

పరిచయ గీతం

పసిపాప ఏడుపుకు తాళం వేసి
ముఖాన్ని పువ్వులా వికసింపచేసే
నిన్ను చూస్తుంటే
ఓదార్పుకు రూపమనిపించింది

ఏ సంగీత పాఠశాలలోనూ
పాఠాలు నేర్చుకోని నువ్వు
నీ ధ్వనితో
చంటి పాప మనసును మైమరిపిస్తవు
సప్త స్వరాలను పరిచయం చేసి
మరో తుంబురిడిని జ్ఞప్తికి తెస్తవు

చిట్టి పాపకు నీ పేరు తెలియదు
నీ ఊరు తెలియదు
పరిచయం లేకున్నా
పరవశానికి చిరునామావవుతవు

అమ్మ జోల పాటకు వాయిద్యానివై
బుజ్జాయి బోసి నవ్వుల జలపాతమవుతవు
నీకు కుల మతాలంటే తెలియదు
వర్గవైషమ్యాలు అసలే తెలియదు
సమ సమాజ భావనకు ఆచరణ పాఠమవుతవు

నీ గలగల మోతలతో
లోకం తెలియని బుజ్జాయికి
అమ్మ అగచాట్లను
నాన్న పాట్లను ఏకరువు పెట్టి
లక్ష్య నిర్దేశనం చేసే గురువవుతవు

ఎత్తింది గిలక్కాయ రూపమే కానీ
గిరగిర తిరిగే భూమి మీది మనుషులందరికీ
పరిచయ గీతానివి నీవు
తరాలు ఎన్ని మారినా
ప్రతి తరానికి సుపరిచితమైన నీవు చిరంజీవివి

– ఉప్పల పద్మ, 9959126682

రంగుల బోరలు

పొద్దులేపుతుంటే
చెరువు తెడల రెప్పలు తెరుచుకుంది
రాత్రి నిశ్శబ్దపు లోతుల్లో...
ఏవో ఎనకటి నీడలు కలుసుకున్నయి
చెప్పరాని రగస్యాన్ని ఏ చాప విన్నదో కాని
పొద్దున్నే ఇసుకబోర అంతా గుస గుస
ఆకుల్ని చెవుల్ని చేసుకొని
చెట్లు అటు వైపు వొంగి ఉన్నయి
ఆగి పోయిన క్షణాలు ఆడి పాడినయి
అక్కడంతా బూడిద రంగుల అడుగులే

సుక్క కోడి కొడిపను పొడుస్తుంది
శెలగ సెరువంతా సెలగేస్తుంది
అప్పుడప్పుడు పొద్దు దిక్కుకి ఎగిరి
రెక్కలు కాపుకుంటున్నయి
మనయి పైకెగిరే రెక్కలు
అతనియి నీళ్లళ్ళో ఈదే రెక్కలు
అంటూ మ్యెల బందంలోకి పక్షులొచ్చినయి
ఆత్మలా అల్లుకున్న పిట్ట గూళ్ళల్లో
ఆకాశం నిద్ర పోతుంది
చినుకు చినుకును
కూడేసుకుంటుంటే చెరువు
గారబాలకు పోయి
పైకెగిరి దూకుతున్నయి చేపలు
నిశ్శబ్దాన్ని బొమ్మకట్టే
గాంధర్వ తలమది
ప్రతి కదిలిక ఓవాయిద్యమై
వాగు రాగమై సాగే
తడక అడ్డం లేకుండనే
వెన్నెల తాన మాడిపోయింది
కలలు తిరిగిపోయే గలుమ
పెద్దగుండు బోర

రేలకొమ్మలు వొంగిన మూల
కోనేటి మూల
బంగారు తెడల రథం మీద
ఎండి చందమామలు ఏగిరొస్తున్నయి
మునిగిన గుడి
తేలిన భక్తి
పొద్దు ముద్దాడిన బుగ్గదొమ్మలు
నీలి చెవి చెమ్మలు
ఎవరు లేరప్పుడు
ప్రాణదూతలు ఉచ్ఛ్వాస నిశ్వాసలు తప్ప

కల్లు ఇడిసి
చాపలు వాలిసే
బెస్త పెద్దులు గౌండ్ల పెద్దిగోపాలు
కలిసిన కాలం కండ్లల్ల తిరిగే
చెరువులోకి తాడు వొంగితే
తాడును ముద్దాడింది చెరువు
యిద్దయ్య గండయ్య
ఆకు పడితే ఆటు పడుతది
రంగోల్ల లచ్చయ్య
రేక పడితే రాగమొస్తది
గౌండ్లాయిన బోరకు గలమే లేదు

తూర్పు బోరకు
తూర్పరా పట్టిన బతుకు
బోర బోరకు బోయిలున్నారు
పీత బాధపీతదే
పిత్తపరక బాధ పిత్త పరకదే
చాపలోలే దుఃఖం జెన యిడిసింది
ఎద భారం నీటిలోకి జారింది
ఒక దాని నుంచి ఒకటి
ఒకరి నుంచి ఒకరు
కిందినుండి పైకి
మధ్యలో దూరింది కాలం
వేడుకోలును వేడుక చేసుకుంది
బాధపడ్డ కాడికి బాధపడ్డం
ఏడికాయితే అడికేకాని అని
ఏక చిత్తం చెసుకోని ఉంటే
మళ్ళీ పాణాన్ని
దరి గుంజుతూనే ఉంది


ఇల్లు నెత్తుకోని తిరిగిన్నో
చెరువు నెత్తుకోని తిరిగిన్నో
చాపలు వలలో పడ్డయో లేదో గాని
కన్నీళ్లు చెరువులో పడ్డయి
ఆకలికి ఓ బోర ఆనందానికి ఓ బోర
బోర బోరకు బోయి కండ్లు మారే
ఆకలి ఆత్మల అలజడి
అడుగుల కింద మార్మికతోవ

బోరల బలగం తప్ప
నెనరున్న వాళ్లు ఎవరు
నెలవున్న వాళ్లు ఎవరు
ఎగిరొచ్చేవాళ్లు ఎవరు
ఎదురొచ్చే వాళ్లు ఎవరు
సారమేమి లేదు
సాట మీద సాలమ్మ
సెరిగినా గాలిచ్చినా వొడిపిల్లే
ఎంత ఎతికినా
తాకత్ లేని తారిఖులే
కాలం కత్తి కంటే పదును
అమ్మ లేని కలలు
కొనలేని నిజాలు
బుడుబుంగలా
మునిగి తేలుతున్నా
తేప తేపకో బతుకు.

– మునాసు వెంకట్
9948158163

గౌర హరిదాసు కథలు ఒరియా జీవిత వ్యధలు

మసిబట్టిన అద్దమే వెలుగును మింగిన గ్రహణాన్ని స్పష్టంగా చూపుతుంది. మకిలిపట్టిన ఎవ్వరికీ అక్కర్లేని జీవితాలు సమాజ పోకడని అర్థం చేసుకునేందుకు ఉపయోగపడతాయి. బెంగాలీ జీవితాల్ని శరత్ టాగోర్‌లు పరిచయం చేసినప్పుడు ఈ మనుషులేమిటి ఇరుగు పొరుగునే వున్నట్టున్నారు అనిపించేది. ఉత్తరాంధ్ర సరిహద్దులతో మిళితమైన ఒరియా జీవితాలు అటు బెంగాలీ, ఇటు తెలుగు జీవితాల్లో మమేకమైనట్టు తోస్తాయి. గౌర హరిదాసు పరిచయం అక్కర్లేని కథకులు. జీవితంలో ఎదురయ్యే అతి సామాన్య విషయాలే వారి కథా వస్తువులు. ఆ సామాన్య విషయాలే కథలైపోతే ఎవరు రాసినా కథలు కావాలి కదా?





బడుగు బతుకుల జీవిత చిత్రాలు ఎక్కడైనా ఒక్కటే. ఇంక అనువాదం చేసిన కె వి వి. ఎస్ మూర్తి అనేక ఆంగ్ల రచనల్ని పాఠక లోకానికి చేరువ చేసిన పరిచయం అక్కరలేని అనువాదకులు, స్వయంగా కథకులు. ఒరియా సంస్కృతితో పెనవేసుకు పోయిన బాంధవ్యం ఈనాటిది కాదు.

వంట సామాగ్రి అదే అయినా హస్తాన్ని బట్టి రుచి మారినట్టు, హరిదాసు చేతిలో అదేమిటో అతి సాధారణమైన జీవితాలు వెంటాడే కథలై పోతాయ్. శరత్ చంద్రుడి పాత్రల్లాగే ప్రణాళికలేమీ లేకుండా వెళ్ళిపోతాయ్. టాగోర్ కథలో ముగింపుకు నడిపే ఒక కరుణా పూరిత ఆర్ద్రత అంతర్లీనంగా ద్యోతకమైనట్టు శరత్‌బాబు కథల్లో కనబడదు. గౌర హరిదాసు కథల్లోనూ అదే ప్రవృత్తి కనబడుతుంది.

ఇంటికొచ్చే ఎందరో మామయ్యలకు ప్రతీక బాటా మామయ్య. మామయ్యలతో మన నాస్టాల్జిక్ మెమరీజ్ మనని ఆ రోజుల్లోకి తీసుకెళుతుంది. చిన్నప్పటి గాజు బొమ్మ లాంటి స్మృతి, పూర్తిగా తలకిందులుగా అసిమిలెట్ కానంత తీవ్రంగా గాజు పెంకులై సలిపే సందర్భం వచ్చినప్పుడు అదెంత బాధాకరమో "గాజు బొమ్మ" కథ చెబుతుంది.

తండ్రీ కొడుకుల మధ్య వుండే వ్యక్తం చేయలేని అనుబంధం గురించి చెప్పే సంఘటనని ఎంతో అద్భుతంగా చెబుతారీ కథలో. తన ప్రతీ అవసరాన్నీ తన మనసులోకి రాకముందే పసిగట్టి అమర్చిపెట్టిన నాన్న చిన్నప్పటి హీరో స్థాయి నుంచి క్రమంగా మన అభిప్రాయాల్ని గౌరవించలేని విలన్‌గా, మంచాన పడ్డాక వేస్ట్ మేనేజ్మెంట్‌గా అనుకోనూ లేక, అలా అని వర్దీ టు బీ లివ్డ్ గా భావించుకోనూ లేక, సడన్‌గా "త్వరగా కాలం చేస్తే బావుండు" కదా అనే పరిస్థితి ఎందుకొస్తుంది అనేది ఎవరికీ తెలియదు. దీస్ థింగ్స్ హాపెన్! అనుకునే భావన ఎలావుంటుందో "తండ్రి" కథ చెబుతుంది. అదే సమయంలో "ఇల్లు" కథ కూడా పట్టణ సంస్కృతిలో ఉద్యోగాలు చేసే కొడుకులు ఇంటి కోసం తండ్రి పడే తాపత్రయాన్ని ఎలా తీసుకుంటారో భలేగా చెప్పారు. "పాపం" కథా, "కసింద చెట్టూ" విక్టర్ హ్యూగో లే మిసరబిల్స్‌లో జీన్ వాల్ జీన్‌ని వెంటాడిన గిల్టీ ఫీలింగ్‌ని కలిగిస్తుంది. చెమీ బౌరానీ జీవితం గుండెల్ని పిండేస్తుంది.

"అహల్య పెళ్లి" లో భూస్వామ్య వ్యవస్థకు సంబంధించిన ఒక

– వి.విజయ్‌కుమార్

అనాచారాన్ని తన అవసరం కోసం బతికించుకొనే నైత్యాన్ని ఆధునిక ప్రపంచం కూడా ఎలా కొనసాగిస్తూ వస్తోందో ఇందులో హృదయ విదారకంగా చూపారు. ఒక అనాథ పిల్లగా వచ్చిన అహల్య ఇంట్లో అందరికీ పెండ్లిండ్లు కాగానే నీకూ చేస్తాం అని నమ్మించుతూ గొడ్డు చాకిరీ చేయించుకుంటూ వుంటారు అహల్యతో. ఆ ఇంటి చివరి పెండ్లి కూడా అయ్యాక ఇంక తనకి ఎవర్నో ఒకర్ని తెచ్చి ముడి వేస్తారులే అనుకుని కలల్లో తేలిపోయే ఆ పిచ్చి తల్లికి సారెతో పాటూ తననీ సరకు చేసి బండి ఎక్కించినప్పుడు ఆ హృదయం ప్రిదిలి పోతుంది.

"బంగారపు ముక్క" అమ్మ హృదయాన్ని ఆవిష్కరించే కథ. "ఏకు మేకు" కథలోని నకుల్ నాయక్ నీ, అతని మరగుజ్జు మనస్తత్వాన్ని చూపినప్పుడు ఇలాంటి మన పొరుగున వున్న నకుల్ నాయక్‌ని ఈయన ఎప్పుడు చూశారబ్బా అనిపిస్తుంది.

సూక్ష్మంలో మోక్షమన్నట్టు ఒక చిన్న కథా కాన్వాస్ పై ఒక మానవ జీవితం తాలూకూ రంగు రంగుల రాగ ద్వేషాల నీడల్ని ఇంత ప్రతిభావంతంగా ఆవిష్కరించడం మామూలు విషయమేమీ కాదు. పట్టుమని పన్నెండైనా లేని ఈ కథా సంపుటిలో తారసిల్లే రంజులు అమ్మలు, నాన్నలు, మామయ్యలను చూట్టానికి ఒరియా వెళ్లాల్సిన అవసరంలేదు. వాళ్ళు మనింట్లో, మహా అయితే మన పొరుగింట్లో వుంటారు.

బడుగు బతుకుల జీవిత చిత్రాలు ఎక్కడైనా ఒక్కటే. ఇంక అనువాదం చేసిన కె.వి.వి.ఎస్.మూర్తి అనేక ఆంగ్ల రచనల్ని పాఠకలోకానికి చేరువచేసిన పరిచయం అక్కరలేని అనువాదకులు, స్వయంగా కథకులు. ఒరియా సంస్కృతితో పెనవేసుకుపోయిన బాంధవ్యం ఈనాటిది కాదు. ఒరియా పేర్లు ఒకటో రెండో వచ్చినప్పుడు తప్ప ఇది అనువాదమా అని ఆశ్చర్యపోయేలా చేశారు.

పొరుగున వుండే గొప్ప కథకుడ్ని తెలుగు వారికి పరిచయం చేసిన మూర్తి అభినందనీయులు.

కళ్ళజోడు

లోపం ఏదయినా
నింద మాత్రం ఆకుకూరల మీదే
ఏ కూర మీద ఇష్టం ఉన్నా
తోటకూర పాలకూర మీదనే మనసు

ముసలితాతకు చేతికర్ర సాయమయినట్టు
కంటి మీద వాలుతున్న చీకటి
తోక ముడుచుకుని పోయేలా
ముఖానికి కట్టుకున్న లాంతరు
కళ్ళజోడు
కళ్ళు ఎత్తుకున్న ముక్కుమీది కిరీటం

చూపు దూరమవుతున్న కొద్ది
భర్తకు భార్యలా
భార్యకు భర్తలా
ముడి బిగుసుకున్న
అర్ధనారీశ్వరుల బంధం

పాదాలకు చెప్పులు తొడిగినట్టు
వొంటికి చొక్కా తొడుక్కున్నట్టు
చూపు పైన జరుగుతున్న
దాడి ఏదో తరిమికొట్టేందుకు
కళ్ళు తొడుక్కున్న కవచం

ఇప్పుడంతా వింతే
ఏది చెప్పినా అతికినట్టు ఉండదు
కనబడంది కనబడినట్టు ఎంత ఏమార్చినా
గోడ నిలబడదు
గుట్టు దాచడం చేతకానప్పుడు
గుండె తలుపులు తెరవాల్సిందే

ఇకపై
ఇంట్లో అవిభక్త కవలల్లా
ఊళ్ళో
గ్రహాంతర వాసిలా కొత్తగా తిరగాలి
ఎప్పటికప్పుడు
మిత్రుడు జారిపోకుండా సరిచూసుకోవాలి
చితి వరకూ తోడొచ్చే విశ్వాసం
మచ్చిక చేసుకోవాలి.

– గజ్జెల రామకృష్ణ, 897741279

ముందున్న మార్గం

– పి సత్యవతి

రెండు కవితా సంకలనాలతో శక్తిమంతుడయిన కవిగా గుర్తింపు తెచ్చుకున్న దేశరాజు రెండవ కథా సంకలనం 'షేమ్..షేమ్.. పప్పీ షేమ్!'. బ్రేకింగ్ న్యూజ్ పాఠకురాలిగా దేశరాజు కథా కౌశలం గురించి తెలుసు. కవిత్వం అంత పదునుగా కథ చెప్పడం కష్టం. కవిత్వం తాకినంత సూటిగా హృదయాన్ని కథ తాకడం కష్టం. అయితే రెండు ప్రక్రియలలోనూ నైపుణ్యం సాధించినవారు లేకపోలేదు. అలా కవిగా కథకుడిగా తనకొక స్థానాన్ని దేశరాజు సాధించగలడని అతను ఎన్నుకున్న వస్తువులు, చూసే చూపు తెలుపుతున్నాయి.

ఈ కథలలో నాస్టాల్జియా పలవరింత, అప్పుడదొక స్వర్గం అనే కాలయంత్ర ప్రయాణం; ఆదర్శాల ఆకాశయానం గంభీర ఉపన్యాసాల వరద లేవు. ఇది వర్తమాన సమాజ చిత్రపటం. రచయిత తరపున, మనం ఎలా వుండాలో చెప్పే తీర్పులూ వుంటూన్న పరిస్థితిపై ఘాటు విమర్శలు లేవు. "ఇలా వున్నాం కనుక ఎలా వుండాలో తేల్చుకోండి" అని పాఠకుల వివేకాన్ని గౌరవిస్తాడు. అది మంచి లక్షణం.



వ్యక్తిత్వ నిర్మాణకాలంలో ఏర్పడి నిలిచిపోయిన ఆదర్శ చట్రంలో ఇమిడి వుండడం వలన సమాజానికి చేయగల మేలు, కాలం తెచ్చిన మార్పులకు అనుగుణంగా జీవించడం వలన ఏమాత్రం చెయ్యలేమా? మధ్యే మార్గం లేదా? ఎవరిమటుకు వారు తమతమ సుఖ సౌధాలకు అలవాటు పడినప్పుడు సమాజాన్ని పట్టించుకునేదెవరు? మనమటుకు మనం మన సిద్ధాంతాలను అనుసరించే జీవనశైలి ఏర్పరుచుకుని బతికినంత మాత్రాన సమాజానికి వొరిగేది ఏమిటి? మన ఆచరణ కనీసం కొందరికైనా మార్గదర్శకం కావాలి కానీ మనని చూసి మెచ్చుకుంటే చాలా? లేదా మనకి మనం నిజాయితీగా వున్నామనే ఆత్మ సంతృప్తి చాలా? మారిన ప్రపంచ స్థితిగతుల వేగానికి కొట్టుకుపోకుండా నిలబడగల స్థిమితం ఎంత మందికి సాధ్యం? అరచేతిలోకొచ్చిన సాంకేతిక సౌకర్యాలు జీవిత గమనాన్ని సులభతరం చెయ్యడంతో పాటు అనేక చాపల్యాలకు దారి తియ్యడాన్ని నిలువరించడం సాధ్యమా?

ఇంటిపని స్త్రీలదే అనే సంప్రదాయం ఇంకా చెల్లుబడి అవుతూ వుండగా, "ఉద్యోగం పురుష లక్షణం" అనే నానుడిని ఆర్థిక స్థితిగతులు, స్త్రీల స్వాతంత్ర్య ఆకాంక్ష కలసి "ఉద్యోగం మనిషి అవసరం"గా మార్చాయి. అయితే మనుషులందరికీ ఇంటాబయటా కనీస సౌకర్యాలు సమానంగా లేవు. ఇంట్లో శ్రమ విభజన సమానంగా లేదు. ఈ విషయాన్ని అర్థం చేసుకుని సహచరితో పని పంచుకునే పురుషులను ఎగతాళి చెయ్యడం విషయంలో స్త్రీలు కూడా మారకపోవడం ఆశ్చర్యం.

వయోభేదం లేకుండా స్త్రీలపై హత్యాచారాలు, ఆ విషయంలో సమాజం చేసే విక్టిమ్ బ్లేమింగ్ మనకి కొత్త కావు. ఈ భయానక బీభత్స స్థితి లో స్త్రీలే తమను తాము నిలబెట్టుకోడానికి సాంకేతికను ఉపయోగించుకోడం నేర్చుకోడమే కాదు, మగపిల్లల పెంపకంలో మార్పురావాలి. ఇదంతా జరగాలంటే కుటుంబ సభ్యుల మధ్య సంభాషణకి సమయం వుండాలి. అది వుండాలంటే బతుకులో స్థిమితం వుండాలి. అది వుండాలంటే ఆర్థిక వెసులుబాటు వుండాలి. ఈ నిచ్చెనమెట్ల వ్యవస్థలో ఇదెలా సాధ్యం? ఎప్పటికి సాధ్యం? ఎవరివల్ల సాధ్యం?

అన్నీ అమరిన అరచేతిలోకి వయసుతో సంబంధం లేకుండా సౌకర్యాలతో పాటు చాపల్యాలు కూడా తెస్తున్న సంకేతిక పరిజ్ఞానిదా తప్పు? దాన్ని సరిగ్గా ఉపయోగించుకోలేని మూర్ఖ మానవులదా? యువతతో ఆడుకుంటున్న స్వార్థపరులదా? గంభీరమైన విషయాలతో పాటు హాస్యంతో కూడిన అవాస్తవ కథలు రెండింటితో పద్దెనిమిది కథల ఈ కదంబం సరళమైన శైలిలో వుండి చదివిస్తుంది, ఆలోచింపమంటుంది.

అవుటర్ రింగ్ రోడ్

కార్పొరేట్ గద్ద
గాల్లో కాలర్ ఎగరేస్తుంటే
ఊరి పొలిమేర
పిల్లల కోడిలా మారిపోతుంది.

అయినా
రెక్కల కింద
కొన్ని పిల్లలు
లెక్క తప్పి పోతాయి.

పరిహార ప్రహసనం
పునరావృతం
అవుతూనే ఉంటుంది.

అనకొండలా మారిన
అవుటర్ రింగ్ రోడ్
గ్రామాల్ని మింగి
ముద్దలు ముద్దలుగా
విశాలమైన రహదారుల్ని
నగరం కోసం కక్కుతుంది.

అందులో ఎక్కడో
మింగుడు పడని
మా ఇంటి పెంకులు ఉండొచ్చు.

ఆ రహదారులపై
కాస్త జాగ్రత్తగా
ముందుకు సాగండి.

– కుడికాల వంశీధర్
9885201600

సాహితీ వార్తలు

పర్సా సైదులు స్మారక పురస్కారాల విజేతలు

"గమ్యం – గమనం ఫౌండేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన పర్సా సైదులు స్మారక పురస్కారాల విజేతలను ప్రకటించింది. వచన కవిత్వం – మా నాయిన పాట (సుంకర గోపాలయ్య), కథ – రక్షణ (డాక్టర్ తాళ్లపల్లి యాకమ్మ), విమర్శ – శతారం (గోపగాని రవీందర్), బాల సాహిత్యం – కథా ఉదయం (కొండపల్లి ఉదయ్ కిరణ్), సేవారంగం – హరిహర ఫౌండేషన్, (మారగాని శ్రీనివాసరావు) అందుకోనున్నారు. గెలుపొందిన వారికి పురస్కార ప్రదానోత్సవ వివరాలు తెలియ జేస్తామని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఉగాది బాలల కథల పోటీ


సుగుణ సాహితి సమితి ఆధ్వర్యంలో ఉగాది బాలల కథల పోటీలు నిర్వహిస్తున్నారు. సిద్ధిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో చదువుచున్న విద్యార్థుల నుంచి కథలను ఆహ్వానిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ (రెండు) బహుమతులుగా రూ.1500/-, రూ.1000/-, రూ.500/-, పది ప్రత్యేక కథలకు ఒక్కొంటికి రూ. 300/- చొప్పున అందించనున్నారు. ఆసక్తి కలిగిన వారు కన్వీనర్, ఉగాది కథల పోటీ, ప్రతిభ డిగ్రీ కళాశాల, మెదక్ రోడ్ సిద్ధిపేట-502103 చిరునామాకు జనవరి 31లోగా రిజిస్టర్ పోస్టు లేదా కొరియర్ ద్వారా పంపవచ్చు. వివరాలకు 9959007914 నంబర్‌లో సంప్రదించవచ్చునని నిర్వాహకులు పేర్కొన్నారు.

8న ఫీచర సునీతరావు పురస్కారాలు

ఫీచర సునీతరావు పురస్కార విజేతలకు ఈ నెల 8న సాయంత్రం 6 గంటలకు రవీంద్ర భారతి మినీ హాలులో పురస్కారాలు అందించనున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సాంస్కృతిక సలహాదారు కె.వి రమణాచారి, ముఖ్యమంత్రి ఓ.ఎస్.డి దేశపతి శ్రీనివాస్, ప్రముఖ సాయితీవేత్తలు అమ్మంగి వేణుగోపాల్, ఏనుగు నరసింహారెడ్డి, కాంచనపల్లి గోవర్ధన్‌రాజు పాల్గొననున్నట్లు సునీత మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పి.విజయేందర్ రావు పేర్కొన్నారు.

మానవ సంబంధాలను చిత్రీకరించిన 'మా కథలు - 2020'

– డా.రూప్‌కుమార్ డబ్బీకార్, 9908840186



వివిధ సాహితీ సంస్థలు ప్రతి సంవత్సరం కథలకు సంబంధించి ప్రత్యేక కథా సంకలనాలు, కథావార్షికలు తీసుకొస్తున్నారు. సామాజిక స్పృహతో, ప్రాంతీయ స్పృహతో రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక విషయాలను వస్తువులుగా తీసుకోవడమే గాక ప్రత్యేకంగా యువ రచయితలు తమ కొత్త ఆలోచనలను కూడా జోడించి కథా రచన సాగించడం ఆనందదాయకం. తెలుగు కథ రచయితల వేదిక పక్షాన సి.హెచ్.శివరామ ప్రసాద్ సంకలనకర్తగా 49 కథల సమాహారంగా వచ్చిన కథల సంకలనం 'మా కథలు - 2020'.

ఇందులో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన లబ్ధ ప్రతిష్టులైన కథకుల రచనలున్నాయి. 'మనిషిలో నదులుంటాయా.. మనిషిలో అరణ్యాలుంటాయా.. మనిషిలో ఆకాశాలుంటాయా...' అంటూ ఒక తాత్విక నేపథ్యపు ఎత్తుగడతో సాగే రామచంద్ర మౌళి కథ "ఇక్కడే" మనిషిలోని ఒక ప్రపంచాన్ని దర్శింపజేస్తుంది. ఛత్తీస్‌ఘడ్, బస్తర్ జిల్లాలోని జగదల్పూర్, ఇంద్రావతి నది, చిత్రకూట జలపాతం ప్రస్తావన, ఉష అనే ప్రొఫెసర్ అడవి లోపలి జూలాఘాట్‌ను తన మూలగ్రామం చేసుకొని మూలవాసుల పరిరక్షణ కోసం పరితపిస్తూ శ్రమించే మహిళగా పాఠకుల మనసుపై ముద్రవేస్తుంది. కథావస్తువు, కథా గమనం పాఠకులను బస్తర్ అడవుల్లోకి లాక్కెళ్తుంది. బి.ఎస్.రాములు కథ 'కొత్త కోర్కెలు'లో 'సత్యంకు పెద్ద కోర్కెలంటూ లేవు..' అంటూ సాగుతూ మనిషిని ఎడతెరిపిలేని కోర్కెలు ఎలా ముట్టడి చేస్తాయో కథలో చూపుతారు. కథలోని సత్యం సమాజంలోని సగటు మనిషికి ప్రతీక. అంతులేని ఆశలకు కోర్కెలు జతచేసి సంపాదించినా ఒక్క చెడ్డ పేరు తప్ప ఏదీ అతని స్వంతం కాదు అన్న సత్యాన్ని తెలియజేస్తాడు కథకుడు. జీవితానుభవం తెలిసిన వ్యక్తి రాములు. సమాజంలోని ఒక 'కామన్‌మాన్'ను మన ముందుంచుతారు ఈ కథ ద్వారా.



లలితావర్మ కథలో కిరణ్ బాహ్య సౌందర్యాలకు ఆకర్షితుడయ్యే వ్యక్తి. అందంగా వుండే తన కాలేజ్ మేట్ మానసను వివాహం చేసుకుంటాడు. వీరి సహవిద్యార్థిని స్వాతి అందవికారంగా ఉండటం అలుసుగా తీసుకొని ఆమెను హేళనచేస్తూ తమ చర్యలతో అవమాన పరుస్తారు. కిరణ్, మానసలకు ఒక బాబు. అతను ఆటిజం వ్యాధితో బాధ పడటం, అతని వైద్యం కోసం కువైట్ నుంచి హైదరాబాద్‌కు వచ్చి డాక్టర్ను కలవడం చేస్తారు. ఇక్కడ వైద్యురాలిలా స్వాతి ఎదురుకావడం వారిని ఆశ్చర్యంలో ముంచెత్తుతుంది. అక్కడ ఆమె ఆటిజంతో బాధపడే పిల్లలను చేరదీసి వారికి ఆదరణ, అనురాగంతో దగ్గరగా తీసుకొని సేవ చేయడం, అలాగే కిరణ్, మానసల బాబుకు కూడా నయం చేయగలనని చెప్పి భరోసా ఇవ్వడంతో వారిద్దరూ పాత సంఘటనలను గుర్తుకు తెచ్చుకొని వారిలోని సంకుచితత్వానికి సిగ్గుపడడం, బాహ్య సౌందర్యం కన్నా ఆత్మ సౌందర్యం, మానవత్వం, స్నేహగుణం, ప్రేమ గొప్పవన్న వాస్తవాన్ని తెలుసుకుంటారు. అద్దం ముందు కూర్చుని చూసుకుంటున్న మానసకు తన లోపలి ప్రపంచంలోని కురూపితనాన్ని అద్దం చూపిస్తున్నదా? అన్న భావన కలుగుతుంది. ముస్లిం సాంప్రదాయాల నేపథ్యంలో సలీం రాసిన కథ 'తెర'. ఇందులో ఆఫ్రీన్ అనే అమ్మాయి తన పెండ్లికి కొన్ని కండీషన్లు పెడుతుంది. అవి తనను పెండ్లి చేసుకునే యువకుడు తన మనోభావాలను గౌరవించాలని, సాంప్రదాయాలంటూ బురఖా వేసుకోమని ఒత్తిడి చేయకూడదనే నియమాలు పెడుతుంది. ఫలితంగా ఎన్నో పెండ్లి సంబంధాలు వెనక్కి వెళ్లిపోతాయి. చివరికి బషీర్ అనే యువకుడు ఒప్పుకోవడంతో అతనితో పెళ్లి నిశ్చయమవుతుంది.

సంకలనంలోని కథలన్నీ సామాజిక జీవితాల్లోని భిన్న పార్శ్వాలను చూపుతాయి. ప్రముఖ కథ, నాటక, సినిమా సంభాషణల రచయిత, దర్శకుకులైన పినిశెట్టి శ్రీ రామమూర్తి శత జయంతి సందర్భంగా వారి స్మరణలో ఈ సంకలనం అంకితమిచ్చారు.

పెండ్లికి నాలుగు రోజుల ముందు కనీసం అవసరమైనపుడు కొన్ని సందర్భాల్లో బురఖా వేసుకోవాలని బషీర్ వేడుకోగా అందుకు ఒప్పుకోకుండా నిశ్చయమైన పెండ్లిని కూడా వదులుకొని తనకు ఆత్మాభిమానం ముఖ్యమని, ఈ రోజు మాట ఇచ్చి తప్పినవాడు రేపు పెండ్లయ్యాక ఎలా ప్రవర్తిస్తాడో అంటూ సందేహాన్ని వెలిబుచ్చి పెండ్లిని క్యాన్సిల్ చేసుకోవడం ఈ కథ సారాంశం. 'ఇక్కడే బాగుంది' కథలో ర్యాంకుల తాపత్రయంలో తల్లిదండ్రులు పసిపిల్లలపై ఒత్తిడి తీసుకురావడం, వాటి పరిణామం ఎలా వుంటుందో శివరామ ప్రసాద్ (వాణిశ్రీ) చూపుతారు. సంకలనంలోని కథలన్నీ సామాజిక జీవితాల్లోని భిన్న పార్శ్వాలను చూపుతాయి. ప్రముఖ కథ, నాటక, సినిమా సంభాషణల రచయిత, దర్శకుకులైన పినిశెట్టి శ్రీ రామమూర్తి శత జయంతి సందర్భంగా వారి స్మరణలో ఈ సంకలనం అంకితమిచ్చారు. ఈ సంకలనం – కూతురు రాంరెడ్డి, సింహప్రసాద్, గన్నవరపు నరసింహమూర్తి, ప్రభాకర్ జైని, చంద్రశేఖర్ ఆజాద్, అంబల్ల జనార్దన్‌లతో పాటు ఇతర సీనియర్ కథా రచయిత్రులు, రచయితల కథలతో అలరారుతోంది. కథల ఎన్నికపై శివరామ ప్రసాద్ తీసుకున్న శ్రద్ధ కనబడుతుంది. కథలన్నీ వర్తమాన సామాజిక పరిస్థితులను, కుటుంబ సంబంధాలను, మానవ సంబంధాలను చిత్రీకరిస్తాయి.

వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా 'వెంకటరాజ్యం' ఎన్నిక

నవ తెలంగాణ - బోనకల్



మండల పరిధిలోని ముష్టికుంట్ల మాజీ సర్పంచ్ బంధం వెంకటరాజ్యం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నికయింది. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈనెల 29 నుంచి 31వ తేదీ వరకు ఖమ్మంలోనే భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగాయి. వెంకటరాజ్యం మండల అధ్యక్షురాలుగా ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు ముష్టికుంట గ్రామ సర్పంచిగా ఐదేళ్లపాటు పనిచేశారు. ఈ సమయంలో ముష్టికుంట గ్రామ అభివద్ధికి విశేషమైన కషి చేశారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకైన పాత్ర నిర్వహిస్తుంది. ప్రధానంగా ఐద్వా ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలోనూ వెంకటరాజ్యం చురుకైన పాత్ర నిర్వహిస్తుంది. మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై జరిగిన పోరాటాలలో వెంకటరాజ్యం కీలకమైన పాత్ర నిర్వహించింది. ఆమె భర్త బంధం శ్రీనివాసరావు కూడా ముష్టికుంట్ల మాజీ ఎంపీటీసీగా మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. వెంకట్రాజ్యం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలుగా ఎన్నిక కావడం పట్ల సిపిఎం మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు ఐద్వా మండల కార్యదర్శి జొన్నలగడ్డ సునీత ఎంపీపీ, ఐద్వా మండల అధ్యక్షురాలు కంకణాల సౌభాగ్యం రావినూతల, పెద్ద బీరవల్లి ఎంపీటీసీలు కందిమల్ల రాధ కర్లకుంట దేవమణి ఐద్వా మండల ఉపాధ్యక్షురాలు గుగులోతు శారద సిపిఎం ముష్టికుంట్ల నాయకులు కొంగర వెంకటనారాయణ, కందికొండ శ్రీనివాసరావు, దొప్ప కొరివి వీరభద్రం, పిల్లలమర్రి వెంకట అప్పారావు, బూర్గుల అపాచారి, షేక్ నజీర్ తదితరులు అభినందనలు తెలిపారు.

వ్యకాస రాష్ట్రకమిటీ సభ్యులుగా జాజిరి

నవతెలంగాణ-సత్తుపల్లి



ఖమ్మం పట్టణంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభలలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోగా సత్తుపల్లికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు జాజిరి శ్రీనివాసరావును వ్యకాస రాష్ట్రకమిటీ సభ్యునిగా 5వ సారి ఎన్నికయ్యారు. ఖమ్మం జిల్లా కొమ్మేపల్లి మండలం అడవిమద్దులపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు వామపక్ష భావజాలానికి ఆకర్షితులై సీపీఐ(ఎం) పార్టీలో చేరి పార్టీ జిల్లా నాయకునిగా, వ్యకాస రాష్ట్ర కమిటీ సభ్యునిగా శ్రామికవర్గాల పక్షాన అనేక పోరాటాలు చేశారు. జాజిరికి రాష్ట్రకమిటీలో చోటు కల్పించడం పట్ల వ్యకాస నాయకులు, సహచర ప్రజాసంఘాల నేతలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాసరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కమిటీలో చోటు కల్పించినందుకు రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజుల్లో కూలీలను ఐక్యం చేసి, సంఘ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ- ఖమ్మం

భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొంటూ.. కొత్త ఉత్సాహంతో ముందుకుసాగాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ ను పోలీస్ కమిషనర్ కట్ చేసి జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్‌ని మర్యాదపూర్వకంగా కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) శభరిష్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ సుభాష్ చంద్ర బోస్ , ఏఆర్ అడిషనల్ కుమారస్వామి , ఏసీపీలు ప్రసన్న కుమార్, అంజనేయులు, బస్వారెడ్డి, వెంకటేష్, రహెమాన్, రవి, వెంకటస్వామి, బాబురావు, ఏవో అస్తరూనీసా బేగం, పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ , ఆర్ఐ లు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్, పాల్గొన్నారు.

అరవింద హైస్కూల్‌లో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ- ఖమ్మం



నగరంలోని శ్రీనగర్ కాలనీలోని అరవింద హైస్కూల్‌లో ఆదివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌస్ పాషా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో అరవింద స్కూల్ కరెస్పాండెంట్ అంజాద్ ఖాన్, ప్రిన్సిపాల్ డైరెక్టర్ గౌస్ పాషా మొహమ్మద్, డీన్ నాగేశ్వరరావు, ఇంచార్జ్ కుమారి, ఉపాధ్యాయులు – సుశీల, షమీమ్, భానుజీ రావు, హఫీజ్, కరుణ, తౌహీద్, గౌసియా, మౌనిక, కావ్య, రమ తదితరులు పాల్గొన్నారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన భట్టి

నవతెలంగాణ-వైరాటౌన్

నూతన సంవత్సరం, వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమల కొండపైన కొలువైవున్న కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని కుటుంబ సమేతంగా ఆదివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర శాసనసభ పక్ష నేత, మధిర శాసన సభ్యులు మల్లు భట్టివిక్రమార్క, వారి సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క, కుమారులు సూర్య విక్రమాధిత్య, సంహేద్ర విక్రమాధిత్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ప్రతి కుటుంబం సుభిక్షంగా ఉండాలని నిండు మనస్సుతో కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోనూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ- సత్తుపల్లి



సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు ఆధ్వర్యంలో భారాస నాయకులు, కౌన్సిలర్లు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేశారు. ఒకరినొకరు పరస్పర కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ భారాస నాయకులు దొడ్డా శంకరరావు, కౌన్సిలర్లు అద్దంకి అనిల్‌కుమార్, దేవరపల్లి ప్రవీణ్‌కుమార్, గుంట్రు రాఘవేంద్ర, నడ్డి ఆనందరరావు, మొహమ్మద్ గఫార్, మల్లూరు అంకమరాజు, నరుకుళ్ల శ్రీనివాసరావు, మేకల నరసింహారావు, మరికంటి శ్రీనివాసరావు, చింతల సత్యనారాయణ పాల్గొన్నారు.

తిరుమలేశుని దర్శించిన సండ్ర దంపతులు

నవతెలంగాణ- సత్తుపల్లి



సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మీ దంపతులు ఆదివారం తిరుమల తిరుమలేశుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మొక్కులను శ్రీనివాసునికి చెల్లించుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేద పండితులు సండ్ర దంపతుల పేరున ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రజలంతా సుఖ, సంతోషాలతో తులతూగాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆ వేంకటేశ్వరుని ఆశీస్సులు ప్రతీ ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించినట్లు ఎమ్మెల్యే సండ్ర తెలిపారు.

అధ్యయన కేంద్రం కృషి విస్తృతం చేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు
- 14వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన వైరా స్టడీ సర్కిల్

నవతెలంగాణ-వైరాటౌన్



జన బాహుళ్యం చైతన్యం కోసం అధ్యయన కేంద్రం కృషి విస్తృతం చేయాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వైరా స్టడీ సర్కిల్ వ్యవస్థాపక సభ్యులు బొంతు రాంబాబు అన్నారు. 2010 జనవరి మొదటి వారంలో ప్రారంభం అయి ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా వైరా స్టడీ సర్కిల్ నిరంతరాయంగా కొనసాగుతూ 13 సంవత్సరాలు పూర్తి చేసుకుని 14వ సంవత్సరంలోకి అడుగు పెట్టిన సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ పాలకవర్గ ఆధిపత్య భావజాలాన్ని ఓడించాలంటే విస్తృత ప్రజా రాశులలో శాస్త్రీయ భావజాలాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందని, అందుకు వైరా స్టడీ సర్కిల్ జనబాహుళ్యం చైతన్యం కోసం విస్తృతమైన కృషి కొనసాగించాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆరోగ్య సమస్యలతో పాటు విద్య, ఉపాధి రంగాల్లో వెనుకబాటు, పేదరికం, అణిచివేతల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు పాలకవర్గం పథకం ప్రకారం ప్రజల్లో చీలికలు తెచ్చేందుకు సనాతన సంప్రదాయం, మతం, కులం, దేవుడు ఆయుధంగా ముందుకు సాగుతున్నాయని, కార్మిక వర్గం, కష్టజీవులు, శ్రమజీవులు పాలకవర్గపు భావజాలానికి గురై వాస్తవ పరిస్థితులకు కారణాలు తెలుసుకోలేని స్థితిలోకి నెట్టబడుతున్నారని, అధ్యయన కేంద్రాల ద్వారా విజ్ఞానం అందించాల్సిన అవసరం గతకాలం కంటే ప్రస్తుత పరిస్థితుల్లో అత్యధిక ఆవశ్యకత ఏర్పడిందన్నారు. గత 13 సంవత్సరాల కాలంలో రెండు సాధారణ ఎన్నికలు, రెండు స్థానిక ఎన్నికలు, కరోనా ఆటంకాలు వచ్చిన ఏ సందర్భంలోనూ స్టడీ సర్కిల్ ఒక్క ఆదివారం కూడా వాయిదా వేయకుండా నిరంతరాయంగా కొనసాగించడం రాష్ట్రంలోని ఆదర్శవంతమైన కృషి అని వైరా స్టడీ సర్కిల్‌కు ఉప అధ్యయన కేంద్రాలు ఏర్పాటు చేసి భవిష్యత్తులో మరింత చైతన్యానికి బాటలు వేయాల్సిన బాధ్యత ఉందని అన్నారు. ప్రజా ఉద్యమాలలో పని చేసేవారు సరైన అవగాహనతో పని చేయడం ద్వారా మెరుగైన ఫలితాలు రాబట్టే అవకాశం ఉందని అందుకు అధ్యయన కేంద్రం దోహద పడుతుందని, వ్యక్తిగత అధ్యయనంతో పాటు సమిష్టి అధ్యయనం ద్వారా మరింత నైపుణ్యం సాధించే అవకాశం ఉంటుందన్నారు. వైరా స్టడీ సర్కిల్ కన్వీనర్ బోడపట్ల రవీంద్ర్ మాట్లాడుతూ వైరా స్టడీ సర్కిల్లో అనేక ప్రపంచ ఉద్యమ చరిత్రలు, ఆర్థిక సామాజిక అంశాలతో పాటు సాంస్కతిక, రాజకీయాంశాలపై విస్తృత చర్చ జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, వైరా మండల కార్యదర్శి తోట నాగేశ్వరరావు, బొంతు సమత, పారుపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఇక నుంచి పల్లెపల్లెకు వస్తా

- అందరితో కలిసి ఉంటా
- కెసిఆర్‌ను, నన్నూ ఆదరించకపోతే మహా పాతకం
- ఎమ్మెల్యే రాములు నాయక్

నవతెలంగాణ- వైరా



వైరా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణుల సమక్షంలో శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ నిర్వహించారు. ముందుగా నూతన సంవత్సర కేక్ కట్ చేసి ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు దార్ల శేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ గడిచిన కాలమంతా మనలో ఎన్ని భేదాభిప్రాయాలు ఉన్నా మరచిపోయి నూతన సంవత్సరంలో నూతన ఉత్తేజంతో ముందుకు సాగుదాం అన్నారు. ఇకనుంచి పల్లె పల్లెకు వస్తానని ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కాకుండా ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటిని కూడా చేపడతానని అన్నారు. ఈ నియోజకవర్గ అభివృద్ధికి నా వంతు నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో ఉంచుతానని అన్నారు. ప్రతి ఒక్కరు మరలా సీఎం కెసిఆర్‌నూ నన్ను ఆశీర్వదించాలని లేకపోతే మహా పాతకం అవుతుందని అన్నారు. తరువాత ఎనగంటి కృష్ణ ఆర్థిక సహాయంతో అందజేసిన దుప్పట్లను వృద్ధులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, ఎంపీపీ వేల్పుల పావని, జడ్‌పిటిసి నంబూరి కనకదుర్గ, వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరు శ్రీనివాసరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, వైరా మార్కెట్ చైర్మన్ బీడీ కే రత్నం, పోట్ల కవిత, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు షేక్ లాల్ మొహమ్మద్, వైరా రూరల్ మరియు పట్టణ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, కొణిజర్ల మండల అధ్యక్షులు వై చిరంజీవి, జిల్లా దిశ కమిటీ సభ్యులు కట్టా కృష్ణారావు, జిల్లా నాయకులు వసుపులేటి మోహన్‌రావు, సుడా డైరెక్టర్ బండారు కృష్ణ, వైరా పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ మోటపోతుల సురేష్, కౌన్సిలర్స్ లక్ష్మీబాయి, డాక్టర్ కోటయ్య, ఎనగంటి కృష్ణ, మోరంపూడి బాబు, సర్పంచులు మల్లికార్జున్ రావు, పరికపల్లి శ్రీనివాసరావు, విజయలక్ష్మి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు

ఒక్క రోజే రూ.5లక్షల ఆదాయం

నవతెలంగాణ - ఎర్రుపాలెం



తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధి గాంచిన స్వయం భుజమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. నూతన సంవత్సరం సందర్భంగా ఈ ఒక్క రోజే ప్రత్యేక పూజలు, వాహన పూజలు, లడ్డు ప్రసాదం తదితర కార్యక్రమాల ద్వారా ఐదు లక్షల రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారి జగన్మోహన్‌రావు తెలిపారు. సుమారు 25 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. ఆలయంలో ఉదయం నుండే ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాత వేజెండ్ల సాయికుమార్ నవీన్‌ల సహకారంతో ముద్రించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ 2023 క్యాలెండర్‌లను ఆదివారం ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్ రావు, స్థానిక ఎస్సై సురేష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు, గ్రామ పంచాయతీ సర్పంచ్ స్వప్న, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్శర్మ, ఉప ప్రధానార్చకులు ఉప్పల విజయదేవ శర్మ,క్యాలెండర్ ప్రింటింగ్ దాత వేజెండ్ల సాయికుమార్ భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ఖ మ్మం పట్టణ కేఎస్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు, నిర్మల దంపతుల వితరణతో తూర్పు ద్వారం వద్ద పులిహోర ప్రసాదము, రవ్వ కేసరి ప్రసాదములను అందించారు. ఈసందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, అవాంఛనీయసంఘటనలు జరగకుండా 40 మంది పోలీసు సిబ్బందితో ఎర్రుపాలెం ఎస్సై యం.సురేష్ బందోబస్తు నిర్వహించారు. 200 మంది సత్య సాయి సేవా సమితి సభ్యులు భక్తులకు వివిధ సేవలు అందించారు. ఆలయ సిబ్బంది అర్చక బృందం భక్తులు పాల్గొన్నారు.

పేదలకు వైద్య సేవలందించడమే బత్తినేని ట్రస్ట్ ధ్యేయం

నవ తెలంగాణ - బోనకల్



పేద ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడమే బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ ధ్యేయమని బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, నారాయణపురం పిఎసిఎస్ చైర్మన్ బత్తినేని నాగప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలోని బత్తినేని ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం మేఘశ్రీ హాస్పిటల్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే ప్రత్యేక బిపి, షుగర్ క్యాంపు ఆదివారం విజయవంతంగా నిర్వహించారు. పేషంట్లతో మాట్లాడి వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు, మధ్యతరగతి వారికి మెరుగైన వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు. బిపి, షుగర్ పేషంట్లకు మెరుగైనవైద్యసేవలు అందించాలనే ఉద్దేశ్యంతో మండల కేంద్రంలో బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును రూపొందించామని తెలిపారు. మున్ముందు మండలంలోని అన్ని గ్రామాల్లో ట్రస్ట్ సేవలు అందించనున్నారని తెలిపారు. ట్రస్ట్ ద్వారా అందించే వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో మేఘశ్రీ హాస్పిటల్ వైద్యులు టి పవనకుమార్, టి ప్రమోద కుమార్, వి సాంబశివరావులు పేషంట్లకు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఎం నాయకులు షేక్ వజీర్, క్యాంపు నిర్వాహకులు ఆకెన పవన్, సాధనపల్లి అమర్ నాథ్, కుప్పల నిఖిల్, సిబ్బంది యంగల గిరి, నాగజ్యోతి, గోపి తదితరులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-ముదిగొండ

మండల పరిధిలో మాదాపురం గ్రామానికి చెందిన తుపాకుల తిరుపమ్మ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు మేరకు మంజూరైన రూ.21,500 విలువైన చెక్కును ముదిగొండ మచ్చా వీరయ్య భవనములో సిపిఐ (ఎం) జిల్లా నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం ఆదివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. వారి వెంట వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వేల్పుల భద్రయ్య ఉన్నారు.

కలెక్టర్‌ని కలిసిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-కొణిజర్ల

నూతన సంవత్సర సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌ని మండల పరిధిలోని పెద్దగోపతి ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి మెమెంటో అందజేసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దగోపతి ప్రధానోపాధ్యాయుడు రాయల శ్రీనివాసరావు, దొడ్డా వెంకటేశ్వరరావు, షేక్ రంజాన్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కి శుభాకాంక్షాలు తెలిపిన యూటిఎఫ్ నాయకులు

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఖమ్మం కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు జిల్లా, రాష్ట్ర నాయకులు పారుపల్లి నాగేశ్వరరావు, షేక్ రంజాన్, బుర్రి వెంకన్న, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

దొండపాటి పూర్ణయ్య దంపతుల అన్నదానం

నవతెలంగాణ - ఎర్రుపాలెం

మధిర మండలం ఖమ్మంపాడు గ్రామానికి చెందిన దొండపాటి పూర్ణయ్య, ప్రభావతి దంపతుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చిన భక్తులకు ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్న దాన కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ప్రారంభించారు. ఈ సందర్భంగా రామనాథం మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి జనవరి ఒకటి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తుల అందరికీ పూర్ణయ్య దంపతులు అన్నదానం చేయటం ఎంతో సంతోషమని అన్నారు. వెంకటేశ్వర స్వామి వారిపై ఉన్న భక్తితో ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేయడం శుభ పరిమాణం అని అన్నారు. స్వామివారి సేవలో మంచి కార్య క్రమాలు నిర్వహిస్తున్న పూర్ణయ్య దంపతులకు మంచి జరగాలని కోరారు.

రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ క్యాలెండర్

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం పట్టణ రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టియు) బల్లెపల్లి అడ్డాలో 2023 క్యాలెండర్ ఖమ్మం ఏఎల్ ఓ శాస్త్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాస్త్రి, ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు తమ హక్కుల రక్షణ కొరకు ఐక్యంగా ఉండాలని, అదేవిధంగా ప్రతి నిర్మాణ రంగ కార్మికుడు భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో చేరి బెన్ఫిట్స్‌ను అందే విధంగా ప్రభుత్వాలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు పటేల్, తెలంగాణ ప్రగతిశీల భవన నిర్మాణ ఇతర కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షులు పేరబోయిన ఎంకన్న, పి వై ఎల్ రాష్ట్ర నాయకులు జక్కుల భరత్, ఇమిడి వెంకటేశ్వర్లు, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, రాజా, దాసు, మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే అక్రమంగా ఇసుక తరలింపు

ఆంధ్ర నుండి తెలంగాణలోకి లారీలతో అక్రమ రవాణా

నవతెలంగాణ- బోనకల్



అడ్డదారిలో అక్రమార్జనకు అలవాటు పడ్డారు కొందరు ఇసు"కాసు"రులు. ఇందుకు వారు ఎంచుకున్న మార్గం ఇసుకను రాష్ట్రం దాటించి సులువుగా కాసులు సంపాదించడం. అక్రమ మార్గంలో ఇసుకను రవాణా చేసేందుకు రాత్రి సమయాలను రాజమార్గంగా చేసుకొని ఆంధ్ర ప్రాంతం నుండి లారీల ద్వారా ఇసుకను తెలంగాణలోని ఖమ్మం, వైరా తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఆంధ్ర బోర్డర్ బోనకల్ మండల కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ లోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల మున్నేరు నుండి మండల కేంద్రమైన బోనకల్ మీదుగా నిబంధనలకు విరుద్ధంగా తెలంగాణలోకి లారీల ద్వారా ఇసుకను అక్రమంగా తరలిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతూ రోజువారి లక్షలు గడిస్తున్నారని మండలంలోని కొందరు చర్చించుకుంటున్నారు. ఈ క్రమంలో భాగంగా గత కొద్ది రోజులుగా ఆంధ్ర నుండి ప్రతిరోజు రాత్రి సమయాలలో 20 నుండి 30 లారీలతో ఇసుకను తెలంగాణ ప్రాంతంలో వారనుకున్న గమ్యస్థానాలకు చేరుస్తున్నారు. ఒక్కొక్క రోజు 40 నుంచి 50 లారీలు కూడా వెళ్తున్నాయి. ఇది ఇలా ఉండగా బోనకల్ మండల కేంద్రం సమీపంలో గల ఓ లారీ కాంటా వద్దకు వెళ్లి ఇసుక లారీలు బరువు వేసుకొని మరీ వెళ్ళటం కొసమెరుపు. అసలే అక్రమ వ్యాపారం అందులోనూ లారీల సామర్థ్యానికి మించి ఇసుక లోడ్ చేస్తూ తెలంగాణ రహదారుల మీదుగా యదేచ్ఛగా రవాణా కొనసాగిస్తున్నారు. సామర్థ్యానికి మించిన ఈ ఇసుక లోడు లారీలు అర్ధరాత్రి తమ గమ్యస్థానాలకు చేరే క్రమంలో అత్యంత వేగంగా వెళుతున్నాయి. తద్వారా రోడ్లు దెబ్బతిని పెద్దపెద్ద గుంతలు ఏర్పడుతున్నాయి. మితిమీరిన వేగం కారణంగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. అయినప్పటికీ అక్రమార్కులు నిబంధనలకు మంగళం పాడి ధనార్జనే ధ్యేయంగా తమ పనిని గుట్టుచప్పుడు కాకుండా పూర్తి చేస్తున్నారు. ఇసుక లారీలు వచ్చేముందు ఇసుకాసుర్లు కొన్ని నెంబర్లు గల కార్లను మరికొన్ని నంబర్లు లేని కారులను వేసుకొని మరీ రావడం అనుమానం ఉన్న వ్యక్తుల వద్దకు వెళ్లి ఏమీ తెలియనట్లు వ్యవహరించడం ఒక పరిపాటిగా మారింది. పోలీసులు చెక్ పోస్టుల వద్ద గస్తీ తిరుగుతున్నప్పటికీ వారు కళ్ళు కప్పి మరీ ఇసుక లారీలు అతివేగంగా వెళుతున్నాయి. పోలీసుల ఉన్నంత సేపు ఇసుక లారీలు అటువైపు వెళ్ళటం లేదు. పోలీసులు వెళ్లిపోగానే సినిమా పక్కిలో వరుసగా అతివేగంగా లారీలు వరుస క్రమంలో వెళ్లిపోతున్నాయి. మధిర టౌన్ ఎస్ఐ సోమ సతీష్ కుమార్ శుక్రవారం అర్ధరాత్రి వరకు నిఘా వేసి ఉన్నారు. ఆయన ఉన్నంతసేపు ఒక్క లారీ కూడా రాలేదు. ఆయన వెళ్లిపోయిన తర్వాత శనివారం ఉదయం ఐదు గంటల నుంచి మరల యథావిధిగా లారీల రాకపోకలు సాగాయి. పోలీసులు ఉన్నంతసేపు అక్రమ ఇసుక లారీల రాకపోకలను ఇసుకాసుర్లు నిలిపివేస్తున్నారు. వారు వెళ్లిపోయిన తర్వాత యథావిధిగా తమ దందాను ఇసుకాసురులు కొనసాగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ఇసుకాసురులు పగలు మొత్త నెంబర్లు లేని కార్లలో మండల కేంద్రంలో రెక్కీ నిర్వహిస్తూ హల్ చల్ చేస్తున్నారు. ఒక్కొక్క కారులో ముగ్గురు నుంచి ఐదుగురు వ్యక్తులు రెక్కీ నిర్వహిస్తున్నారు. ఈ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేది ఎవరని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

గమ్యస్థానాలకు చేర్చడం కోసం సినీ ఫక్కీలో రెక్కీ

అక్రమ వ్యాపారం కాబట్టి ఇసుక తరలిస్తున్న లారీలు పట్టుబడకుండా ఇసుకాసురులు పకడ్బందీగా రెక్కీలు నిర్వహిస్తున్నారు. ఇసుక రవాణా జరిగే మార్గంలో కొందరు ఇసుక ముఠా సభ్యులు కార్లలో వచ్చి ముందుగా రెక్కీ నిర్వహిస్తూ డ్రైవర్లకు సంకేతాలు ఇస్తుంటారు. ఆ మార్గంలో సంబంధిత అధికారులు ఎవరూ తనిఖీ చేయడం లేదని నిర్ధారించుకున్న తర్వాత ఇసుక లారీలు గమ్యం స్థానం వైపు జెట్ స్పీడ్‌తో పరిగెడుతున్నాయి. సంబంధిత అధికారులు ఈ మార్గంలో నిరంతర తనిఖీలు చేపడితే అక్రమ మార్గంలో చేస్తున్న అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేసే అవకాశముంది.

ప్రజలతోనే ఉంటా : మాజీ ఎంఎల్ఏ

నవతెలంగాణ-కారేపల్లి

ఆదర్శంగా ఉండాలని రాజకీయాల్లోకి వచ్చా, ప్రజలతోనే ఉంటా... ప్రజల కోసమే చస్తానంటూ వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ వ్యాఖ్యానించారు. కారేపల్లిలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ క్యాంపు కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే వర్గీయులు కారేపల్లి పెద్ద ఎత్తునర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సెంటర్ నుండి ర్యాలీ బస్టాండ్ సెంటర్‌కు చేరుకుంది. మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ తెలంగాణతల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నూతన సంవత్సర కేక్ ను కట్ చేశారు. అనంతరం ర్యాలీ క్యాంపు కార్యాలయం చేరుకుంది. ఈసందర్భంగా జరిగిన సభలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమపథకాల వైపు దేశం చూస్తుందన్నారు. ముందు చూపు ఉన్న నేత కేసీఆర్ అని, ఉద్యమ సమయంలో దుమ్మెత్తి పోసినట్లే, బీఆర్ఎస్ పెట్టగానే విమర్శలు చేస్తున్నారన్నారు. దేశానికి కేసీఆర్ ప్రధాని అయితే ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పని చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, రైతు బంధు జిల్లా సభ్యులు ఉన్నం వీరేందర్, రైతుబంధు మాజీ కన్వీనర్ హన్మకొండ రమేష్, ఎంపీటీసీ జడల వసంత, ఉపసర్పంచ్ మండెపూడి కోశ్వరరావు, మూతి కోటేశ్వరరావు, బుడిగ ప్రభాకర్, నాయకులు భూక్యా చందు, అప్పారావు, సోమందుల నాగరాజు, జుంకీలాల్, ఉద్యకారుడు జడల వెంకటేశ్వర్లు, నాయకులు అజ్మీర నరేన్, ఎస్.కె.గౌసుద్దీన్, పాలిక సారయ్య, బోడ రవి, జర్పుల రమేష్, బర్మావత్ కోటి, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



కందాళ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-కూసుమంచి

మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలసి ఆదివారం 2023 నూతన సంవత్సరం సందర్భంగా పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం మీకు సకల శుభాలను కలిగించాలని, సంపూర్ణ ఆయు ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - బోనకల్

మండల పరిధిలోనే రాయన్నపేట గ్రామానికి చెందిన ఎంబీబీఎస్ చదువుతున్న పేద విద్యార్థిని తోటపల్లి రమ్యకు అదే గ్రామానికి చెందిన ఎన్నారై లేళ్ళ, కార్తీక్ ఆర్థిక సహాయం ప్రకటించారు. రాయన్నపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు మేనల్లుడు లేళ్ళ, కార్తీక్ ఇదే గ్రామానికి చెందిన తోటపల్లి తిరుపతిరావు రాణి దంపతుల కుమార్తె తోటపల్లి రమ్య మహబూబ్ నగర్ ప్రభుత్వ వైద్య కళాశాల యందు ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదువుతున్నది. రమ్య అత్యంత పేద విద్యార్థిని కావడంతో స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న కార్తీక్ మొదటి సంవత్సరం బుక్స్‌కు అయ్యే ఖర్చును కార్తీక్, నిఖిత దంపతులు రామకోటేశ్వరరావు ద్వారా రమ్యకు ఆదివారం ఆర్థిక సహాయం అందించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

నవతెలంగాణ-చింతకాని

మండల పరిధిలోని రామకృష్ణాపురం సమీపంలో ఆదివారం చోటు చేసుకున్న రోడ్డు ప్రమాదంలో సీతంపేట గ్రామానికి చెందిన గోపికి తీవ్ర గాయాలయ్యాయి. గోపి ఖమ్మం వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తూ ఆగి ఉన్న కారును ఢీ కొట్టినట్లు పోలీసులు తెలిపారు. దీంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం గోపిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రైలు ఢీకొని కీమెన్ దుర్మరణం

నవతెలంగాణ-చింతకాని

ప్రమాదవశాత్తు రైలు ఢీకొని కీమెన్ మాలోతు రాజేందర్(34) దుర్మరణం చెందిన సంఘటన చింతకాని మండలం పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పందిళ్ళపల్లి సెక్టార్లో కీమెన్ వీధుల్లో భాగంగా రాజేందర్ రైలు పట్టాలు తనిఖీ చేస్తున్నారు. ఉదయం సమయంలో పొగ మంచు తీవ్రంగా ఉండడంతో ప్రమాదం జరిగిన చోట మూలమలుపు ఉండడంతో వేగంగా వస్తున్న రైలును గమనించలేదు. పొగ మంచు వల్ల రైలు కనిపించకపోవడంతో విజయవాడ నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న శాతవాహన ఎక్స్ ప్రెస్ అతన్ని ఢీకొంది. ఈ సంఘటనలో రాజేందర్ శరీరం ఛిద్రమైంది. సంఘటన స్థలాన్ని రైల్వే పోలీసుల సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడిది కామేపల్లి మండలం బర్లగూడెం మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. రైల్వే ఎస్సై భాస్కరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వకృత్వ పోటీలు

నవతెలంగాణ-ముదిగొండ

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఈనెల6న జిల్లాస్థాయి వకృత్వ పోటీలు నిర్వహిస్తున్నామని నెహ్రూ యువ కేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ చింతల అన్వేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వకత్వ పోటీలో పాల్గొనే యువతీ యువకులు 15 సంవత్సరాల నుండి 29 సంవత్సరాలు లోపు ఉండి ఆసక్తి గలవారు ఈనెల3న ఆన్లైన్లో కాని, జిల్లా నెహ్రూ యువకేంద్రంలో పేరు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లాలో గెలిచిన విజేతలను రాష్ట్ర, దేశస్థాయిలో నిర్వహించే పోటీలలో పాల్గొని గెలిస్తే, పార్లమెంట్లో ప్రధానమంత్రి మోడీని కలిసేందుకు యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశించిందని, ఈఅవకాశాన్ని జిల్లా యువత, యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.



టీడీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ- ఖమ్మం

తెలుగుదేశం పార్టీ ఖమ్మం జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర సందర్భంగా కూరపాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ సర్కిల్లోని నందమూరి తారక రామారావు విగ్రహానికి, కార్యాలయంలోని విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం నూతన సంవత్సర కేక్ కటింగ్ చేసి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలన్నారు. అనంతరం రామాలయంలో చంద్రబాబు నాయుడు దంపతుల పేరున , కాసాని జ్ఞానేశ్వర్ దంపతుల పేరుపై పూజలు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కనగాల సాంబశివరావు, రాష్ట్ర కార్యదర్శులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్, నాగండ్ల మురళి, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, నగర అధ్యక్షులు వడ్డెం విజయ్, మహిళా కార్యదర్శి మందపల్లి రజిని, నగర ప్రధాన కార్యదర్శులు ప్యారిస్ వెంకన్న, గుండెపిన్ని నాగేశ్వరరావు, లేళ్ల లక్ష్మణ్, మంకేన శ్రీనివాస్, ఆత్మూరి నరేష్ బుడిగే శీను, కటిక నారాయణ, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

కారేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ పూర్వ వైభవం రానుందని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కనగాల సాంబశివరావు అన్నారు. ఆదివారం కారేపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకు ముందు టిడిపి ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. టీడీపీ జిల్లా నాయకులు మండేపూడి శ్రీనివాసరావు, తాళ్లూరి అప్పారావు, ధూళిపాళ్ల భాస్కరరావు, పోలూరి రామారావు, ఎండి యాకూబ్, వేములూరి కోటాచారి, కంచి రమేష్, చిన్ని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగం సమాజానికి సేవలాంటిదే

సత్తుపల్లి : బాధ్యతతో ఉద్యోగాన్ని సక్రమంగా నిర్వర్తించడం సమాజానికి సేవ చేయడం లాంటిదేనని తెలంగాణ తపాలశాఖ విశ్రాంత డైరెక్టర్ సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సత్తుపల్లి పోస్ట్‌మాస్టర్ కె.మహేశ్వరరావు పదవీవిరమణ అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్ ప్రసాదరావు, ఆంధ్రప్రదేశ్ సాగునీటి సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల గోపాలకృష్ణ, తపాల ఉద్యోగుల సంఘం జీడీసీ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ, సాంబశివరావు, జీవీ రమణ, బాలనాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఖమ్మం బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఆదివారం నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కేక్‌కట్ చేశారు.

ఎవరి విందు పసందు..?

పార్టీ మార్పు విషయంలో శ్రీనివాసరెడ్డి ఒకింత స్పష్టత

అంచనాకు మించి తరలివచ్చిన మాజీ ఎంపీ అభిమానులు

తుమ్మల శిబిరంలో కొనసాగుతున్న అయోమయం

ఆత్మీయ సమ్మేళనంలో ఎటూ తేల్చని మాజీ మంత్రి

ఆశించిన స్థాయిలో రాని జనం... పాలేరు నుంచి తక్కువే..!



ముఖ్య అనుచరులతో కలిసి కేక్ కట్ చేస్తున్న పొంగులేటి



నాయకులతో కలిసి కేక్ కట్ చేస్తున్న తుమ్మల

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

మునుపెన్నడూ లేని విధంగా నూతన సంవత్సరం సందర్భంగా జిల్లాకు చెందిన ఇద్దరు ప్రముఖ నేతలు న్యూ ట్రెండ్‌కు తెరదీశారు. ఆంగ్ల సంవత్సరం జనవరి 1వ తేదీన ఆత్మీయ సమ్మేళనం పేరుతో అభిమానులను తమ వద్దకు రప్పించుకున్నారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ ఆత్మీయులు, అనుచరులు, అభిమానుల మధ్య జరుపుకున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే...ఇదీ ఆత్మీయ సమ్మేళనం అనేకంటే బలపరీక్షగా పలువురు విశ్లేషిస్తున్నారు. డోలాయమానంలో ఉన్న ఈ ఇద్దరు మాజీల భవితవ్యంపై అనుచరుల్లోనూ అయోమయం నెలకొన్న నేపథ్యంలో ఆదివారం నాటి సమ్మేళనంలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మేటి అనిపించుకోగా...మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాత్రం స్పష్టతనివ్వడంలో తడబడ్డారని విమర్శకుల మాట.

ఆశించిన దానికంటే అరకొరగానే..!

ఆత్మీయ సమ్మేళనం పేరుతో ఇద్దరు బీఆర్ఎస్ నేతలు చేపట్టిన బలపరీక్షలో తుమ్మల కన్నా పొంగులేటి ముందు నిలిచారనే టాక్ నడుస్తోంది. సాధారణంగా మాజీ మంత్రి ఎప్పుడూ కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయంగా కలిసింది లేదనే వ్యాఖ్యలు వినిపిస్తుంటాయి. గతంలో కొన్ని సందర్భాల్లో ఇటువంటి సమ్మేళనాలు జరిగినా తుమ్మల అనుచరులే వాటికయ్యే ఖర్చు భరిస్తుంటారని చెబుతుంటారు. ఈసారి కూడా అలాంటి టాక్ ఉన్నా గృహప్రవేశం, న్యూఇయర్ పేరుతో నిర్వహించిన ఈ సమ్మేళనానికి సుమారు 50వేల మంది కార్యకర్తలను తరలించాలని మాజీ మంత్రి అనుచరులు లక్ష్యంగా పెట్టుకున్నారు. లక్ష్యం 50వేలైనా కనీసంగా 25 వేలమంది గ్యారెంటీ అని భావించారు. ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. సుమారు 10 నుంచి 12వేల మంది వచ్చారని, చేసిన వంటలు మిగలడంతో ఖమ్మంలోని అనాథల ఆశ్రమానికి పంపించారని సమాచారం. హాజరైన వారిలోనూ అత్యధికులు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వేర్వేరు నియోజకవర్గాల నుంచే వచ్చారని, తుమ్మల ప్రాతినిధ్యం వహించాలని భావిస్తున్న పాలేరు నియోజకవర్గం నుంచి మాత్రం చాలా తక్కువ సంఖ్యలో కార్యకర్తలు వచ్చారని వినికిడి. దీనివల్ల మాజీ మంత్రి ఉద్దేశం నెరవేరకపోగా కొత్త సంవత్సరం తొలిరోజే ఆయనతో పాటు అనుచరుల్లో నైరాశ్యం అలుముకుందనే చర్చ జరుగుతోంది. అయితే గతం కంటే భిన్నంగా కార్యకర్తలతో ఒకింత చనువుగా తుమ్మల వ్యవహరించారని అంటున్నారు. కానీ ఆయన ప్రత్యర్థులు మాత్రం 'కడుపున లేనిది కౌగిలించుకంటే వస్తుందా?' అని విమర్శిస్తున్నారు. ఇక ఆయన బహిరంగ వేదికపై నుంచి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడలేదు. విలేకరుల సమావేశంలోనూ తన హయాంలోని 40 ఏళ్ల గొప్పతనం, అభివృద్ధి అంశాలకే పరిమితమవడం అభిమానులను మరింత అయోమయంలోకి నెట్టింది.

పొంగులేటి శిబిరానికి అంచనాకు మించి...

మరోవైపు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శిబిరంలో జోష్ నెలకొంది. ఆత్మీయ సమ్మేళనానికి ఎవరికి వారు సొంత ఖర్చులతో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చినట్లు తెలుస్తోంది. ఈమేరకు పదివేల మంది వరకూ వస్తారని పొంగులేటి అనుయాయులు భావించారు. కానీ అంచనాకు మించి 20వేలకు పైగా జనం రావడం...ఉదయం నుంచి రాత్రి 9 గంటల వరకు అభిమానులు ఆయన్ను వచ్చి కలవడం...శుభాకాంక్షలు చెబుతుండటంతో మాజీ ఎంపీ శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబికుతోంది. మరోవైపు బహిరంగ వేదికపై ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశమయ్యాయి.

'ఈనాడు మనం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నాం...ఈ పార్టీలో మనకు జరిగిన గౌరవం ఏంటీ? భవిష్యత్తులో జరగబోవు గౌరవం ఏంటీ? అనేది మనం ఒక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఒక్కటైతే కచ్చి తంగా చెబుతున్నాను...ఈ వేదిక మీద ఉన్న వివిధ నియో జకవర్గాల ముఖ్యనేతలందరూ రాబోయే ఎన్నికల్లో కచ్చితం గా పోటీ చేసి తీరుతారు. ప్రజల ప్రేమాభిమానాలు పొందిన...పొందుతూ ఉన్న ప్రతి నాయకుడు ప్రజాప్రతినిధి కావాల్సిన ఆవశ్యకత ఉంది.

అలా అయినప్పుడే ప్రజలకు మంచి జరుగుతుంది...ఇది రాజకీయ వేదిక కాదు... సమయం సందర్భం వచ్చినప్పుడు అన్ని విషయాలు మీతో చర్చిస్తా..! మీ దీవెనలతో మీరు కోరుకునేది తప్పకుండా చేసి చూపిస్తా..' అంటూ న్యూ ఇయర్ రోజున శ్రేణుల్లో నూతనోత్తేజం నింపుతూ మాట్లాడకొచ్చారు. దీనిబట్టి పొంగులేటి పార్టీ మారడం తథ్యమనే చర్చ మొదలైంది.

ఎందుకంటే వేదిక మీదున్న నాయకుల్లో పాయం వెంకటేశ్వర్లు, మట్టా దయానంద్, జారే ఆదినారాయణ, పిడమర్తి రవి, బొమ్మెర రామ్మూర్తి, మువ్వా విజయ్‌బాబు, కోరం కనకయ్య, తెల్లం వెంకట్రావ్ తదితరులు వివిధ నియోజకవర్గాల నుంచి టికెట్లు ఆశిస్తున్నారు. అయితే వీరిలో కొందరికైనా టిక్కెట్లు ఇప్పించాలంటే బీఆర్ఎస్‌ను వీడితే తప్ప సాధ్యం కాకపోవచ్చనే చర్చ నడుస్తోంది. పొంగులేటి మాటలను బట్టి బీఆర్ఎస్ వీడుతారనే స్పష్టత వచ్చినా ఆయన ఏ పార్టీలో చేరుతారనేది మాత్రం ప్రస్తుతానికి సందిగ్ధంగానే ఉందని...ఆయన అనచరులు చర్చించుకుంటున్నారు. బీజేపీలో చేరుతారనే విస్తృత ప్రచారం సాగుతున్నా...భవిష్యత్ పరిణామాలను బట్టే నిర్ణయం ఉంటుందనే వాదన లేకపోలేదు.

జర్నలిస్టుల సమస్యలపై తీర్మానం చేసినందుకు ధన్యవాదాలు : టియూడబ్ల్యూజే (ఐజేయూ)

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలో మూడు రోజులపాటు జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మూడవ రాష్ట్ర మహాసభల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని తీర్మానం చేసినందుకు ఆ సంఘానికి, సంఘ నాయకులకు టియూడబ్ల్యూజే (ఐజేయూ) తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె .రాంనారాయణ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు , ఏనుగు వెంకటేశ్వరరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర టీయూడబ్ల్యూజే అధ్యక్షులు మైసా పాపారావు ,కార్యదర్శి శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో తెలిపారు జర్నలిస్టుల సమస్యల పరిస్కారం కోసం గత 8 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో కొట్లాడుతున్నామని అయనప్పటికీ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వాగ్దానాలు అమలు చేయకపోవడంపై ప్రభుత్వంకు తమ గోడు వినిపించేందుకు చేసిన ప్రయత్నాలకు స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు . జర్నలిస్టులకు ఇల్లు ,ఇళ్ల స్థలాలు కావాలని అనేక సంవత్సరాలుగా అనేక ఉద్యమాలు చేశామని ఆయనప్పటికీ వాటిని పెడచెవినపెట్టిన ప్రభుత్వం జర్నలిస్టుల కోరికలు తీర్చకపోవడం బాధాకరమని అన్నారు .జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ,అక్రిడేషన్లు ఇచ్చి ముఖ్యమంత్రి తమ సమస్యల పరిష్కరానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



'నవతెలంగాణ' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

'నవతెలంగాణ' దినపత్రిక 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదివారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. క్యాలెండర్ ఎంతో ఆకర్షనీయంగా ఉందని ప్రశంసించారు. నూతన సంవత్సరం సందర్భంగా 'నవతెలంగాణ' పాఠకులతో పాటు ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఆకట్టుకునేలా క్యాలెండర్‌ను రూపొందించిన 'నవతెలంగాణ' సిబ్బంది, యాజ మాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రీజియన్ మేనేజర్ ఎస్డీ జావీద్, ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సిబ్బంది శివారెడ్డి, ఇ.వెంకటేశ్వర్లు, టీఎన్జీవోస్ నేతలు అఫ్జల్‌హసన్, సాగర్ పాల్గొన్నారు.

17, 27 డివిజన్లలో వాడవాడ పువ్వాడ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్

స్థానిక సమస్యల తక్షణ పరిష్కారం ముఖ్య ఉద్దేశ్యంతో రూపొందించిన వాడ వాడ పువ్వాడ కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం ప్రారంభించారు. ఖమ్మం నగరం 17, 27వ డివిజన్ శ్రీనివాస్ నగర్ లో మంత్రి నేరుగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ జన సందోహం మధ్య ప్రారంభమైన వాడ వాడ పువ్వాడ కార్యక్రమంకు స్థానిక మహిళలు పూలు, హారతులతో స్వాగతం పలికారు. వాడ వాడ పువ్వాడ కార్యక్రమం ప్రజలలో నుండి వచ్చిన నినాదమని, అదే పేరుతో ప్రజల వద్దకు వెళ్లాలని నిర్ణయించామని మంత్రి అన్నారు. ప్రతి గడపను తట్టి వారి సమస్యలు తెలుసుకుని అక్కడే పరిష్కరించాలని తలంచామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేదా అని స్వయంగా పర్యవేక్షించే అవకాశం కలిగిందన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా ఖమ్మం నియోజకవర్గంలోనే 2 వేల డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తిచేసి, లబ్దిదారులకు అన్నజేసినట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, అర్బన్ తహసీల్దార్ శైలజ, కార్పొరేటర్లు, సుడా డైరెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



స్నేహ స్ఫూర్తి ఆధ్వర్యంలో వృద్ధులకు రగ్గులు పంపిణీ

నవతెలంగాణ-పెనుబల్లి

పెనుబల్లి స్నేహ స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెనుబల్లి, వేంసూరు మండలాల్లో వృద్ధులకు ఆదివారం రగ్గులను అందజేశారు. స్నేహస్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ బెల్లంకొండ శ్రీనివాసరావు, సభ్యుడు తోటకూర నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో 40 మంది వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశారు. పెనుబల్లి మండల పరిధిలోని సూరయ్య బంజర్, అగ్రహారం గ్రామాలతో పాటు వేంసూరు మండలం అమ్మపాలెం గ్రామాల్లోని వృద్ధులకు రగ్గులను అంద జేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్లు వేముల రవికుమార్, శ్రీనివాసరావు, గ్రామస్తులు మల్లంపాటి వేణు, చిలుకూరి శ్రీను, నంగురు వెంకటేశ్వరరావు, జోసఫ్ పాల్గొన్నారు.

ఐద్వా గ్రీటింగ్ కార్డుల పంపిణీ

నవతెలంగాణ-కారేపల్లి

నూతన సంవత్సరాన్ని పురష్కరించుకోని కారేపల్లి మండలంలో ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం గ్రీటింగ్ కార్డుల పంపిణీని చేపట్టారు. మాణిక్యారంలో ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి హింసను ఎదిరిద్దాం.. అవరాధాలను అధికమిద్దాం... సస సమాజాన్ని నిర్మిద్దా మేన నినాదాలతో ముద్రించిన గ్రీటింగ్ కార్డులను అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-కల్లూరు

ఎన్ఎస్‌పీ క్రాస్‌రోడ్‌లో గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఎస్సై కొండల్‌రావు తెలిపిన వివరాలు ప్రకారం ఎన్టీఆర్ జిల్లా తిరువూరు మండలం రాజుపేట గ్రామానికి చెందిన షేక్ ఇమ్రాన్ (24) ద్విచక్ర వాహనంపై ఖమ్మం నుండి తిరువూరు వెళుతుండగా ఎన్ఎస్పి క్రాస్ రోడ్ వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొని శనివారం అర్ధరాత్రి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, నెలల పాప ఉంది.

ఆడవారిపై దాడులు లేని సంవత్సరంగా ఉండాలి : ఐద్వా

నవతెలంగాణ- సత్తుపల్లి రూరల్



ఆడవారిపై దాడులు లేని సంవత్సరంగా నిలవాలని ఐద్వా మండల కార్యదర్శి జాజిరి జ్యోతి ఆకాక్షించారు. ఆదివారం మండల పరుధిలోని గంగారం గ్రామంలోని అన్నపూర్ణ డ్వాక్రా గ్రూపు సభ్యులు నూతన సంవత్సరం 2023 వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యరకమంలో గ్రూపు లీడర్ జక్కం సరోజని, సభ్యులు మడిచర్ల ఆదిలక్ష్మి, సంద్యారాణి, జయలక్ష్మి, సీతామహాలక్ష్మి, దుర్గ తదితరులు వున్నారు.

కారేపల్లిపై పట్టుకోసం...పోటా పోటీ

ఒక పార్టీ... మూడు గ్రూపులు

నవతెలంగాణ-కారేపల్లి

ఏడాది లోపే ఎన్నికల ఉండటంతో నియోజవర్గంలో పట్టుపెంచుకోవటానికి తాజా, మాజీలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. సిటింగ్‌లకే సీటు ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటనతో తాజా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ వర్గీయులు ఉత్సహంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదే స్థాయిలో మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ వర్గీయులు సైతం పెద్దయాన గట్టి భరోసా ఇచ్చారని, ప్రచారం చేసుకోమన్నారంటూ పోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో రాజకీయం రసవత్తరంగా మారింది. ఇరు వర్గాలు సీటు మాదే గెలుపు మాదేనంటూ ప్రచారం చేసుకుంటున్నారు.





కారేపల్లిపై పట్టుకోసం...

గత అసెంబ్లీ ఎన్నికలలో మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ కారేపల్లి మండలంలో సుమారు 2 వేల మెజార్టీని సాధించారు. అదే ఊపు కొనసాగించాలని పట్టు వదలకుండా పర్యటనలు చేస్తున్నారు. కారేపల్లిలో పట్టున్న ప్రత్యార్థి పై పైచేయి సాధించాలని తాజా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజాప్రతినిధులు ద్వారా అమలు చేస్తూ ప్రజాప్రతినిధులు తన పట్టు నుంచి తప్పుకోకుండా చేసుకుంటున్నారు. పార్టీలో ప్రత్యర్థి అయిన మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ వర్గీయులను తనవైపు తిప్పుకోవటానికి వారిని మచ్చిక చేసుకునే ఎత్తుగడలు సైతం వేస్తున్నారు. దానిలో భాగంగానే ఇప్పటి వరకు మదన్‌లాల్ వర్గీయుడైన భాగ్యనగర్‌తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత భర్త మాజీసర్పంచైనా ఇస్లావత్ బన్సీలాల్‌కు బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఎమ్మెల్యే మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ఏర్పాటు చేసుకోని పార్టీ కార్యక్రమాలు చేస్తుండగా ప్రతిగా మాజీ ఎమ్మెల్యే సైతం నూతనంగా తన క్యాంపు కార్యాలయాన్ని అంబేద్కర్ సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసుకున్నారు.

ఒక పార్టీ మూడు గ్రూపులు

కారేపల్లి మండల బీఆర్ఎస్, ఒక పార్టీ మూడు గ్రూపులుగా వర్ధిల్లుతుంది. కాంగ్రెస్ పార్టీ రెండు గ్రూపులుగా ఉండటం, సీపీఐ(ఎం), సీపీఐ లు బీఆర్ఎస్‌కు మిత్రపక్షాలుగా మారటం బీఆర్ఎస్‌కు కలిసొచ్చే అంశం. వైరా సీటును మిత్రపక్షాలకు వదిలివేస్తే తాజా, మాజీ ఎమ్మెల్యే భవిష్యత్ ఏమిటి బీఆర్ఎస్‌లో ఉంటారా... వదిలివేస్తారా అనేదానిపై వైరా నియోజవర్గ వ్యాప్తంగా చర్చనడుస్తుంది.

కారేపల్లిలో బీఆర్ఎస్ పోటాపోటీ ర్యాలీ

నూతన సంవత్సర వేడుకల సందర్భంగా కారేపల్లిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే వర్గీయులు ఆదివారం పోటాపోటీ ర్యాలీలు నిర్వహించారు. ఎమ్మెల్యే రాములు నాయక్ వర్గీయులు మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బస్టాండ్ సెంటర్ చేరుకోని తెలంగాణ తల్లికి పూలమాలలు వేసిన అనంతరం తిరిగి పార్టీ కార్యాలయం చేరుకోని నూతన సంవత్సర కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు. డీజే పాటలకు నాయకులు, ప్రజాప్రతినిధులు నృత్యం చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సోసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు, రైతు బంధు మండల కన్వీనర్ గుగులోత్ శ్రీను, సంత ఆలయ చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, ఎంపీటీసీల సంఘం, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్యానాయక్, భూక్యా రంగారావు, దిశ కమిటీ సభ్యులు బానోత్ కుమార్, సర్పంచ్‌లు మాలోత్ కిషోర్, బానోత్ సక్రాం, మొగిలి ఆదినారాయణ, బానోత్ శంకర్, అజ్మీర అరుణ, గుగులోత్ సక్రు, భూక్యా కల్పన, కుర్సం సత్యనారాయణ, ఎంపీటీసీలు బానోత్ రమేష్, ధర్మసోత్ శంకర్, శివరాత్రి పార్వతిఅచ్చయ్య పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-తల్లాడ

నూతనకల్‌లో పరిశుద్ధాత్మ మినిస్ట్రీస్ షాలోము వాగ్దాన ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో ఆదివారం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దుస్తులు, దుప్పట్లను సర్పంచ్ తోము శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్ సాల్మన్, కరుణ దంపతులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE XII ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURT, AT: SECUNDERABAD
O.P. No. 177 OF 2022

Between:
Farzana Begum and another ...Petitioners
AND
S.Naresh Yadav & others ...Respondents

To,
R-1: R. Ramesh, S/o. Krishna, Aged 31 Years, Occ: Driver,R/o. INA, Musthikunta Village, Bonakal Mandal,Khammam Dist. Telangana State-507204.

NOTICE

Please take notice that the above Petitioners have filed the above O.P. for compensation against you and Respondent No.2 &3. Several times notices were issued to you through court and R.P.but you have failed to receive the same. The case is posted on 27-02-2023 for your appearance, on that day you have to appear either personally or through your counsel at 10.30 a.m. otherwise the matter will be decided in your absence.

(BY THE ORDER OF THE COURT)
Sd/- L.R.PRAKASH,
K. DIYVA, Advocates,
Secunderabad. Cell: 9866611022

www.praja.khammam@gmail.com
నవతెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం 02 జనవరి 2023

ప్రశాంతంగా ముగిసిన న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-చంద్రుగొండ

మండలంలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా ముగిసాయి. డిసెంబర్ 31 రాత్రి గ్రామీణ ప్రాంతాలతో సహా ప్రతి ఇంటా సందడి వాతావరణం కనిపించింది. ఆడపడుచులు ఆకట్టుకునే కొత్త కొత్త ముగ్గులతో కొత్త సంవత్సరానికి స్వాగతం పాలకగా పిల్లలంతా కేక్ కట్ చేసి ఉచ్ఛహంగా గడిపారు. ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా పోలీస్ గస్తీ నిర్వహించారు. అధికారులు ప్రజాప్రతినిధులు నాయకులు మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును కలిసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రమాద బాధితుడికి చేయూత

- ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు అందజేత

నవతెలంగాణ-అశ్వారావుపేట



స్థానిక కోత మిషన్ బజార్‌కు చెందిన ప్రమాద బాదితుడైన వీరమళ్ళ సురేష్‌కు ఆర్యవైశ్య-వాసవి క్లబ్ సౌజన్యంతో ఆదివారం నిత్యావసర సరుకులు అందజేసారు. సురేష్‌కు గత కొన్ని నెలలు క్రితం ప్రమాదం సంభవించి ఎడమ భుజానికి గాయం అయి ఆర్థిక స్థోమత లేక సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు. ఈ విషయం ఆర్యవైశ్య-వాసవి క్లబ్ ముఖ్యులు భోగవల్లి రాంబాబుకు తెలియడంతో ఆ సామాజిక వర్గం ద్వారా సేకరించిన నిత్యావసర సామగ్రి బియ్యం 26 కేజీలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు తక్షణ సహాయంగా అందజేసారు. రూ.1000 ఎంపీటీసీ సత్యవరపు తిరుమల అందజేశారు. ఈ కార్యక్రమంలో భోగవల్లి రాంబాబు, చీమకుర్తి సతీష్, బొమ్మ రామకృష్ణ, బొమ్మ సతీష్ ఉన్నారు.



తుమ్మలను కలసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండల బీఆర్ఎస్ నాయకులు ఆదివారం కలిశారు. ఖమ్మం పట్టణ పరిధిలోని శ్రీ సిటీలో గల ఆయన నివాస స్వగృహంలో కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ పరిధిలోని భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలకు చెందిన ముఖ్య నాయకులతో పాటు ఏపిలోని ఎటపాక, కూనవరం మండలాలకు చెందిన టీడిపి నాయకులు ఆయనను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తుమ్మల నాగేశ్వరరావును కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు మానె రామకృష్ణ, దిశ సభ్యులు పెద్దనల్లబల్లి సర్పంచ్ మట్టా వెంకటేశ్వరరావు, రైతు నాయకులు సాగి శ్రీనివాసరాజు, మాజీ మండల అద్యక్షులు తోటమళ్ల సుధాకర్, పర్ణశాల ఎంపీటీసీ సభ్యులు తెల్లం భీమరాజు, చిన్నబండిరేవు ఉపసర్పంచ్ బైరబోయిన ఉమేష్ యాదవ్, నాయకులు కణితి లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

పీహెచ్‌సీ పూర్తి కాలం వైద్యులుగా రాందాస్

- విధుల్లో చేరిక

నవతెలంగాణ-అశ్వారావుపేట




అశ్వారావుపేట (వినాయకపురం) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్తికాలం (రెగ్యులర్) వైద్యులుగా డాక్టర్ రాందాస్ నియామకం అయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం విధుల్లో చేరారు. ఎంపీహెచ్ (తల్లీ పిల్లల ఆరోగ్యం) మొబైల్ టీ విభాగంలో 2021 ఏప్రియల్‌లో మొదటిగా వైద్యులుగా చేరిన రాందాస్ దమ్మపేట కేంద్రంగా విధులు నిర్వహించారు. 2022 సెప్టెంబర్‌లో అశ్వారావుపేట (వినాయకపురం) ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటేషన్ పై వచ్చారు. వైద్యారోగ్య శాఖ చేపట్టిన బదిలీలు, ఖాలీలు భర్తీ చేసిన క్రమంలో తిరిగి రాందాస్ ఇదే పీహెచ్‌సీకి రెగ్యులర్ వైద్యులుగా వచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రాందాస్‌కు సిబ్బంది పుష్ప గుచ్చు ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓయూ వెంకటేశ్వర్లు, హెచ్ఎస్ శ్రీనివాస్,హెచ్ఈఓ రాజు ఉన్నారు.



కస్తూర్బాగాంధీ పాఠశాలలో న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-పాల్వంచ

2023 నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం యారో ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని జర్నలిస్టు కాలనీలో ఉన్న కస్తూర్బా గాంధీ మహిళా పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా విద్యార్థుల సమక్షంలో యారో ఎంటర్ప్రైజెస్ మేనేజర్ హరిబాబు, నాగలక్ష్మి కేకు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా విద్యార్థులు ఇష్టంతో బాగా చదువుకొని గొప్ప ర్యాంకులు తెచ్చుకుని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థితిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఇన్చార్జి ఎం.తులసి, ఉపాధ్యాయులు సంధ్యారాణి, మాధవి, టి.రేణుక, యారో ఎంటర్ప్రైజెస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ జిల్లా, స్టిక్కర్ క్యాలెండర్లు ఆవిష్కరణ

నవతెలంగాణ-భద్రాచలం టౌన్

భద్రాచలం మండల విద్యాధికారి ఎస్.సమ్మయ్య, ఎమ్మెల్యే పొదెం వీరయ్య యూటీఎఫ్ జిల్లా క్యాలెండర్లను, స్టిక్కర్ క్యాలెండర్లను విడివిడిగా ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ సమ్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘంగా యూటీఎఫ్ కృషి అమోఘమని తెలిపారు. ఎమ్మెల్యే కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారం కోసం ఉద్యమాలను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు ఎస్.శైలజ, ఎస్.విజయ్ కుమార్, భద్రాచల మండల అధ్యక్షులు జె.శ్రీనివాస్, కోశాధికారి ఎస్.ఆశాలత, బూర్గంపాడు మాజీ అధ్యక్షులు పి.విజయబాబు, దుమ్ముగూడెం మాజీ అధ్యక్షులు ఐ.అనసూయ, భద్రాచల మండలం ఉపాధ్యక్షులు ఎం.రమేష్ చంద్, మండల కార్యదర్శి ఏ.రమేష్, మండల ఆడిటర్ సిహెచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-దమ్మపేట



జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ పురంధం, జిల్లా పశు వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మన్యం రమేష్ బాబు, డాక్టర్ బద్దులాల్, డాక్టర్ రవీందర్ ఆదివారం కలెక్టర్‌ను కలిసి నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

పెద్దమ్మతల్లి సన్నిధిలో ఏడవల్లి కృష్ణ

నవతెలంగాణ-పాల్వంచ

కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం జగన్నాథపురంలో వెలసి ఉన్న పెద్దమ్మతల్లి ఆలయంలో నూతన సంవత్సరం సందర్భంగా పెద్దమ్మతల్లిని దర్శించుకొని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడవల్లి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరిపై అమ్మ వారి కృప కటాక్షం ఉండాలని అందరూ ఆయువు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యలతో నిండు నూరేళ్ళు పిల్ల పాపలతో చల్లగా వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించానన్నారు. పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, పాల్వంచ ఓబీసీ పట్టణ అధ్యక్షులు చారి, కాంగ్రెస్ నాయకులు కొండ వెంకన్న గౌడ్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



రమణీయం రాములోరి జలవిహారం


భద్రాద్రిలో కనుల పండగగా తెప్పోత్సవం

- వీక్షించి తరించిన వేలాది భక్తజనం
- నేడు ఉత్తర ద్వార దర్శనం వేడుక


భద్రాచలం







నవతెలంగాణ-భద్రాచలం

కమనీయం రమణీయం సీతారాముల జలవిహారం. గలగల పారే గోదావరి తీరం అంతా జనసంద్రమైంది. సాయంకాల సంధ్య వేళ వేదగోష పరిమళాలు విరాజిల్లాయి. భాజా భజంత్రీల సందడి మారు మోగింది. ఇసుక తినాలపై ఆసీనులైన భక్తులు చేసిన జయ జయ ద్వానాలు మిన్నంటాయి. అశేష భక్తజనం వీక్షిస్తుండగా జగదభిరాముడు శ్రీ సీతారామచంద్రస్వామి రమణీయం రాములోరి జలవిహారం....జానకి సమేతంగా హంస వాహనం అధిరోహించి గోదావరి నదిలో చేసిన జలవిహారం భక్తులను మంత్రముగ్ధులను గావించింది. బాణాసంచా వెలుగు జిలుగులు నడుమ సాగిన ఈ అపురూప వేడుక ఆవాల గోపాలాన్ని మరిపించింది.

రమణీయం రాములోరి తెప్పోత్సవం : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సన్నిధిలో నిర్వహిస్తున్న శ్రీ వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం పవిత్ర పావన గౌతమి నదిలో నిర్వహించిన రాములోరి తెప్పోత్సవం వేడుక అత్యంత వైభవంగా సాగింది. అర్చక స్వాములు తొలుత శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని అందంగా ముస్తాబు చేశారు. భాజ భజంత్రీలు సందడి సన్నాయి మేళాలు నడుమ స్వామివారిని పల్లకిపై ఊరేగింపుగా గోదావరి నది తీరంకు తీసుకొచ్చారు. హంస వాహనంపై స్వామివారిని వేంచేఇంప చేశారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి కచ్చితంగా సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతారామచంద్రస్వామి వారు హంస వాహనంపై ఐదు సార్లు గోదావరి నదిలో జలవిహారం చేశారు. స్వామివారి జలవిహార జరుగుతున్నంత సేపు బాణాసంచా కాల్చారు. ఈ అపురూప సన్నివేశాన్ని వీక్షించిన భక్తులు తన్మయంకులోనయ్యారు. శ్రీరామ జయ రామా అంటూ భక్తులు జయ జయ ధ్వనాలు చేశారు. భద్రాచలం పట్టణం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి సైతం భక్తులు వేలాదిగా ఈ స్వామివారి తెప్పోత్సవం వేడుకలో పాల్గొన్నారు. భక్తులతో రామాలయం పరిసరాలు నిండిపోయాయి. గోదావరి తీరం జనసంద్రమైంది. కలెక్టర్ అనుదీపు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పీ డాక్టర్ వినీత్, రామాలయం కార్యనిర్వహణ అధికారి శివాజీ వివిధ శాఖ అధికారులు, ఆలయ ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్వామివారి తెప్పోత్సవం అనంతరం స్వామి వారిని తిరిగి ఆలయానికి తీసుకువెళ్లారు. ఇదిలా ఉండగా సోమవారం వేకువ జామున ఉత్తర ద్వార దర్శనం వేడుక జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం చేపట్టింది. ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్న ఈ వేడుకకు హాజరవ్వటానికి రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు భద్రాచలానికి తరలి వచ్చారు. దీంతో భద్రాచలం భక్తులతో నిండిపోయింది. ఈ వేడుకకు రాష్ట్ర మంత్రులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరు కాలున్నారు.

పర్ణశాలలో కన్నుల పండుగగా తెప్పోత్సవం

దుమ్ముగూడెం : భద్రాచల రామాలయానికి అనుబంద ఆలయమైన పర్ణశాల శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో జరుగుతున్న వైకుంఠ ఏకాదశి అద్యయ నోత్సవాలలో భాగంగా ఆదివారం సాయంత్రం తెప్పోత్సవం కార్యక్రమాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు సీతారామ లక్ష్మణ స్వామి వారి ఉత్సవ విగ్రహాలను మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుము అధికారులు పల్లకి పై ఊరేగింపుగా గోదావరి నదీ తీరానికి తీసుకు వచ్చి హంస వాహనం పై ఆశీనులు చేశారు. పురోహితులు భార్గవాచార్యులు, శేషం కిరణ్‌కుమారాచార్యులు, వెంకటాచార్యులు మంత్రోచ్ఛరణాలు, మంగళవాయిద్యాల నడుమ గోదావరి నదీ తీరంలో ఐదు సార్లు స్వామి వారిని విహరింపజేశారు. ఈ సందర్భంగా గోదావరి నదీ తీరం సీతారామ నామస్మరణతో మార్మోగింది. అనంతరం పురోహితులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆశీర్వచనాలు అందజేశారు. తెప్పోత్సవం సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సీఐ దోమల రమేష్, ఎస్సై రవికుమార్ పోలీస్, సిఆర్‌పిఎఫ్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భవానిరామకృష్ణ, సూపరిండెంట్ కిషోర్, ఆలయ ఇంచార్జ్ చంటి కుమార్, ఎంపీపీ రేసు లక్ష్మీ, జెడ్పీటీసీ తెల్లం సీతమ్మ, తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ముత్యాలరావు, పర్ణశాల సర్పంచ్ తెల్లం వరలక్ష్మీ, ఇరిగేషన్ ఈఈ రాంప్రసాద్, డీఈ మధుసూధనరావు, ఏఈ రాజ్ సుహాస్, విద్యుత్ డీఈ శేషాద్రి, పర్ణశాల పంచాయతీ కార్యదర్శి ప్రసాదరెడ్డిలతో పాటు ఆయా గ్రామపంచాయతీలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు ఉత్తర ద్వారదర్శనం : వైకుంఠ ఏకాదశి అద్యయనోత్సవాలలో భాగంగా నేడు ఉత్తర ద్వారం గుండా స్వామి వారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. తెల్లవారు జామున ఒంటి గంటకు స్వామివారి తిరువారాధన, , రెండు గంటలకు మూలవరులకు అభిషేకము అనంతరం స్వామి వారు తెల్లవారు జామున 5 గంటల నుండి 6 గంటల వరకు ఉత్తర ద్వారంలో గరుడ వాహనం పై భక్తులకు దర్శనమివ్వనున్నారు.


దుమ్ముగూడెం

నిన్న డ్రైవర్ నేడు సభార్డనేటర్

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి



పేదరికంతో చదువు ఆగిపోయిన ఉద్యోగానికి మాత్రం పేదరికం అనేది అడ్డురాకుండా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించాడు ఓ నిరుపేద యువకుడు. మండల పరిధిలోని రాజపురం గ్రామానికి చెందిన పిల్లి రఘు చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి ఆర్థిక సమస్యలు ఎదుర్కుంటు సొంత గ్రామం అయిన రాజపురం ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి వరకు చదువుకొని పై చదువులు స్వగ్రామంలో లేకపోవడం ఆర్థిక సమస్యలు కారణంతో చదువు మానేవేసి 2005 సంవత్సరంలో లారీ క్లీనర్‌గా వెళ్లి లారీ డ్రైవింగ్ నేర్చుకొని 2011 సొంతగా లారీ తీసుకొని జీవనం సాగిస్తున్న సయంలో అదృష్టం కోర్టు సభార్డనేటర్ ఉద్యోగం రూపంలో వచ్చి వారి కుటుంబానికి ఎంతో సంతోషాన్ని కలిగించింది. 2019 సంవత్సరంలో కోర్టు సబర్డినేటర్ ఉద్యోగ నొట్టికేషన్ రావడంతో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకొని అర్హత సాధించగా మూడు సంవత్సరాల నుండి అనివార్య కారణాల వలన కోర్టు పెండింగ్‌లో ఉండి 2022 డిసెంబర్ 31న ప్రకటించిన ఫలితాల్లో రఘు పేరు రావడం గత 17 ఏండ్ల నుండి డ్రైవింగ్ చేస్తూ ఎంతో కష్టపడి సొంత జిల్లాలో ఉద్యోగం రావడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి

మహాలక్ష్మి వర్ధంతి సభలో ఏజే రమేష్

నవతెలంగాణ-భద్రాచలం



దేశ సమైక్యతను దెబ్బతీసే మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటం చేయటమే కామ్రేడ్ గడ్డం మహాలక్ష్మికి మనం అందించే ఘన నివాళి అని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు. సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు గడ్డం మహాలక్ష్మి 6వ వర్ధంతి సభ నాదెళ్ల లీలావతి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ముందుగా మహాలక్ష్మి చిత్రపటానికి పార్టీ సీనియర్ డివిజన్ నాయకులు శంకర్రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో ఏజే రమేష్ మాట్లాడుతూ కామ్రేడ్ మహాలక్ష్మి తన తుది శ్వాస వరకు పార్టీ పట్ల విశ్వాసంతో అంకిత భావంతో పనిచేశారని తన కుటుంబ సభ్యులను సైతం పార్టీ వైపు నిలబడే విధంగా కృషి చేశారని అన్నారు. కామ్రేడ్ మహాలక్ష్మి కుమారుడు నేడు పార్టీ భద్రాచలం పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించడానికి కారణం ఆమె స్ఫూర్తి అని పేర్కొన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి.నర్సారెడ్డి మాట్లాడుతూ పార్టీ సభ్యులు కామ్రేడ్ మహాలక్ష్మిని ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు జీఎస్ శంకర్రావు, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, ఐద్వారాష్ట్ర కమిటీ సభ్యులు డి.సీతాలక్ష్మిలు ప్రసంగించారు.

అమరజీవి కామ్రేడ్ గడ్డం మహాలక్ష్మి ఆరవ వర్ధంతి సందర్భంగా కూనవరం రోడ్డులోని సరోజినీ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి, పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కమిటీ సభ్యులు సిహెచ్ మాధవరావు, యు.జ్యోతి, ఎన్.నాగరాజు, చేగుండి శ్రీనివాస్, కుంజా శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, డీవైఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, శాఖ కార్యదర్శులు డి.రామకృష్ణ, ధర్మారావు, అన్నం లక్ష్మణ్ నారాయణ, కాక రమణ, కొరసా రవి, కనక శ్రీ, కుటుంబ సభ్యులు అన్నం ఆదిలక్ష్మి, గడ్డం నాగలక్ష్మి, అన్నం మంజూష, వృద్ధాశ్రమం నిర్వాహకురాలు శ్రీమతి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

కూచిపూడి కళా నృత్యంలో ప్రతిభ చూపుతున్న చిన్నారి దీక్షిత

నవతెలంగాణ-భద్రాచలం టౌన్



అతి చిన్న వయసులోనే కూచిపూడి కళా నృత్యంలో ప్రతిభను చూపి పలువురి ప్రశంసలను పొందుతుంది భద్రాచలం పట్టణానికి చెందిన చిన్నారి దీక్షిత. భద్రాచలంలో గత తొమ్మిది రోజుల నుండి ముక్కోటి ఏకాదశి అధ్యయన ఉత్సవాలలో భాగంగా మిధున స్టేడియం వద్ద నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రత్యేకించి భద్రాచలం చెందిన చిన్నారి దీక్షిత కూచిపూడి కళా నృత్యం పలువురుని ఆకట్టుకుంటుంది. నృత్యంతో పాటు దీక్షిత హావభావాలులతో తాను చూపుతున్న ప్రతిభ ప్రముఖులను సైతం ఆకట్టుకుంటుంది. ఆదివారం జరిగిన నృత్య కళా ప్రదర్శనలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసిన చిన్నారి దీక్షిత భద్రాచలం ఆర్డీవో చేతుల మీద నుండి ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఇదేకాక పాఠశాలలో తోపాటు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా దీక్షిత నృత్యం పట్ల గతంలో పలువురు ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. చిన్నారి దీక్షిత మరెన్నో విజయాలు సాధించాలని పట్టణ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు.

శాస్త్రీయ విధానమే జన విజ్ఞానం

- జె.వి.వి. మహాసభలో వక్తల ఉద్ఘాటన

నవతెలంగాణ-కొత్తగూడెం



ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచనా విధానం కలిగి ఉన్నప్పుడు మాత్రమే, సమాజం అభివృద్ధి చెందుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం రాత్రి ప్రకృతి ఆశ్రమంలో ఏర్పాటు చేసిన జన విజ్ఞాన వేదిక (జెవివి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహాసభలో పలువురు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రపంచంలో గూడుకట్టుకుపోయిన అంద విశ్వాసాలు, చాందస భావాలను రూపుమాపినపుడు మాత్రమే సమాజం ముందుకు పోతుందన్నారు. అశాస్త్రీయమైన ఆలోచనలను చేధిస్తూ, శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమాజానికి అందించడం కోసం ఎంతోమంది తమ జీవితాలను త్యాగం చేసి గొప్ప ఆవిష్కరణలు గావించారన్నారు. వారికి రుణ రుణపడాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు అన్నారు. అలాంటి ఆలోచనలను నేటితరం ప్రజలకు అందించగలిగితేనే సమ సమాజ స్థాపన జరిగి, విశ్వమానవ కళ్యాణానికి దోహదపడుతుందన్నారు. జె.వి.వి తెలంగాణ రాష్ట్ర నాయకులు డాక్టర్. బత్తుల కృష్ణయ్య అధ్యక్షత వహించగా, అతిథులుగా కొత్తగూడెం మునిసిపల్ గ్రీన్ అంబాసిడర్ మొక్కల వెంకటయ్య, యువ న్యాయవాది మారపాక రమేష్, సైన్స్ ఉపాధ్యాయులు బివిఎల్. కుమార్‌లు ప్రసంగించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ రాజకీయ నాయకులు తాళ్లూరి వెంకటేశ్వరరావు, ప్రముఖ న్యాయవాది పూటుకూరి పురుషోత్తమరావు, గుండపనేని సతీష్, జే.బీ శౌరి, బిక్కులాల్, మల్లెల రామనాథం, నాగ సీతారాములు, లగడపాటి రమేష్, మోదుగు జోగారావు, వి కోటంరాజు, ప్రిన్సిపాల్ శైలజ, బీ.లక్ష్మి , శిరీష, చారువాక, మొక్కల రాజశేఖర్, మేదర వెంకట ముత్యం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య, డాక్టర్ బి.కృష్ణయ్య, జీవీటీ. ప్రసాద్ రావు, జి.సుగుణా రావు, వెంకట్, మహమ్మద్ ముస్తఫా, షేక్ దస్తగిరి, ఉండేటి ఏసుపాదం, యన్.దయాసాగర్, కోటేశ్వరరావు, బి.శంకర్, కొండా జంపన్నలు పాల్గొన్నారు.

కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను కోలాహలంగా సంబురాల మద్య జరుపుకున్నారు. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకూతూ కేక్‌లు కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలు కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల మద్య జరుపుకోవడంతో పాటు ఒకరికి ఒకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో పాటు నూతన సంవత్సర వేళ మండలంలో ఉన్న హిందూ దేవాలయాలు భక్తులు పోటెత్తాయి. క్రిష్టియన్లు మండల వ్యాప్తంగా ఉన్న సిఎస్ఐ చర్చితో పాటు పలు క్రీస్తు దేవాలయాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏది ఎమైనా మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలు సంబురంగా నిర్వహించుకున్నారనే చెప్పవచ్చు.

4న ముత్యాలమ్మతల్లి జాతర షాపుల వేలం పాటలు

- ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి

నవతెలంగాణ-దుమ్ముగూడెం

మండల కేంద్రమైన దుమ్ముగూడెం గ్రామంలో తర తరాలుగా వెలసిన గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి 22వ జాతర మహెూత్సవములలో భాగంగా జాతరలో వివిధ షాపుల నిర్వహణ కోసం ఈ నెల 4వ తేదీన షాపుల నిర్వహణ కోసం వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ చుక్కా గణేష్ రెడ్డి తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జరిగే జాతర ఉత్సవాలలో ఆలయ ఆవరణలో కొబ్బరికాయల వేలం పాట, లడ్డూ ప్రసాదం, కొబ్బరి చిప్పల పాట, తలనీలాల పాట, ఆలయంలో ఫోటోల పాట, ఐస్ క్రీమ్ పాట, పాదరక్షకుల పాట, ఫోటోలు అమ్ము పాట వంటి వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కావునా పాటలో పాల్గొనదలచిన పాట దారులు ఉదయం 10 గంటలకు ఆలయం వద్దకు రావాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాల కోసం చుక్కా గణేష్ రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ 9492770500 అనే నెంబర్‌ను సంప్రదించవచ్చన్నారు.

పోకల గూడెం పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-చంద్రుగొండ



మండల పరిధిలోని పోకలగూడెం పెద్దమ్మతల్లి ఆలయంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బూరుగు వెంకటేశ్వరరావు దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం జరిగింది. ఇక నుంచి ప్రతి ఆదివారం అన్నదానం నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపింది. అన్నదానం చేయదలచిన వారు కమిటీని సంప్రదించాలని కోరింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాసరావు, రాంబాబు, ముత్తయ్య, రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద రహిత సింగరేణికై పాటుపడదాం

- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రాజెక్ట్ మేనేజర్

మణుగూరు : ప్రమాద రహిత సింగరేణికై ప్రతి ఒక్కరూ పాటుపడాలని పీకే ఓసి ప్రాజెక్ట్ మేనేజర్ మాలోత్ రాముడు అన్నారు. ఆదివారం 2023 నూతన సంవత్సరం వేడుకలు సందర్భంగా ఓసి-2 లో జరిగిన సమావేశంలో కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థకు ఉత్పత్తి ఎంత ముఖ్యమో రక్షణ కూడా అంతే ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వి.ప్రభాకర్ రావు, సామా శ్రీనివాసరెడ్డి, అధికారులు లింగబాబు, అప్పారావు, ఎస్.మధుసూదన్, రాందాస్, కే.సుదర్శన్ రెడ్డి, కృష్ణారెడ్డి, భాస్కర్, సూపర్వైజర్లు క్రాంతి రాజేశ్వరరావు, నగేష్, శ్రీనివాస్, నవీన్, మహేష్, వరుణ్, గుర్తింపు సంఘం నాయకులు కాపా శివాజీ తదితరులు పాల్గొన్నారు.

పేరాయిగూడెం ప్రధమ సర్పంచ్ పిచ్చియ్య మృతి

- నివాళులు అర్పించిన పట్టణ ప్రముఖులు

నవతెలంగాణ-అశ్వారావుపేట

మండలంలోని పేరాయిగూడెం ప్రధమ సర్పంచ్‌గా పని చేసిన నార్లపాటి పిచ్చియ్య (80) వార్థక్యతో ఆదివారం పేరాయిగూడెంలో తన స్వగృహంలో మృతి చెందారు. అశ్వారావుపేట పంచాయతీలో నుండి 1995లో పేరాయిగూడెం పంచాయతీ ఏర్పడిన సమయంలో ఇదే గ్రామానికి చెందిన పిచ్చియ్య కాంగ్రెస్‌లో ఆదరణ పొందిన నాయకుడిగా ఎదిగి సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈయనకు ప్రయోజకులైన ముగ్గురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. గత రెండు దఫాలు ఈయన ఇంటిపేరు గల సమీప బంధువులే సర్పంచ్‌లు పని చేయడం గమనార్హం. నార్లపాటి పిచ్చియ్య మృత దేహాన్ని ఎంపీపీ శ్రీరామమూర్తి, సర్పంచ్ నార్లపాటి సుమతి, అశ్వారావుపేట మాజీ సర్పంచ్ కొక్కెరపాటి పుల్లయ్య, ప్రముఖ రాజకీయనాయకులు ఆలపాటి రామ్మోహన్ రావు (రాము) సందర్శించి నివాళులు అర్పించారు.

ఎంపీ కవిత జన్మదిన వేడుకలకు హాజరైన జెడ్పీటీసీ

నవతెలంగాణ-బూర్గంపాడు



మహబూబాబాద్ జిల్లా ఎంపీ కార్యాలయంలో ఎంపీ, బీఆర్ఎస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత జన్మదిన వేడుకలకు ఆదివారం బూర్గంపాడు జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, రామ కొండారెడ్డి దంపతులు హాజరై శుభాకాంక్షలు తెలిపి పుష్ప గుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, ఇరవెండి మాజీ ఎంపీటీసీ వంశీకృష్ణ, జర్నలిస్టు శ్రీహరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోండి

- శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో మధురవాణి

నవతెలంగాణ-ఇల్లందు

సింగరేణి సేవాసమితి చేపడుతున్న ఉపాధి అవకాశాలను అందరూ సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాదిపొందాలని సేవా అధ్యక్షురాలు జి.మధురవాణి అన్నారు. సింగరేణి సేవాసమితి ఇల్లందు ఏరియా ఆధ్వర్యంలో వివిధరకాల ఉచిత శిక్షణతరగతుల కోసం దరఖాస్తు చేసుకున్న 100 మంది మహిళలకు ఆదివారం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. 2023 నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవా కార్యదర్శికి, సేవా సమితి సభ్యులుకు, శిక్షకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి వారి శిక్షణ రికార్డు తనిఖీ చేసారు. ఈ కార్యక్రమమునకు డీజీఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ సాయి స్వరూప్, సేవా కార్యదర్శి కే.విజయ, సేవా సమితి సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

వృద్ధులకు నిత్యావసర సరుకులు అందజేత

అశ్వారావుపేట : అశ్వారావుపేట ధన్విత్ శ్రీ సాయి ప్రొప్రైటర్ గాజులు వీర మహేంద్ర రూ.ఐదువేల విలువచేసే నెలకు సరిపడా నిత్యావసర సరుకులను, మున్నూరు కాపు సంఘం ద్వారా వృద్ధులకు ఫ్రూట్స్‌ను టౌన్‌లోని అమ్మ సేవా సదన్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో నిర్వాహకురాలు కూరపాటి అనసూయకు అందజేసారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, తాడేపల్లి రవి, కురిశెట్టి నాగబాబు నాయుడు, చిన్నం శెట్టి సురేష్, కట్ట శ్రీను, తిరుమల శెట్టి అప్పారావు, కట్ట సుబ్బారావు, దుర్గా శ్రీ ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

దుమ్ముగూడెం : నేడు విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ మోహన్‌రెడ్డి ఆదివారం తెలిపారు. 33 కెవి విద్యుత్ లైన్ పనుల నిమిత్తం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. కావునా విద్యుత్ వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

నూతన సంవత్సరం శుభాకాంక్షలు : ఎంపీపీ

నవతెలంగాణ-పినపాక

2023 నూతన సంవత్సరం పినపాక మండలం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ఆకాంక్షిస్తూ పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ 2023లో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, విప్ రేగా సహకారంతో పినపాకను మరింత అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పినపాకలో మారుమూల గ్రామాలకు సైతం రహదారులు వస్తాయని తెలిపారు. సీతంపేట సర్పంచ్ శివ శంకర్, గడ్డంపల్లి సర్పంచ్ సునీల్, భూపాలపట్నం సర్పంచ్ కృష్ణంరాజు, బోటుగూడెం సర్పంచ్ సుధాకర్, ఆదివాసి ఐక్యవేదిక అధ్యక్షులు శ్రీను ఎంపీపీని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మధన్‌లాల్

- మధన్ లాల్ అభిమానులు నూతన సంవత్సరం సంబరాలు

నవతెలంగాణ-జూలూరుపాడు

నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని వైరా మాజీ శాసనసభ్యులు బానోత్ మదన్ లాల్ రిబ్బన్ కటింగ్ చేసి పార్టీ కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అభిమానులు, కుటుంబ పెద్ద మొత్తంలో వచ్చి విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏన్కూర్ జడ్పీటీసీ బాదావత్ బుజ్జి బాలాజీ, కారేపల్లి మండల జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, జూలూరుపాడు మాజీ మండల అధ్యక్షులు చావా వెంకట రామారావు, మాజీ ఎంపీపీ మూడు చిట్టిబాబు, మాజీ వైస్ ఎంపీపీ కోడెం సీతా కుమారి, దుద్దుకూరి నాగేశ్వరరావు, గుమ్మడి మహేష్, నిమ్మటూరి కనకయ్య, మాలోతు నరసింహారావు, బానోత చందర్, వెంకన్న, దారావత్ నాగేశ్వరరావు, భీమ, అన్నపురెడ్డిపల్లి నాగేంద్రబాబు, సుందర్ బానోతు గణేష్, నవీన్, హాథిరామ్, మూడు లవ కుమార్, లాకావత్ రమేష్, బానోతు నాగేశ్వరరావు, అజ్మీరా రైలు, శంకర్, గౌజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఏజెంట్ గవర్నమెంట్ (జిల్లా కలెక్టర్) కోర్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి కోర్టులో
ఒ.యస్. నెం. 15/2021

బిట్వీన్ :
శ్రీమతి పొన్నంపల్లి సృజన ....వాది
మరియు
తాటి విజయ మరియు మరోకరు ....ప్రతివాదులు

టు,
1) తాటి విజయ, భర్త : కేశవరావు, D/o.: కె. బాబురావు, వయస్సు : 35 సం.లు, వృత్తి : J.P.A. in T.S. G.N. Co.,
2) తాటి కేశవరావు, తండ్రి : తాటి రాములు, వయస్సు : 38 సం.లు, వృత్తి : ప్రైవేట్ ఉద్యోగి.
వీరిద్దరు నివాసం : ఇ.నెం. 4-1-121/2, రామ్‌నగర్, చుంచుపల్లి గ్రామం మరియు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రస్తుతం నివాసం : కె.టి.పి.పి. చెల్పూర్, ఘనపూర్ మండలం, జైశంకర్ భూపాల్‌పల్లి జిల్లా. పిన్ : 506168.

పైన తెలిపిన ప్రతివాదులకు తెలియజేయునది ఏమనగా, పై నెంబర్ దావాలోని వాది పొన్నంపల్లి సృజన గారి వద్ద చేసిన బాకీ రాబట్టుకొనుటకు మీపై దావా వేసియున్నారు. సదరు దావా ది. **27.01.2023న మీ హాజరు నిమిత్తం ఉన్నది.** కావున సదరు వాయిదా రోజు అనగా **27.01.2023 సాయంత్రం 3.00 గంటలకు** మీరు స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది గారి ద్వారా గాని పైన తెల్పిన కోర్టు నందు హాజరై మీ అక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఆదేశాలతో)

వాయిదా తేది : 27.01.2023

కొత్తగూడెం
ది.1.1.2023

జి.వి. ప్రసాద్
Sd. జియాఉల్ హసన్
జి. సవిత
న్యాయవాదులు, కొత్తగూడెం.

జీపీలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-దుమ్ముగూడెం

నూతన సంవత్సర వేడుకలను ఆదివారం తూరుబాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ బొల్లి సత్యనారాయణ కేక్ కట్ చేసి పంచాయతీ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023లోకి మనం ప్రవేశించామని ప్రజలంతా ఈ నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజలు గుమ్మడి కృష్ణ, జక్కుల శరత్, బొల్లి సాయిబాబు, బొల్లి అనిల్, గుమ్మడి వెంకటేష్, మోతిరు, నాగరాజు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-బూర్గంపాడు



సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. మండలంలోని సారపాకలో గల సుందరయ్య నగర్‌లో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు నూతన సంవత్సరం 2023కు స్వాగతం పలుకుతూ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు. ఎంతో అనుబంధంతో ఎంతో ఐక్యతతో కలిసి మెలిసి ప్రజలందరూ జీవించాలని, కులాలకు, మతాలకు ఎటువంటి తావు ఇవ్వకుండా సమానంగా సమాన హక్కులతో ప్రజలు జీవించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్.కె ఆబిధ, కనకం వెంకటే శ్వర్లు, ఎస్.కె అబ్బుగార్, పవన్, పండు, సతీష్, చంద్రావు, పూరెల్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



అంతా యంత్రమే

- పేదోడుకి దొరకని పని...

కదిలిపోతున్న కూలీలు

నవతెలంగాణ-అన్నపురెడ్డిపల్లి

పని లేక వలస కార్మికుల్లా వందల కిలోమీటర్ల దూరం వెళ్లి రోజు కూలి పనులు చేసుకుంటూ కొందరు కూలీలు ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకొని ప్రయాణం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఒకప్పుడు గ్రామాల్లో వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతుంది అంటే నాటు వేయడానికి, కలుపు తీయడానికి, వరి కోత కోయడానికి, వరి కుప్ప నూర్చడానికి వందల సంఖ్యలో కూలీలు అవసరం ఉండేది. అలాంటిది ఇప్పుడు ఉదయం వరి పొలం దగ్గరకు ఒక్క మనిషి వెళ్లి వరి కోత మిషన్‌తో వరి కోసి సాయంత్రం ఇంటికి వెళ్లేసరికి ధాన్యం ఇంటి దగ్గర లేకుండా కాటాలు వేస్తున్నారు. చివరకి వరి గడ్డి కూడా మనుషులతో సంబంధం లేకుండా గడ్డి కట్టలు కట్టే యంత్రంతో వరి గడ్డి కట్టలు చుట్టించి రైతులు ఇళ్లకు తీసుకుపోతున్నారు అని కూలీలు, కార్మికులు ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెల్లో ఒకప్పుడు వ్యవసాయం మెదలు అవుతుంది అంటే వందల మంది కూలీలు అవసరం ఉంటుందని కూలీలు ఎంతో సంతోషించే వారు కానీ, ఇప్పుడు అన్ని యంత్రాలతో పనులు చేస్తూ ప్రశాంతంగా ఒకర మీద ఆధారపడకుండా రైతులు ఎవరు పనులు వారు చేసుకుంటూ అంత యంత్రంతో వ్యవసాయం ఆధునిక పద్ధతిలో చేస్తున్నారు. మండల పరిధిలోని రాజపురం, అన్నపురెడ్డిపల్లి, జానికిపురం, యర్రగుంట, అబ్బుగూడెం తదితర గ్రామాల్లో కూడా వరి కోతలు ముమ్మరంగా వరి కోత మిషన్‌లతో వరి కోస్తు వెంటనే వరి గడ్డిని కూడా యంత్రాలతో చుట్టిస్తు ధాన్యాన్ని అమ్ముకుంటున్నారు. అంతా యంత్రంతో పని చేస్తుండటంతో గ్రామంలో పనులు లేక వలస కూలీలు దూర ప్రాంతాలకు కదలి వెళ్లి పనులు చేసుకుంటున్నారు. అంతే కాకుండ యాసంగిలో నాటు కూడా మిషన్లతో వేస్తున్నారు. రానున్న రోజుల్లో భూమి లేని ప్రజలు పల్లెల్లో పనులు లేక వలస జీవుల్లా పట్టణ ప్రాంతాలకు వెళ్లి ఎదో ఒక పని చూసుకొని జీవనం సాగించే పరిస్థితి వస్తుందని, ఇప్పటికే కొంత మంది కుల వృత్తులు కనుమరుగు అయి వారు వేరే పని చేయలేక వేరే రాష్ట్రాలకు వెళ్లి అరు నెలలు ఇటుకుల బట్టిలు వంటివి పనులు చేసుకొని మరో అరు నెలలు అక్కడ వచ్చిన డబ్బులతో సొంత గ్రామాలకు వచ్చి జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనులు లేక వందల కిలోమీటర్లు పోతున్నాము



ఒకప్పుడు కూలి పనికి స్వగ్రామంలో వెళితే సమయానికి ఇంటికి వచ్చేవాళ్ళము. కానీ ఇప్పుడు అంత యంత్రాలు రావడంతో పని లేక ఆటోల్లో ప్రయాణం చేస్తూ రూ.250కు వందల కిలోమీటర్లు వెళ్ళి ప్రాణాలు అరిచేతిల్లో పెట్టుకొని చీకటి పడిన తరువత ఇంటికి వస్తున్నాం. చాలీ చాలని పనులతో జీవనం సాగిస్తున్నాయి. రానున్న రోజుల్లో అంత యంత్రాలు రావడంతో భూమి లేని వారు బతకడం చాలా కష్టంగా మారుతుంది.

- కూలి కొండా సతీష్

అభాగ్యులకు అండగా చేయూత ట్రస్ట్ సేవలు

- తహశీల్దార్ బి.భగవాన్ రెడ్డి

నవతెలంగాణ-బూర్గంపాడు



ఇటీవల కాలంలో మోరంపల్లి బంజరు గ్రామానికి చెందిన చేయూత ట్రస్ట్ చేస్తున్న సేవలు మరువలేమని తహశీల్దార్ బి.భగవాన్ రెడ్డి అన్నారు. ఆదివారం మోరంపల్లి బంజరు గ్రామంలో ఏర్పాటు చేసిన ట్రస్ట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని లోగోను తహశీల్దార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయూత ట్రస్టు పలు సేవలందిస్తూ అభాగ్యులకు అండగా నిల బడుతుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలను చేపట్టి పలు సేవా కార్యక్రమం చేయాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ కైపు లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్‌లో ప్రారంభమైన చేయూత ట్రస్టు విద్య, వైద్య అనే ప్రధాన అంశాలపై దృష్టి సారించి, తొమ్మిది ఆర్థిక సహాయ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. సేవే లక్ష్యం, సేవే ధ్యేయం.. అనే మార్గంలో ట్రస్ట్ సేవలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఇందులో కులాలకు, మతాలకు వర్గాలకు, ప్రాంతాలకు అనే తేడా లేకుండా నిరుపేదలైన వారికి వైద్య పరంగా, చదువులపరంగా గాని తోడ్పాటు అందిస్తూ చేయూతనిచ్చి అండగా ఉండటమే చేయూత ట్రస్ట్ లక్ష్యమని ఆయన తెలిపారు. భవిష్యత్తులో మండలం నుండి జిల్లా స్థాయి వరకు విస్తరింపజేసి సేవలందించడమే ధ్యేయంగా ముందుకెళ్తామన్నారు. ట్రస్టులోని ప్రతి ఒక్కరు సమన్వయతో సమిష్టి నిర్ణయాలతో సేవా కార్యక్రమాలు చేపట్టి అభాగ్యులు అండగా ఉండటమే ట్రస్ట్ ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. వరదల కాలంలో ఉత్తమ సేవలందించిన తహశీల్దార్లకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే నూతన సంవత్సర సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం తహశీల్దార్ సురేష్ బాబు, గుండాల తహశీల్దార్ నాగ దివ్య, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు కే.వెంకటేశ్వర్లు, కే.చిన్న నాగిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ కే నాగిరెడ్డి, ట్రెజరరీ జక్కిరెడ్డి మల్లారెడ్డి, కోశాధికారి పుట్టి రాజేష్, సభ్యులు కురుకుంట్ల చిన్నపరెడ్డి, మూల వెంకట నాగిరెడ్డి, హనీఫ్, కామిరెడ్డి వెంకటరెడ్డి, సెనగ మల్లేశ్వరరావు, మేడం లక్ష్మిరెడ్డి, గాదె నర్సిరెడ్డి, గంట మస్తాన్ బాబు, మూల లక్ష్మిరెడ్డి, బర్ల జోష్, రాజశేఖర్ రెడ్డి, వేముల సురేష్, సాయిబాబు, కైపు రామచంద్రారెడ్డి, మోహన్ బాబు, వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్

నవతెలంగాణ-పినపాక

పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలలోని పంచాయతీ స్థాయి మెగా వాలీబాల్ టోర్నమెంట్ ఈనెల ఆరవ తేదీ నుండి నిర్వహిస్తున్నామని పినపాక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తోట గంగాధర్, ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ బృహస్పతి తెలియజేశారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో ప్రెస్ క్లబ్ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ వాలీబాల్ క్రీడా పోటీలను ఆరవ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని ఆసక్తి గల క్రీడాకారులు ప్రెస్ క్లబ్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. పూర్తి వివరాలకు 9133775519 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు రమేష్, కట్టా శ్రీను, ప్రెస్ క్లబ్ ట్రెజరర్ గంగాధర్,గుమాజు శంకర్, లక్ష్మణ్, విజయ్, నరేష్, రామకృష్ణ, లవ రాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లాలో పనిచేసే పోలీస్ అధికారులు, సిబ్బంది విభాగాల వారీగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్.జి కి పుష్పగుచ్చాలు, స్వీట్లు అందజేసి మర్యాదపూర్వకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ కేకులను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులను నింపాలని, ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. నూతనోత్తేజంతో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, కొత్తగూడెం డిఎస్పీ వెంకటేశ్వర బాబు, ఇల్లందు డిఎస్పీ రమణమూర్తి, మణుగూరు డిఎస్పీ రాఘవేంద్రరావు, పాల్వంచ డిఎస్పీ సత్యనారాయణ, ఏఆర్ డిఎస్పీ విజయ్ బాబు, డీసీఆర్బీ డిఎస్పీ నందీరామ్, సిఐలు,ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- బీఎస్పీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ

నవతెలంగాణ-కొత్తగూడెం

రాష్ట్రంలో బీసీ వర్గాల జనాభా 50 శాతానికి పైగా ఉంటే విద్య, ఉద్యోగ తదితర రంగాల్లో బీసీలకు 27 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమల వుతున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలనే డిమాండ్ చేస్తు ఆదివారం పట్టణంలోని బస్టాండ్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బీసీ కులగణన చేపట్టి బీసీలకు రిజర్వేషన్లు 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో బీసీలకు 50 శాతం నిధులు కేటాయించాలన్నారు. ఈ సంతకాల సేకరణ కార్యక్ర మాన్ని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు పమర్తి అంకినీడు ప్రసాద్ గౌడ్ ప్రారం భించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ గంధం మల్లికార్జున్ రావు, పట్టణ అధ్యక్షుడు బాపనపల్లి కళ్యాణ్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షుడు వంగా రవిశంకర్, నాగుల రవికుమార్, కోమలి, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

జీఎం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ఇల్లందు : ఏరియా జీఎం కార్యాలయంలో ఆదివారం జీఎం ఎం.షాలేమురాజు ఆధ్వర్యంలో 2023 నూతన సంవత్సర వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ అధికారులకు, ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు నింపాలని అన్నారు. మన ఏరియాకు కేటాయించిన బొగ్గు టార్గెట్‌ను సకాలంలో తీయగలిగామని, దీనికి సహకరించిన అధికారులకు, ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సమావేశంలో యస్‌వోటు జీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసు, ఏజీఎం(ఈఅండ్ఎం) జి.ప్రభాకర్ రావు, ఏజీఎం (ఐఈడీ)యం.గిరిధరరావు, డిజిఎం (పర్సనల్) జీ.వి.మోహన్ రావు, ఇతర విభాగాల అధిపతులు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, ఇతర అధికారులు, జీఎం కార్యాలయ సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.

3న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) సభ

నవతెలంగాణ-పినపాక

జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కార సాధన కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఆధ్వర్యంలో జనవరి మూడో తేదీన మణుగూరు మండలం తోగ్గూడెంలోని శివమ్ ఫంక్షన్ హాల్లో జరగనున్న సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు పూజారి చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఏడూళ్లబయ్యారం క్రాస్ రోడ్‌లో టీయూడబ్ల్యూజే జిల్లా కౌన్సిల్ మెంబర్ తోట గంగాధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలపై చర్చించడంతో పాటు, డివిజన్ స్థాయి సంఘాల ఏర్పాటు, నూతన కమిటీలపై చర్చించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వంగూరి నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు శ్రీరాం బృహస్పతి, బిల్లా నాగేందర్, బి.నరేష్, సారయ్య, మహేష్ రెడ్డి, లక్ష్మణ్, గంగాధర్రెడ్డి, బొగ్గం రమేష్, కట్టా శ్రీనివాస్ రావు, విజయ్, వినయ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉత్సాహంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే మెచ్చా

నవతెలంగాణ-దమ్మపేట



అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో నూతన ఉత్సాహంతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఆదివారం దమ్మపేట మండలం తాటి సుబ్బన్న గూడెంలో ఎమ్మెల్యే నివాసం వద్ద నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దమ్మపేట, అశ్వారావుపేట, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, మొలకలపల్లి మండలాల నుండి వచ్చిన ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మెచ్చా కేకులు కట్ చేసి అందరికీ పంచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల దీవెనలు ఉన్నంతవరకు తాను అభివృద్ధి ఫలాలను అందజేయటానికి కృషి చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన నైతిక స్థైర్యంతో వేగవంతంగా అభివృద్ధి పనులు పూర్తి చేస్తానని పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని రకాల సంక్షేమ ఫలాలు ప్రజలకు పూర్తిస్థాయిలో అందే విధంగా ఎటువంటి పక్షపాతం లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నుండి వచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులతో పాటు పలువురు అధికారులతో ఎమ్మెల్యే మచ్చా ముచ్చటించారు.

మధురమైన ప్రతిక్షణం.. నిలుస్తుంది జీవితాంతం

నవతెలంగాణ-మణుగూరు

మధురమైన ప్రతిక్షణం,జీవితాంతం నిలుస్తుందని రాబోతున్న కొత్త సంవత్సరం అలాంటి క్షణాలెన్నో అందించాలని ఆశించాలని కోరుకుంటూ సీపీఐ(ఎం), సీఐటీయూ నాయకులు నెల్లూరి నాగేశ్వరావు, కొడిశాల రాములు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా హమాలి సంఘం కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా హమాలి కార్మికులుగా జీవితాంతం కష్టాన్ని నమ్ముకుని బతుకుతున్న వారందరికీ ప్రభు త్వాల నుండి సరైన న్యాయం జరగట్లేదన్నారు. ఎందుకంటే వారు విధుల్లో ఉన్న పుడు అనుకోకుండా ఏదైనా ప్రమాదాలు జరిగిన లేదా అనారోగ్యంగా ఉన్నప్పుడు వారిని వారి కుటుంబాన్ని ఎవరు ఆదుకునే వారు లేరన్నారు. కావునా వారికి ప్రత్యే కమైన జీవిత భీమా, మెరుగైన వైద్య సౌకర్యం కల్పించేటటువంటి చట్టాలు ఇప్ప టికైనా రాష్ట్ర ప్రభుత్వలు కేంద్ర ప్రభుత్వం చేస్తే వారికి ఎంతోకొంత మేలు జరుగు తుందన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో వారి హక్కుల కోసం అనేక పోరాటాలు చేసి సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం పెద్దలు సోమిరెడ్డి సుధాకర్, రమేష్, నాగేశ్వరరావు, నరసింహారావు, తదితరుల పాల్గొన్నారు.

గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా న్యూఇయర్ వేడుకలు

నవతెలంగాణ-కొత్తగూడెం



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులు నూతన సంవత్సరం సందర్భంగా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, కార్యదర్శి పి.విజయ్ కుమార్, ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ని, జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ జి.వినీత్‌ని, మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ జిల్లా కార్యాలయంలోని నూతన సంవత్సర కేకును కట్ చేసి గెజిటెడ్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిపాలనలో మంచి ప్రగతిని సాధించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణలోని అన్ని జిల్లాల కన్నా ముందు ఉంచడానికి ఉద్యోగులందరూ సహకరిస్తారని జిల్లాలోని ప్రజలు అధికారులు ఈ నూతన సంవత్సరంలో సంతోషాలతో ముందడుగు వేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, సంఘం ప్రెసిడెంట్ కె.సుధాకర్, అసోసియేట్ ప్రొఫెసర్, కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు జి.అబ్రహం, జిల్లా ఉపాధ్యక్షులు, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్, డాక్టర్ మాన్యం రమేష్ బాబు, మణుగూరు ప్రభుత్వ కాలేజ్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు, డిఐఈఓ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బి.సులోచన రాణి, సిడిపిఓ ఎన్ కనకదుర్గ, ఏటిడబ్ల్యూఓ, చంద్రమౌళి, వెంకటేష్, శివ భాస్కర్, డాక్టర్ రవీందర్, డాక్టర్ రమేష్, ఎండి కుర్షిదు అహ్మద్, ఎస్.కె కాసిం, నవీన్, వై. సత్యనారాయణ, శివలాల్, ఆంజనేయులు, కె.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంకు తరలిన తుమ్మల, పొంగులేటి వర్గాలు

- వేడెక్కుతున్న రాజకీయం
- ఇరువర్గాలకు పాలక సామాజిక వర్గీయులే నేతృత్వం

నవతెలంగాణ-అశ్వారావుపేట

ఒక్కసారిగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ సెగ అశ్వారావుపేటకు పాకింది. ఈ క్రమంలో మాజీలైన తుమ్మల-పొంగులేటి వర్గీయులుగా బీఆర్ఎస్ శ్రేణులు చీలాయి. ఈ చీలిక నూతన సంవత్సరం మొదటి రోజే బహిర్గతం అయింది. ఉమ్మడి జిల్లా కేంద్రం అయిన ఖమ్మం కేంద్రంగా ఈ ఇరువురు భవిష్యత్ రాజకీయాలు నడపడానికి నిశ్చయించుకోవడంతో మండలాలు వారీగా ఇరువర్గాలు ఆదివారం అక్కడికి తరలి వెళ్ళారు. అయితే ఈ రెండు వర్గా లకు ప్రస్తుత పాలక పక్షం సామాజిక వర్గం నాయకులే నేతృత్వం వహించడం గమనార్హం. అశ్వారావుపేట నుండి సీనియర్ నాయకులు, మోతుబరి అయిన దామెర కుమార్ మహీ పాల్ (కన్న నాయన)కోటగిరి సీతారామస్వామి నేతృత్వంలో సుమారు 25 కార్లలో తుమ్మల వర్గీయులు, జూపల్లి రమేష్ నేతృత్వంలో 30 కార్లలో పొంగులేటి వర్గీయులు ఖమ్మం తరలి వెళ్ళారు. అయితే వీరిరువురు మార్గం మధ్యలో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును కలిసి, పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి ఖమ్మం తరలడం గమనార్హం.



చంద్రుగొండ చంద్రుగొండ నుండి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఖమ్మంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే నూతన సంవత్సర వేడుకలకు బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తరలి వెళ్లారు.

ఇలా మెరుగుపరుచుకోండి...



కెరీర్‌లో త్వరగా ఎదగాలని ఎవరు కోరుకోరు. అయితే చేసే పనికి తగిన గుర్తింపు లభించకపోవడం, టెక్నాలజీలో వస్తోన్న మార్పులకు అనుగుణంగా విషయ పరిజ్ఞానం పెంపొందించుకోలేకపోవడం.. ఇలా కారణమేదైనా కొంతమంది కెరీర్ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టుగా ఉంటుంది. దాంతో చేస్తున్న ఉద్యోగంలో సంతృప్తి ఉండకపోగా.. పనిపై క్రమంగా ఆసక్తి తగ్గిపోతూ ఉత్పాదకత కూడా దెబ్బతింటుంది. మరి అలా జరగకూడదంటే కొన్ని అంశాల్లో మనల్ని మనం మెరుగుపరచుకోవాలంటున్నారు నిపుణులు. ఫలితంగా కెరీర్‌నూ పరుగులు పెట్టించ వచ్చంటున్నారు.

• ఉద్యోగమంటే రోజూ చేసే పనులే కాదు.. నిర్ణీత వ్యవధిలో పనికి సంబంధించిన కొన్ని లక్ష్యాలనూ నిర్దేశించుకోవాలంటున్నారు నిపుణులు. ఉదాహరణకు.. మీరు చేసే పనిలో కొత్త నైపుణ్యాలు నేర్చుకోవడం, సాంకేతిక విషయాల్లో పరిజ్ఞానం సంపాదించడం.. ఇలా మీరు ముందు ముందు ఏ అంశాలపై పట్టు సాధించాలనుకున్నారో వాటి కోసం కాస్త సమయం కేటాయించాలి. ఇది ప్రత్యక్షంగా మీకే కాదు.. పరోక్షంగా మీ ఉద్యోగానికీ ఉపయోగపడుతుంది. తద్వారా కెరీర్‌లో వేగంగా ఉన్నతి సాధించచ్చు.

• కెరీర్‌లో ఎదగాలంటే నిత్య విద్యార్థిగా ఉండడం ఎంతో ముఖ్యమన్న విషయం తెలిసిందే! అయినా చాలామంది ఈ విషయాన్ని నిర్లక్ష్యం చేస్తుంటారు. కెరీర్‌లో త్వరితగతిన అభివృద్ధి సాధించకపోవడానికి ఇదీ ఓ కారణమే అంటున్నారు నిపుణులు. అందుకే చేస్తున్న పనికి సంబంధించిన అంశాలపై పూర్తి పట్టు సాధించడం, అందులో వస్తోన్న మార్పుల్ని గ్రహించి వాటిపై పరిజ్ఞానం పెంచుకోవడం తప్పనిసరి అంటున్నారు. ఇలా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతూ ఉంటే పనిని మరింతగా ఆస్వాదించచ్చు. ఈ చురుకుదనమే మనల్ని అనుకున్నంత త్వరగా అందలమెక్కిస్తుంది.

• ఒకే సంస్థలో ఎక్కువ కాలం పాటు పనిచేయడం వల్ల ఉద్యోగంలో ఉన్నతిని సాధించలేమనుకుంటారు చాలామంది. అందుకే జీతభత్యాలు, ప్రమోషన్లు వెంటవెంటనే వచ్చే సంస్థలేంటో అన్వేషించి మరీ పదే పదే కంపెనీలు మారుతుంటారు. అయితే ఈ ఆలోచన తప్పంటున్నారు నిపుణులు. ఎందుకంటే ఒకే కంపెనీలో పనిచేసినా చురుగ్గా మనం ఎంచుకునే బాధ్యతలు, మనకున్న నైపుణ్యాలే మనల్ని ఉన్నత స్థితికి తీసుకెళ్తాయని చెబుతున్నారు. ఈ క్రమంలో కొత్త బాధ్యతల్ని స్వీకరించడానికి ఉత్సాహం చూపడం, ఓ సీనియర్‌గా కొత్తగా చేరిన ఉద్యోగుల్ని మీరు గైడ్ చేసే విధానం.. వంటివన్నీ మీ కెరీర్‌ని పరుగులు పెట్టించేవే!

• మన కెరీర్ అభివృద్ధిలో కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర కూడా కీలకమే అంటున్నారు నిపుణులు. అందుకే 'నా పనేదో సమయానికి పూర్తి చేసుకుంటే చాలు' అన్న ధోరణి వీడి.. బృందాన్ని కలుపుకొనిపోయే తత్వాన్ని అలవర్చుకోమంటున్నారు. మరీ, అత్యవసరమైతే పైఅధికారులు, బాస్ సలహాలు తీసుకోవడం, వారినీ మీ పనిలో భాగం చేయడం వల్ల పని పట్ల మీరు చూపించే ఉత్సాహం, మీ చురుకుదనం, ఆసక్తి.. వంటివన్నీ వారికి అర్థమవుతాయి. ఫలితంగా అటు పదోన్నతుల పరంగా, ఇటు జీతభత్యాల పరంగా మీ కెరీర్ పరుగులు పెట్టడం ఖాయం.

కాగితపు గుజ్జుతో కళారూపాలు

కాగితం మానవ జీవితంలో ప్రధానమైన వస్తువు. పూర్వం రాసుకోవడానికి తాళపత్ర గ్రంథాలు వాడుకునేవారు. కాగితం కనిపెట్టబడ్డాకే గ్రంథ రచనల పని సులవయింది. ప్రసిద్ధ రచయితల అమూల్య గ్రంథాలు తరతరాల ప్రజలకు అందుబాటులోకి వచ్చాయి. కాగితం మొక్కలోని సెల్యులోజ్ అనే పదార్థంతో తయారు చేస్తారు. పత్తి, జనపనార, వరి, లైనిన్ వంటి మొక్కలలోని సెల్యులోజ్ నుంచి కాగితాన్ని తయారు చేస్తారు. ఎక్కువగా వెదురు మొక్కల నార నుంచి కాగితాన్ని తయారు చేస్తారు. రాజుల కాలంలో పత్రాలు లేఖలు రాసుకోవడానికి గుడ్డ ముక్కలు వాడేవారు. కాగితాన్ని మొదటిసారిగా చైనాలోని చైలున్ అనే రాజోద్యోగి కనిపెట్టాడు. ఇతను పాత గుడ్డ పేలికలు, పాత చేపల వలలు, జనపనార చెత్తలతో కాగితం తయారు చేశాడు. హాన్ వంశపు రాజుల కాలంలో సాహిత్య విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు అభివృద్ధి చెందడానికి కాగితం ఉపయోగపడింది. తెల్ల కాగితం, పుస్తకాల కాగితం, మైనపు కాగితం, లిట్మస్ కాగితం, నూలు కాగితం అని రకరకాల కాగితాలున్నాయి. 1450లో ముద్రణాయంత్రం కనుక్కున్నాక కాగితం విలువ పెరిగింది. మనం ఈ రోజు కాగితం గుజ్జుతో చేసే బొమ్మల గురించి తెలుసుకుందాం...

చదివేసిన పాత న్యూస్‌పేపర్లతో ఎన్నో రకాల బొమ్మలు తయారు చేయబడుతున్నాయి. పాత న్యూస్ పేపర్లను చిన్న చిన్న ముక్కలుగా చింపి రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఇలా నానబెట్టిన కాగితం ముక్కలు, రాత్రంతా నానబెట్టిన మెంతులు కలిపి రోట్లో రుబ్బేవాళ్ళం. మా చిన్నప్పుడు ఇలా తయారైన గుజ్జుతో చిన్న గిన్నెలు తయారు చేసే వాళ్ళు. ఆ గిన్నెలో ముగ్గుపిండి పోసుకుని ముగ్గు గిన్నెగా వాడుకునే వారు. ఇంకా తోలు ఊడిపోయిన చేటలకు ఈ గుజ్జును పూసి ఎండలో ఎండబెట్టేవారు. అప్పుడు చేట నున్నగా తయారయి బియ్యం చెరుగుకోవడానికి బాగుంటుంది. ఇందులో కొద్దిగా పసుపు కూడా వాడేవారు. ఇంట్లో అమ్మా వాళ్ళు చేస్తుంటే చూసేదాన్ని. అదే కాగితపు గుజ్జుతో బొమ్మలు తయారు చేసి తిరణాలలో అమ్ముతుంటేవారు. ఇదొక కుటీర పరిశ్రమ.

ఏనుగు బొమ్మ చేద్దాం



కాగితపు గుజ్జు తీసుకుని ఏనుగు ఆకరాంలో మలుచుకుని పూర్తిగా ఎండలో ఎండబెట్టాలి. పూర్తిగా ఎండడానికి రెండు మూడు రోజులు పడుతుంది. ఎండలో ఎండాక దానికి రంగులు వేసుకోవాలి. ఏనుగు మీద అంబారీ ఉన్నట్టుగా తడిగా ఉన్నప్పుడే చీపురు పుల్లతో దిద్దాలి. అలాగే కండ్లు, తొండం మీత గీతల్ని గీయాలి. రంగులు వేసిన తర్వాత మరల ఎండలో ఎండబెట్టాలి. ఇప్పుడు చక్కని ఏనుగు బొమ్మ తయారు అవుతుంది. అద్దాల షెల్పులో పెడితే ఎంతో అందంగా కనిపిస్తుంది.

పూల కుండీలు



ప్లాస్టిక్ వినియోగం తగ్గడానికి ఇలాంటి ప్రకృతి సంబంధమైన కాగితపు గుజ్జుతో తయారైన బొమ్మలను ప్రోత్సహించవచ్చు. పగిలిపోయే పింగాణీ బొమ్మలకు బదులుగా షోకేసులను అలంకరించడానికి కాగితపు గుజ్జు బొమ్మలను వాడవచ్చు. మానవ రూపాలతో పాటుగా ఏనుగు, గుర్రం, పులి, జింక, జిరాఫీ, ఆవు, ఎద్దు, కుక్క వంటి జంతువులను తయారు చేసుకోవచ్చు. పిల్లలు ఆడుకోవడానికి కూడా ఎంతో ఉపయోగపడతాయి. ప్రస్తుతం ఇలాంటి పరిశ్రమలు ఆధునీకరించబడి మహిళల ఆభరణాలు, చెవిపోగులు, కీచైన్లు, బుట్టలు, పెన్నులు, పెన్సిళ్ళు, అగరబత్తీలు వంటివెన్నో తయారు చేస్తున్నారు. ఇప్పుడు మనం పూల కుండీలను తయారు చేద్దాం. కాగితపు గుజ్జులో ఫెవికాల్ కలిపి ముద్దగా చేసి ఉంచుకోవాలి. ఒక ప్లాస్టిక్ గిన్నెకు చుట్టూతా కాగితపు గుజ్జును మందంగా మెత్తాలి. కొద్దిగా ఆరిన తర్వాత చిలకలకు, చెట్లు వంటి మౌల్డుల సహాయంతో ఈ గుజ్జు మీద గట్టిగా వత్తినపుడు ఆయా ఆకారాలు కనిపించేలా వస్తాయి. అప్పుడు వాటిని బాగా ఎండబెట్టాక ఒక గిన్నెలా తయారవుతుంది. బయటివైపు నుంచి చెట్లు, లతలు, పూలు, చిలకలకు కనిపిస్తూ ఉంటాయి. వీటికి రంగులు వేసుకోవాలి. లేదంటే మొత్తం బంగారు రంగుతో స్ప్రే చేసుకున్నా కూడా బాగుంటుంది. దీనిలో పూల గుత్తుల్ని పెట్టుకుని పూల కుండీలా వాడుకోవచ్చు. లేదా దీనికి మూతను కూడా తయారు చేసుకుని జువెల్లరీ బాక్స్‌గా ఉపయోగించుకోవచ్చు.



వాల్‌హాంగింగ్ చేద్దాం

ఇందులో కూడా పూల గుత్తులు వచ్చేలా చేసుకోవచ్చు. ఒక అట్టను తీసుకుని దాని మీద కాగితపు గుజ్జును సమానంగా పరవాలి. పూర్వం కాగితం గుజ్జులో మెంతుల్ని వాడేవారు. కాని ఇప్పుడు ఫెవికాల్ వాడుతున్నారు. కాగితం ముక్కల పిండికి ఫెవికాల్, మెత్తని పొడిలాంటి ఆల్ పర్పస్ ఫ్లోర్‌ను కూడా కలపాలి. ఇలా తయారైన ముద్దను అట్టమీద పరిచాం కదా! బాగా నున్నగా రావడం కోసం చపాతీ చేసే కర్రతో గట్టిగా వత్తుకోవాలి. చుట్టూ ఉన్న పగుళ్ళను తీసేసి నున్నగా చేసుకోవాలి. దీని




మీద పెన్ను మూతతో గుచ్చుతూ పోతే గుండ్రంగా గీతలు పడుతుంటాయి. ఇదొక డిజైను అన్నమాట. దీనిమీద ఒక కుండీలా చేసుకోవాలి. ప్లాస్టిక్ బాటిల్‌ను అర్ధవృత్తాకారంలో కత్తిరించి దాని మీద కాగితపు గుజ్జును మెత్తాలి. నున్నగా అయ్యే వరకు చేతితో తట్టాలి. ఇప్పుడు డిజైను మీద దీనిని అతికించాలి. చుట్టూ బార్డర్ వలె చేసి అతికించాలి. ఇప్పుడొక పూల గుత్తిని తీసుకుని కుండీలా అతికించిన దాన్లో పెట్టాలి. పూల గుత్తిని పేపర్‌తో కానీ బుట్టలతో కానీ చేసుకోవచ్చు. దీని వెనుక భాగాన గోడకు తగిలించుకునే రింగును అతికించుకోవాలి.

అమ్మాయి బొమ్మ

కర్ర పుల్లలతో కానీ ఇనుప తీగలతో కానీ బేస్‌ను తయారు చేసుకోవాలి. ఇప్పుడు కాగితపు గుజ్జును తీసుకొని శరీరాకృతి వచ్చేలా పెట్టాలి. తల కోసం గుండ్రటి ముద్దను చేసుకుని పై భాగంలో అతికించాలి. అమ్మాయికి లంగా, ఓణీ వేద్దామా, చీర, జాకెట్ కడదామా నిర్ణయించుకోవాలి. దానికి తగ్గట్టుగా డిజైన్లు వచ్చే విధంగా చీపురు పుల్లలతో, పెయింటింగ్ బ్రష్ వెనక వైపుతో, పెన్సిల్‌తో గీసుకోవచ్చు. తల భాగంలో కండ్లు, ముక్కు, చెవులను పెట్టాలి. జుట్టు కోసం వేరేగా ఊలు ముక్కల్ని అతికించుకోవచ్చు. లేదంటే పేపర్ ముద్ద మీదనే జుట్టు ఉన్నట్టుగా గీతలు గీసుకోవాలి. మొత్తం ఆకృతి తయారైన తర్వాత రంగులు వేయడం మొదలు పెట్టాలి. బాగా ఆరిన తర్వాతే రంగులు వేయాలి.

పుష్పాంజలి బొమ్మలు

మౌల్డు లు తెచ్చుకుని ఏ బొమ్మనైనా చేయవచ్చు. పుష్పాంజలి అర్పించే బొమ్మల్లాంటివి రెండు తయారు చేసుకుని పెట్టు కుంటే బాగుంటుంది. అయితే దీని కోసం మౌల్డులు కావాలి. మా ఇంట్లో ఈ మౌల్డ్ లున్నాయి. అందుకే వీటిని చేశాను. చేత్తో పుష్పాలను పట్టుకొని స్వాగతం చెపుతున్నట్టుగా ఉండే బొమ్మలున్నాయి. ఇవి ప్లాస్టిక్‌వి. నా చిన్నతనంలో ముగ్గుల పోటీలో ప్రైజుగా ఇచ్చారు. వెనకంతా డొల్లగా ఉండటంతో నేను మౌల్డుగా వాడుకున్నాను. ఈ



డొల్లలో కాగితం గుజ్జును పూర్తిగా నింపి గట్టిగా వత్తాలి. అమ్మాయి జడ, చేతులు, పువ్వులు వంటివి చక్కగా వచ్చేందుకు గట్టిగా నొక్కాలన్నమాట. ఒకవేళ అక్కడ సరిగా రాకుంటే తర్వాత పెట్టుకోవాలి. మౌల్డులో నుంచి తీశాక కన్ను ముక్కు తీరు దిద్దుకోవాలి. ఆపై రంగులు వేసుకోవాలి. వీటిని ద్వారానికి రెండు వైపులా అమర్చుకుంటే బావుంటుంది.

– డాక్టర్ కందేపి రాణీప్రసాద్

రూపు రేఖలే మారిపోయాయి

(మొదటిపేజీ తరువాయి)

పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్టు చెప్పారు. రాబోయే 50 ఏండ్లను దృష్టిలో పెట్టుకొని నీటి సమస్య లేకుండా సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నారన్నారు. 2022 జనవరి 1న షేక్‌పెట్ ఫ్లై ఓవర్‌ను ప్రారంభించామని, ఇప్పుడు 2023 జనవరి 1న ప్రధాన ఫ్లై ఓవర్‌తో పాటుగా ర్యాంపు నిర్మాణం, అండర్ పాస్‌తో మొత్తం 3.3 కిలోమీటర్ల ఫ్లై ఓవర్‌ను ప్రారంభించినట్టు తెలిపారు. ఎస్ఆర్‌డీపీ ద్వారా 47 పనుల్లో ఇప్పటివరకు 34 పనులు పూర్తయ్యాయన్నారు. దాంతో నగరంలో 18వ ఫ్లై ఓవర్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఎస్ఆర్‌డీపీ ద్వారా రూ. 8 వేల కోట్ల వ్యయంతో చేపట్టినట్టు, మిగిలిన 11 ప్రాజెక్టులు 2023 చివరి వరకు పూర్తి చేయనున్నట్టు తెలిపారు సివరేజ్ కోసం 31 ఎస్‌టీపీలను రూ. 3885 కోట్ల వ్యయంతో చేపట్టినట్టు చెప్పారు. ప్రజా రవాణా మెరుగు కోసం ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ 70 కిలోమీటర్ల పొడవు గల ఎయిర్ పోర్ట్ మెట్రోకు శ్రీకారం చుట్టారన్నారు. అంతేకాకుండా నగరంలో 3 వేల ఎలక్ట్రికల్ మోటార్ వాహనాలను ఏర్పాటు చేస్తున్నట్టు రవాణా శాఖ మంత్రి తెలిపినట్టు కేటీఆర్ తెలిపారు. ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎస్ఆర్‌డీపీ ద్వారా 10 ఫ్లై ఓవర్లకు గాను 9 పూర్తయ్యాయన్నారు. తాగునీటి సమస్య లేకుండా 18 రిజర్వాయర్లు సీఎం కేసీఆర్ చేపట్టినట్టు, ప్రతి వార్డులో రూ. 150 కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. రోడ్ నెట్‌వర్క్ పెరగడం మూలంగా అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఫ్లై ఓవర్ కోసం భూసేకరణ సకాలంలో చేసిన డిప్యూటీ సిటీ ప్లానర్ గణపతి, రవీందర్ టీపీయస్‌ను విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీలు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వాణి దేవి, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్ శంకరయ్య, కార్పొరేటర్లు జగదీశ్వర్ గౌడ్, హమీద్ పటేల్, సింధు, నాగేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు సభలో మళ్లీతొక్కిసలాట

(మొదటిపేజీ తరువాయి)

గాయాలతో ప్రయివేటు ఆస్పత్రుల్లో చేరారు. మొత్తంగా 25 మంది గాయపడ్డారు. మృతుల్లో గుంటూరు ఎటిఅగ్రహారం ప్రాంతానికి చెందిన గోపిశెట్టి రమాదేవి (52), గుజ్జనగుండ్లకు చెందిన ఆసియా (34) ఉన్నారు. మరో మహిళ వివరాలు తెలియాల్సి ఉంది. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని కొంతమందికి కానుకలు పంపిణీ చేసి సభలో ప్రసంగించిన అనంతరం సాయంత్రం 6.30 గంటలకు వెళ్లిపోయారు. ఆయన వెళ్లిపోయిన కొద్దిసేపటికి నిర్వాహకులు కానుకలు పంపిణీ కొనసాగిస్తుండగా తొక్కిసలాట చోటు చేసుకుంది. బహిరంగ సభలో ఎక్కువమంది కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేసిన బారికేడ్లకు దగ్గరగా లారీని ఉంచి కానుకలు పంపిణీ చేస్తుండగా తొక్కిసలాట వల్ల బారికేడ్లు విరిగిపడ్డాయి. మహిళంతా కిందపడిపోగా ఒకరిపై మరొకరు పడడంతో ఊపిరాడక పలువురు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పంపిణీని నిలిపేసిన నిర్వాహకులు... అస్వస్థతకు గురైన వారిని ఆస్పత్రికి తరలించేందుకు ప్రయత్నించారు. ఈలోగా రమాదేవి అనే మహిళ అపస్మారక స్థితికి వెళ్ళారు. ఆమె ఛాతీపై ఒత్తిడి చేసి స్పృహలోకి తీసుకొచ్చేందుకు కొంతమంది ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. ఆమె మృతి చెందారు. తీవ్ర అస్వస్థతకు గురైన నలుగురిని గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జీజీహెచ్)కు తరలించారు. అక్కడ చికిత్స పొందే క్రమంలో ఇద్దరు మరణించారు. మిగతా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. ఘటన జరిగిన తర్వాత ఆ ప్రాంగణాన్ని పోలీసులు ఖాళీ చేయించారు. కాగా, నెల్లూరు జిల్లా కందుకూరులో గత నెల 28న చంద్రబాబు సభలో జరిగిన తొక్కిసలాటలో ఎనిమిది మంది మృతి చెందారు. ఈ సంఘటన మరవక ముందే మరో సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం.

కొత్త ఏడాది బండ బాదుడు

(మొదటిపేజీ తరువాయి)

ముంబయిలో రూ. 1721, కోల్‌కతాలో రూ. 1870కి ధరలు ఎగబాకాయి. ఇక హైదరాబాద్‌లో వాణిజ్య సిలిండర్ ధర రూ. 1798.5కి పెరిగింది. గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ ధరలు చివరకు ఆరు నెలల క్రితం, అంటే గతేడాది జులై 6న పెరిగాయి.

అందర్నీ కలిపేది పుస్తకమే

(మొదటిపేజీ తరువాయి)

స్వాగతించాలన్నారు. గత చరిత్ర నుంచి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలన్నారు. గూగుల్‌లో మనకు తెలిసిన సమాచారాన్ని పొందుపర్చాలన్నారు.

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ .. ఇంటర్ నెట్ వచ్చాక పిల్లల్లో వచ్చిన మార్పులు చూస్తుంటే ఆందోళన కలుగుతున్నదన్నారు. ఇలాంటి పుస్తక ప్రదర్శనలు వారి ప్రవర్తనల్లో మార్పు తెస్తాయని ఆకాంక్షించారు. తోటి మనుషులతో ఎలా మెలగాలి? వృద్ధులతో ఎలా వ్యవహరించాలి? పెద్దలను ఎలా గౌరవించాలి? అనే విలువలను నేర్పించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. హైదరాబాద్‌లోని వంద స్కూళ్లను పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుని పిల్లల్లో నైతిక విలువలు పెంచే విధంగా కృషి చేయాలన్నారు. తాము విద్యార్థులుగా ఉన్నప్పుడు ఏ భావజాలంపైనైనా చర్చోపచర్చలు చేసేవాళ్లమన్నారు. ఇప్పుడా పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రంథాలయాలను గ్రామస్థాయికి తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాల్లోనూ బుక్‌ఫెయిర్‌లు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.

హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షులు, తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మెన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ..కరోనా తర్వాత ఇంత పెద్ద సంఖ్యలతో మనుషులు కలుసుకున్నది బహుషా బుక్‌ఫెయిర్‌లోనేనన్నారు. పుస్తకాలు మనుషుల్లో వివేకాన్ని పెంచుతాయన్నారు. గతంతో పోలిస్తే యువ పాఠకుల సంఖ్య పెరిగిందని చెప్పారు. కరోనా కాలంలో పదివేలకు పైగా మంది యువకవులు రచనలు చేశారనే విషయాన్ని పుస్తక ప్రదర్శన ద్వారా తెలుసుకున్నామన్నారు. పుస్తక ప్రియుల సంఖ్య పెరుగుతున్నదని బుక్‌ఫెయిర్ నిరూపించిందని తెలిపారు. తెలంగాణ గ్రంథాలయ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్ మాట్లాడుతూ.. పుస్తకం చదవడం వల్ల వికాసం పెరుగుతుందన్నారు. పుస్తకం అమ్మబువ్వతో సమానమని



వ్యాఖ్యానించారు. ప్రతి ఇంట్లోనూ 50, 100 పుస్తకాలతోని చిన్న లైబ్రరీలను ఏర్పాటు చేసి పిల్లలతో చదివించాలన్నారు. బీసీ కమిషన్ చైర్మెన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ.. మన తెలంగాణ సాహిత్య పరిమళాలు నలుదిశలా తీసుకెళ్లేందుకు హైదరాబద్ పుస్తక ప్రదర్శన ఎంతో కృషిచేస్తోందన్నారు. గులాంగిరి నవల తనను ప్రభావితం చేసిందన్నారు. ఉన్నత విద్యామండలి చైర్మెన్ లింబాద్రి మాట్లాడుతూ..జ్ఞాన సమాజాన్ని నిర్మించడంలో పుస్తకానిది కీలక పాత్ర అన్నారు. ఈ సభలో రాష్ట్ర విద్యా సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి, పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మెన్ సోమా భరత్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ అంగ్ల విభాగ అచార్యులు కొండా నాగేశ్వర్, బుక్ ఫెయిర్ కోశాధికారి రాజేశ్వర్‌రావు, కార్యదర్శి శతికాంత్ భారతి, బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయా చంద్ర మోహన్, నారాయణ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ వాసు, తదితరలు పాల్గొన్నారు.

ఎర్రజెండానే ప్రజల గొంతుక

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్


ఎర్రజెండానే ప్రజల గొంతుక అని తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరు గౌరిశంకర్ చెప్పారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి నిరంతం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతున్నారని గుర్తు చేశారు. పేద ప్రజలపక్షాన 45 ఏండ్లుగా ఎర్రజెండా పట్టుకుని ముందుకు సాగుతున్నారని చెప్పారు. అనేక ప్రజాసమస్యలను అసెంబ్లీ వేదికగా ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఇప్పుడు నిశ్శబ్దం చాలా ప్రమాదకస్థాయిలో ఉందనీ, ఈ నేపథ్యంలో ప్రశ్నించడం రావాలన్నారు. నిశబ్దం చాల ప్రమాదకరమన్నారు. ప్రజల్లో నుంచి ఒక గాంధీ, ఒక భగత్‌సింగ్ రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ 35వ బుక్‌ఫెయిర్‌లో సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి రచించిన 'ప్రజల గొంతుక' రాజకీయ సామాజిక వ్యాసాలు– అసెంబ్లీ ప్రసంగాలు అనే పుస్తకాన్ని నవతెలంగాణ జనరల్ మేనేజర్ వాసు, బుక్ ఫెయిర్ ఉపాధ్యక్షులు కోయ చంద్రమోహన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ డైరెక్టర్ రాజేందర్‌రెడ్డితో కలిసి జూలూరు ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ప్రజల గురించి మాట్లడకపోతే పెట్టుబడిదారుల రాజ్యం వస్తుందనీ, ఇది సమాజానికి అత్యంత ప్రమాదకరమని చెప్పారు. కవి యాకుబ్ మాట్లడుతూ మనం స్వేచ్ఛగా ఉన్నామంటే ఎర్రజెండ పోరాటాల ఫలితమేనన్నారు. రచయిత జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ తాను మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉండి అనేక ప్రజా ఉద్యమాల్లో భాగస్వామ్యమైన విషయాన్ని పుస్తకంలో పొందుపరిచినట్టు తెలిపారు. ప్రజాసమస్యలను అటు అసెంబ్లీలోనూ ఇటు ఉద్యమాల్లోను ప్రజాసమస్యలను ప్రస్తావించి, పరిష్కరించిన అంశాలను పుస్తకంలో రాసినట్టు తెలిపారు. పాలక వర్గాలు బడ్జెట్‌లో కేటాయింపులు చేస్తున్నప్పటికీ వాటిని సరైన పద్ధతుల్లో ఖర్చు చేయని వైనాన్ని ప్రభుత్వాల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారించాలని కోరామన్నారు. తాను అసెంబ్లీలో గంటల తరబడి మాట్లాడిన మాటలను తన ప్రజల గొంతుగా పుస్తకంలో పేర్కొన్నట్టు తెలిపారు.

తాగుతూ...తూలుతూ...

(మొదటిపేజీ తరువాయి)

శక్తిని నిర్వీర్యం చేస్తున్నది. ప్రభుత్వాలు మద్యాన్నే ప్రధాన ఆదాయ వనరుగా చూస్తుండటమే దీనికి ప్రధాన కారణంగా కనిపిస్తున్నది. కేవలం ఆరు రోజుల్లో రాష్ట్రంలో 1,111.29 కోట్ల విలువైన మద్యాన్ని రికార్డు స్థాయిలో తాగేశారు. ఆదివారం రోజు జనవరి 1 రావడంతో గ్రామ దేవత ఆలయాల వద్ద 'వేటలు' తెగిపడ్డాయి. సెంటిమెంటును సంతోషంతో నింపేందుకు మద్యానికి ప్రాధాన్యత ఇచ్చారు. డిసెంబర్ 31వ తేదీ అర్ధరాత్రిని యువతరం మద్యంతో సెలబ్రేట్ చేసుకుంది. అమ్మకాలు భారీగా పెరగడంతో ఆబ్కారీ శాఖ వార్షిక ఆదాయ లక్ష్యాలకు చేరువైంది. డిసెంబరు 30న అత్యధికంగా రూ.254 కోట్లు, 31న రూ.216 కోట్లు విలువైన మద్యం అమ్ముడైనట్టు ఆబ్కారీ శాఖ తెలిపింది.

గత ఏడాది (2021) డిసెంబరు 31వ తేదీన రూ.171.93 కోట్లు విలువైన మద్యం విక్రయాలు జరిగాయి. ఈ ఏడాది అంతకుమించి (రూ.216 కోట్లు) రూ.44 కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగినట్టు ఆబ్కారీ శాఖ గణాంకాలు పేర్కొన్నాయి.



నూతన సంవత్సర వేడులక సందర్భంగా మద్యం విక్రయ వేళలను ప్రభుత్వం పొడిగించిన విషయం తెలిసిందే. డిసెంబరు 31వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు మద్యం దుకాణాలు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతిచ్చింది. అదేరోజు రాత్రి ఒంటి గంట వరకు ఈవెంట్ల నిర్వహణకు ప్రత్యేక అనుమతులు ఇచ్చింది. ఇవన్నీ మద్యం విక్రయాలు పెరిగి, ప్రభుత్వానికి ఆదాయం పెరిగేందుకు ఉపయోగపడ్డాయి.

ప్రపంచం వ్యాపార సమ్మేళనాల్లో నుమాయిష్ ఒకటి

(మొదటిపేజీ తరువాయి)

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజి పెరుగుతున్నదని వివరించారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా దేశ నలుదిక్కుల నుంచి అన్ని రాష్ట్రాల వ్యాపారాలు ఇక్కడ స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. సాధారణ ప్రజల మద్ధతుతో నుమాయిష్ ఇంతటి ఉదాత్తమైన స్థానానికి చేరుకుందన్నారు. సొసైటీ కార్యవర్గం అంకితభావంతో పని చేయడం ద్వారానే ఇది సాధ్యమైందన్నారు. వ్యాపారం, వినోదం అందించడంతోపాటు ఎగ్జిబిషన్ సొసైటీ మానవత్వంతో మంచి కార్యక్రమాలు చేపడుతుందని అభినందించారు. వివిధ రాష్ట్రాలు తిరగాలనీ, అక్కడి సంస్కృతులను, ఆహారాన్ని రుచి చూడాలని అనుకునే వాళ్లకు నుమాయిష్ మంచి వేదిక అన్నారు. కోవిడ్ సమయంలో తమ ఉద్యోగులకు పూర్తి జీతాలు ఇచ్చి ఆదుకుందని తెలిపారు. వివిధ రకాల సంప్రదాయ ఉత్పత్తుల స్టాళ్లతో ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను మినీ భారత దేశంగా మార్చారని చెప్పారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన స్టాల్స్ నిర్వహకుల ఆరోగ్యం పట్ల ఎగ్జిబిషన్ సొసైటీ దృష్టి సారించాలని కోరారు. వారంతా మన రాష్ట్రానికి వచ్చిన అతిథులనీ, వారికి అవసరమైన ఆరోగ్య సంరక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. అందుకోసం ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు, మున్సిపల్, జీహెచ్ఎంసీ, ఆర్అండ్‌బీ, అగ్నిమాపక శాఖ, విద్యుత్... తదితర విభాగాలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భారత్‌లో పెరిగిన నిరుద్యోగం

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేశారు. అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం, రానున్న కరోనా విపత్తు వేళ దేశంలోని లక్షలాది మంది యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను చూపడం మోడీ సర్కారు ముందున్న అతిపెద్ద సవాల్ అని వారు అన్నారు. 2024లో దేశంలో రానున్న సాధారణ ఎన్నికల్లో దీని ప్రభావం పడనున్నదనీ, బీజేపీ ప్రభుత్వానికి ఇది ప్రతికూలంగా మారనున్నదని తెలిపారు.

దేశంలో నిరుద్యోగం విషయంలో ప్రతిపక్షాలు ఇప్పటికే మోడీ సర్కారు తీరును ప్రజల ముందుంచుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీ ఇప్పటికే తన 'భారత్ జోడో' యాత్ర పేరిట కన్యాకుమరి నుంచి జమ్మూకాశ్మీర్‌లోని శ్రీనగర్ వరకు మార్చ్‌ను కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా, మోడీ సర్కారు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మోడీ సర్కారును ప్రశ్నిస్తున్నారు. భారత్ దృష్టి కేవలం జీడీపీపై నుంచి ఉద్యోగ, ఉపాధి కల్పనలో వృద్ధికి మారాలని రాహుల్ సూచించారు. ముఖ్యంగా, దేశంలో పెరుగుతున్న అధిక దరలు, నిరుద్యోగం, బీజేపీ విభజన రాజకీయాలపై రాహుల్ ఫోకస్ పెడుతూ ముందుకు సాగుతున్నారు. కేంద్రంలోని మోడీ సర్కారు తీరు పట్ల అసంతృప్తితో ఉన్న సాధారణ ప్రజలు, యువత, విద్యార్థులు, నిరుద్యోగుల నుంచి రాహుల్ యాత్రకు మంచి స్పందన లభిస్తున్నది.

ఆందోళనలో రైతాంగం.. ఎరువులు కొనలేం

(మొదటిపేజీ తరువాయి)

పెరిగాయి. గత ఖరీఫ్‌కు ఈ ఏడాది ఖరీఫ్‌కు పెరుగుదల 30 శాతం నుంచి 94 శాతం వరకు ఉంది. ఎంవోపీ బస్తా రూ.875 నుంచి 1,700 అయింది. 20-20-0 రేటు రూ.975 నుంచి 1,470 అయింది. 28-28-0 ధర రూ.1,275 నుంచి 1,700 అయింది. 14-35-14 రేటు రూ.1,275 ఉన్నది కాస్తా 1,700 అయింది. ఫలితంగా ఈ ఎరువుల వినియోగాన్ని రైతులు తగ్గించుకున్నట్టు విక్రయాల గణాంకాలు తెలుపుతున్నాయి. ఇదిలా ఉండగా, కేంద్రం సబ్సిడీ ఇచ్చి ధరలు నిర్ణయించే యూరియా బస్తా రూ.268 కే లభిస్తుండటంతో యూరియా సేల్స్ గత ఏడాది కంటే స్వల్పంగా పెరిగాయి. డీఏపీ బస్తాపై సబ్సిడీ పోను నిరుడు రూ.1,200కి లభించింది. ఈ ఏడాది రూ.1,350 అయ్యింది. కాంప్లెక్స్ ధరలతో పోల్చితే డీఏపీ రేటు తక్కువ కావడంతో ఆ ఎరువు అమ్మకాలు పెరిగాయి. రైతులు కోరుకున్న ఎరువులు అందుబాటు ధరల్లో దొరకపోవడం, సరఫరాలో ఇబ్బందులు, కృత్రిమ కొరత కూడా ఎరువుల వినియోగం తగ్గుదలకు కొంత వరకు కారణమని చెబుతున్నారు.



ఇక కొత్తగా..!

- మెరుగ్గా క్రికెటర్ల వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్
- ఎన్‌సీఏ, ఐపీఎల్ ప్రాంచైజీల ఉమ్మడి పర్యవేక్షణ

బీసీసీఐ సమీక్షా సమావేశంలో నిర్ణయం

NATIONAL CRICKET ACADEMY

భారత క్రికెట్‌ను నిలకడగా వేధిస్తోన్న గాయాల బెడద, ఫిట్‌నెస్ సమస్యలకు చెక్ పెట్టేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) ఎట్టకేలకు నడుం బిగించింది. స్వదేశంలో ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ సహా ఐసీసీ టెస్టు చాంపియన్‌షిప్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాదికి పక్కా ప్రణాళిక రూపొందించింది. ఆటగాళ్ల గాయాల బెడదను నియంత్రించేందుకు ఎన్‌సీఏ, ఐపీఎల్ ప్రాంచైజీలు కలిసి పని చేయనుండగా.. వన్డే వరల్డ్‌కప్ కోసం 20 మందితో కూడిన ఆటగాళ్లను బోర్డు ఖరారు చేసినట్టు సమాచారం.

నవతెలంగాణ-ముంబయి

దిద్దుబాటు చర్యలు

2022 ఏడాది భారత క్రికెట్‌కు చేదుగా గడిచింది. చిరస్మరణీయ విజయాల కంటే చేదు పరాజయాలే ఎక్కువగా పలకరించాయి. 2023 వన్డే వరల్డ్‌కప్‌కు ఆతిథ్యం ఇవ్వనున్న బీసీసీఐ.. కొత్త ఏడాదిని సమీక్షా సమావేశంతో మొదలుపెట్టింది. దక్షిణాఫ్రికాలో టెస్టు సిరీస్ ఓటమి, ఇంగ్లాండ్ చేతిలో ఐదో టెస్టు పరాజయం, ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో సెమీఫైనల్లోనే నిష్క్రమణ, తాజాగా బంగ్లాదేశ్ చేతిలో వన్డే సిరీస్‌లో పరాభవం బీసీసీఐ సమీక్షా సమావేశంలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. చీఫ్ కోచ్ రాహుల్ ద్రవిడ్, కెప్టెన్ రోహిత్ శర్మ, చీఫ్ సెలక్టర్ చేతన్ శర్మలు సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. బీసీసీఐ అధ్యక్షుడు రోజర్ బిన్నీ, కార్యదర్శి జై షాలతో పాటు ఎన్‌సీఏ చీఫ్ వీవీఎస్ లక్ష్మణ్ సైతం ఈ భేటిలో ఉన్నారు.





ఫిట్‌నెస్ నిలిపేదెలా? :

సమీక్షా సమావేశంలో పరాజయాలకు దారితీసిన కారణాలతో పాటు క్రికెటర్ల ఫిట్‌నెస్, గాయాల బెడదపై ప్రధానంగా చర్చ నడిచినట్టు తెలిసింది. కెప్టెన్ రోహిత్ శర్మ సహా కీలక ఆటగాళ్లు గాయాలతో జట్టుకు దూరమయ్యారు. జశ్‌ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలు ఐసీసీ టీ20 ప్రపంచకప్‌కు దూరమయ్యారు. దీపక్ చాహర్ గత ఏడాది అంతా ఆటకు దూరంగా ఉన్నాడు. బీసీసీఐ వార్షిక కాంట్రాక్టు కలిగిన క్రికెటర్లు గాయాల బారిన పడకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్‌మ్యాప్‌పై చర్చ నడిచింది. జాతీయ జట్టుకు ప్రాతినిథ్యం వహించే ఆటగాడు 100 శాతం ఫిట్‌నెస్‌తో ఉండాలని జట్టు మేనేజ్‌మెంట్ కోరుకుంటున్నట్టు కెప్టెన్ రోహిత్ తెలిపాడు.

ఎన్‌సీఏ, ప్రాంచైజీలు జట్టుగా..! :

2023 భారత క్రికెట్‌కు అత్యంత కీలకం. కాసులు కురిపించే ఐపీఎల్‌తో పాటు జాతీయ జట్టు చరిష్మా పెంచేందుకు వన్డే వరల్డ్‌కప్ ముందున్నాయి. ఐపీఎల్‌లో ఆడుతూ కీలక ఆటగాళ్లు గాయపడి, వరల్డ్‌కప్‌కు దూరమైతే బోర్డుపై తీవ్ర విమర్శలు వచ్చే ప్రమాదం ఉంది. ఆతిథ్య జట్టుగా ప్రథమ ప్రాధాన్య ఆటగాళ్లనే బరిలోకి దింపేందుకు బోర్డు నిశ్చయంగా ఉంది. అందుకే ఈ సీజన్ నుంచి భారత క్రికెటర్ల ఫిట్‌నెస్, పని భారం పర్యవేక్షణను జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ), ఐపీఎల్ ప్రాంచైజీలు ఉమ్మడిగా చూసుకోనున్నాయి. ఈ మేరకు బీసీసీఐ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. జాతీయ జట్టు ప్రణాళికల్లో ఉన్న ఆటగాళ్లకు ఫిట్‌నెస్, వర్క్‌లోడ్ రోడ్‌మ్యాప్‌ను ఎన్‌సీఏ ప్రత్యేకంగా సిద్ధం చేసింది. ఇప్పుడు ఈ ప్రక్రియలో ఐపీఎల్ ప్రాంచైజీలు సైతం భాగస్వామ్యం కానున్నాయి.

కొత్తగా డెక్సా స్కాన్స్ :

జాతీయ జట్టులో చోటు దక్కించుకునేందుకు సత్తా చాటితే చాలదు, ఫిట్‌నెస్ సైతం ఉండాలని విరాట్ కోహ్లి నాయకత్వంలో ఓ నిబంధన ప్రవేశపెట్టారు. ఆ రూల్ కారణంగా కొందరు జాతీయ జట్టుకు ఎంపికైనా ఫిట్‌నెస్ పరీక్షలో విఫలమై జట్టుకు దూరమయ్యారు. జట్టు ఎంపిక ప్రక్రియలో ప్రామాణిక ఫిట్‌నెస్ పరీక్ష యోయో టెస్టును మళ్లీ ప్రవేశపెట్టనున్నారు. యోయో టెస్టుకు అదనంగా డెక్సా స్కాన్స్‌ను కొత్తగా తీసుకురానున్నారు.

యోయో టెస్టులో ఆటగాడి ఫిజికల్ ఫిట్‌నెస్ స్థాయికి తేల్చుతారు. డెక్సా స్కాన్ టెస్టులో ఆటగాడి సైంటిఫిక్ ఫిట్‌నెస్ స్థాయిని నిర్ధారిస్తారు. డెక్సా స్కాన్‌తో.. ఎముక ఆరోగ్యం, కండరాల ఆరోగ్యం, శరీరంలో కొవ్వు శాత, ఎముక-కండరాల నిష్పత్తి వంటి వివరాలు తెలుస్తాయి. ఈ నివేదికతో గాయాల బారిన పడే ప్రమాదం ఉన్న క్రికెటర్లను గుర్తించి, రిహాబిలిటేషన్‌లో ఉంచుతారు.

దేశవాళీ అనుభవం



జాతీయ జట్టు ఎంపికకు తొలినాళ్లలో ఐపీఎల్ ప్రదర్శన పెద్దగా పరిగణనలోకి తీసుకునేవారు కాదు. కానీ ఇటీవల కాలంలో ఓ ఐపీఎల్ సీజన్‌లో రాణిస్తే జాతీయ జట్టులో చోటు సంపాదించటం తేలిక అవుతుంది. అదే దేశవాళీ సీజన్‌లో మెరిసిన ఆటగాళ్లకు అంత ప్రాముఖ్యత దక్కటం లేదు. ఐపీఎల్ మెరుపులతో జాతీయ జట్టులోకి వచ్చిన క్రికెటర్లు ఫిట్‌నెస్‌ను సైతం వేగంగా కోల్పోతున్నారు. కొంతమంది క్రికెటర్లు దేశవాళీ క్రికెట్ కంటే ఐపీఎల్ సీజన్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్టు సైతం బోర్డు దృష్టిలో వచ్చింది. దీంతో జాతీయ జట్టు ఎంపిక కొలమానాల్లో విశేష దేశవాళీ సర్క్యూట్ అనుభవం తప్పనిసరి చేసింది బోర్డు. ఏదో ఒక ఫార్మాట్ కాకుండా, అన్ని ఫార్మాట్లలోనూ దేశవాళీ క్రికెట్‌లో ఆడాలని నిబంధనలు పెట్టింది. దేశవాళీ క్రికెట్ ప్రాముఖ్యతను మరింత పెంచేందుకు ఈ ప్రతిపాదన దోహదం చేయగలదు.

20 మందితో ప్రాబబుల్స్?!



బీసీసీఐ సమీక్షా సమావేశంలో 2023 ఐసీసీ వన్డే వరల్డ్‌కప్ రోడ్‌మ్యాప్‌పై చర్చించినట్టు బోర్డు స్పష్టంగా తెలిపింది. కానీ, ఈ సమావేశంలో మరో కీలక నిర్ణయం సైతం తీసుకున్నట్టు బోర్డు వర్గాలు చెబుతున్నాయి. స్వదేశంలో జరుగనున్న మెగా ఈవెంట్‌కు 20 మందితో కూడిన ఉత్తమ ఆటగాళ్లను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది వన్డే ఫార్మాట్‌లో ఈ 20 మంది ఆటగాళ్లను రొటేషన్ పద్ధతిలో ఆడించే ఆలోచన కనిపిస్తోంది. జట్టులో ప్రతి స్థానానికి అంతే మెరుగైన ప్రత్యామ్నాయం అందుబాటులో ఉంచేందుకు బీసీసీఐ ఈ ఆలోచనను తెరపైకి తీసుకొచ్చినట్టు తెలుస్తోంది.

సీఏసీ తొలి భేటీ!

బీసీసీఐ కొత్తగా నియమించిన క్రికెట్ సలహా కమిటీ (సీఏసీ) సమావేశమైంది. అశోక మల్హోత్రా, జతిన్ పరంజిపె, సులక్షణ నాయక్‌లతో కూడిన క్రికెట్ సలహా కమిటీ తొలి సమావేశం నిర్వహించింది. నూతన సెలక్షన్ కమిటీ సభ్యులను ఈ కమిటీ ఎంపిక చేయనుంది. వెంకటేశ్ ప్రసాద్, శ్రీధరన్ శరత్, ముకుంద్ పర్మార్, సలీల్ అంకోలా, రీతిందర్ సింగ్ సోధి, శివ సుందర్ దాస్, రిజ్వాన్ శంశద్‌లు సెలక్షన్ కమిటీ రేసులో ముందున్నారు. క్రికెట్ సలహా కమిటీ త్వరలోనే సీనియర్ సెలక్షన్ కమిటీ ఎంపిక చేయనుంది. న్యూజిలాండ్‌తో వైట్‌బాల్ సిరీస్‌కు నూతన సెలక్షన్ కమిటీ జట్లను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది.


నిలకడగా పంత్ ఆరోగ్యం

క్రికెటర్‌కు ప్లాస్టిక్ సర్జరీ



డెహ్రాడూన్ : భారత యువ క్రికెటర్ రిషబ్ పంత్ ఆరోగ్యం నిలకడగా ఉంది. ఐదుగురు వైద్యుల బృందం రిషబ్ పంత్‌కు మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ఎడమ కన్ను వద్ద గాయానికి ప్లాస్టిక్ సర్జరీ చేసినట్టు డిడీసీఏ (ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్) అధికారులు వెల్లడించారు. శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో రిషబ్ పంత్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. రిషబ్ పంత్ ఆరోగ్య పరిస్థితిని బీసీసీఐ అధికారులు పర్యవేక్షిస్తున్నా.. డిడీసీఏ సైతం తమ అధికారులను ఆసుపత్రికి పంపించింది. పంత్ కుటుంబ సభ్యులతో పాటు డిడీసీఏ అధికారులు ఆసుపత్రిలోనే ఉంటున్నారు. ఇదిలా ఉండగా, రోడ్డు ప్రమాదం అనంతరం పంత్‌ను కాపాడిన బస్ డ్రైవర్ సుశీల్ కుమార్, కండక్టర్ పరమ్‌జీతలను గణతంత్ర దినోత్సవం సందర్భంగా సన్మానించేందుకు ఉత్తరాఖాండ్ ప్రభుత్వం నిశ్చయించింది!.

ప్రీ క్వార్టర్స్‌లో హుసాముద్దీన్



జాతీయ బాక్సింగ్ చాంపియన్‌షిప్స్


న్యూఢిల్లీ : తెలంగాణ స్టార్ బాక్సర్ మహ్మద్ హుసాముద్దీన్ నాకౌట్ పంచ్ విసిరాడు. హిసార్ వేదికగా జరుగుతున్న జాతీయ ఎలైట్ మెన్స్ బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో హుసాముద్దీన్ ప్రీ క్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించాడు. డ్రా ప్రకారం తొలి రౌండ్లో హుసాముద్దీన్‌కు బై లభించింది. పురుషుల 57 కేజీల విభాగం రెండో రౌండ్ బౌట్‌లో నిజామాబాద్ చిన్నోడు 5-0తో అస్సాం బాక్సర్‌పై ఏకపక్ష విజయం నమోదు చేశాడు. ప్రీ క్వార్టర్‌ఫైనల్లో మిజోరాం బాక్సర్‌తో హుసాముద్దీన్ పోటీపడనున్నాడు.

వార్మప్ మ్యాచ్ అక్కర్లేదు

కంగారూ కోచ్ మెక్‌డొనాల్డ్



సిడ్నీ: భారత్‌తో బోర్డర్-గవాస్కర్ టెస్టు సిరీస్ ముంగిట వార్మప్ మ్యాచుల అవసరం లేదని ఆస్ట్రేలియా కోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ అన్నాడు. భారత్, ఆసీస్ సిరీస్ ఫిబ్రవరి 9 నుంచి ఆరంభం కానుంది. వారం రోజుల ముందుగానే కంగారూ జట్టు భారత్‌కు చేరుకోనుంది. పాక్‌పై టెస్టు సిరీస్‌నూ వార్మప్ అవసరం లేకుండానే నెగ్గామని మెక్‌డొనాల్డ్ గుర్తు చేశాడు. చివరగా 2003లో భారత్‌లో ఆసీస్ టెస్టు సిరీస్ విజయం సాధించింది. ఇక, సిడ్నీ టెస్టులో సఫారీలపై ఐదుగురు బౌలర్లతో బరిలోకి దిగాలని ఆసీస్ మాజీ కెప్టెన్ మార్క్ టేలర్ సూచించారు. ఐదుగురు బౌలర్ల ఫార్ములాతో భారత్‌తో టెస్టు సవాల్ సన్నద్ధతకు ఉపయుక్తమని టేలర్ అన్నారు.



బాలకృష్ణ, శ్రుతిహాసన్

మాస్ మొగుడు.. సందడి షురూ

బాలకృష్ణ కథానాయకుడిగా గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న చిత్రం 'వీరసింహారెడ్డి'. ఈ సినిమా సంక్రాంతి కానుకగా ఈ నెల 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నెల 6న ఒంగోలులో నిర్వహించనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఈ చిత్ర థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నారు. అంతకంటే ముందు ఈ చిత్రంలోని 4వ చివరి పాట- 'మాస్ మొగుడు..' లిరికల్ వీడియో ఈనెల 3వ తేదీ సాయంత్రం 7:55 గంటలకు విడుదల కానుంది. బాలకృష్ణ, శ్రుతి హాసన్ రాకింగ్ కెమిస్ట్రీని చూపించే పోస్టర్ ద్వారా సాంగ్ డేట్‌ని ప్రకటించారు. బాలకృష్ణ ట్రెడిషనల్ వేర్‌లో రాయల్‌గా కనిపించగా, శ్రుతి హాసన్ ట్రెండీ డ్రెస్‌లో గ్లామర్‌గా కనిపిస్తోంది. ఈ పాట తమన్ మార్క్ మాస్ నంబర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రంలో దునియా విజయ్, వరలక్ష్మి శరత్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ ఈ చిత్రాన్ని భారీగా నిర్మిస్తున్నారు అని చిత్ర బృందం తెలిపింది.

ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: గోపీచంద్ మలినేని, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై రవిశంకర్, సంగీతం: తమన్, డిఓపీ: రిషి పంజాబీ, ఎడిటర్: నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్: ఏఎస్ ప్రకాష్, డైలాగ్స్: సాయి మాధవ్ బుర్రా, లిరిక్స్: రామజోగయ్య శాస్త్రి, ఫైట్స్: రామ్-లక్ష్మణ్, వెంకట్, సిఈవో: చిరంజీవి (చెర్రీ), ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చందు రావిపాటి, లైన్ ప్రొడ్యూసర్: బాల సుబ్రమణ్యం కెవివి.

భిన్న కథతో అమిగోస్



కళ్యాణ్ రామ్

'బింబిసార'తో బ్లాక్ బస్టర్ హిట్ సాధించి బాక్సాఫీస్ దగ్గర సత్తా చాటిన నందమూరి కథానాయకుడు కళ్యాణ్ రామ్. ఆయన మరో డిఫరెంట్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను మెప్పించడానికి సిద్ధమవుతున్నారు. కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన చిత్రాలు, విలక్షణమైన పాత్రలతో మెప్పించటానికి కళ్యాణ్ రామ్ ఆసక్తి చూపిస్తుంటారు. తనదైన పంథాలో ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'అమిగోస్'.

డెబ్యూ డైరెక్టర్ రాజేంద్ర రెడ్డితో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రం టైటిల్ వినగానే అందరినీ ఆకట్టుకుంది. అమిగోస్ అంటే ఫ్రెండ్‌ను పిలిచే స్పానిష్ పదం.

ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన కళ్యాణ్ రామ్ పోస్టర్‌కు చాలా మంచి స్పందన వచ్చింది. కాగా.. న్యూ ఇయర్ సందర్భంగా ఈ మూవీ నుంచి నందమూరి కళ్యాణ్ రామ్ లుక్ మరో పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆయన మీసాలు తిప్పుకుని స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. తన పాత్ర పేరు సిద్ధార్థ్ అని పోస్టర్‌లో తెలుస్తుంది. దానిపై మనిషిని పోలిన మనిషి అని అర్థం వచ్చేలా డోపల్ గ్యాంగర్ అని రాశారు. దానికి వెనుక అసలు విషయం తెలియాలంటే మాత్రం సినిమా రిలీజ్ వరకు ఆగాల్సిందేంటున్నారు దర్శక, నిర్మాతలు. కళ్యాణ్ రామ్ సరసన ఆషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్ర నిర్మాణం ఫైనల్ స్టేజ్‌కు చేరుకుంది. దీంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలతోనూ టీమ్ బిజీగా ఉంది.

ఈ సినిమాను ఫిబ్రవరి 10న గ్రాండ్ లెవల్లో విడుదల చేస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు: నవీన్ ఎర్నేని, వై.రవి శంకర్, రచన, దర్శకత్వం: రాజేంద్ర రెడ్డి, సంగీతం: జిబ్రాన్, సినిమాటోగ్రఫీ: సౌందర్ రాజన్.ఎస్, ప్రొడక్షన్ డిజైనర్: అవినాష్ కొల్ల, ఎడిటర్: తమ్మిరాజు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: హరి తుమ్మల, కొరియోగ్రాఫర్: శోభి, ఫైట్ మాస్టర్స్: వెంకట్, రామ్ కిషన్, పాటలు: స్వర్గీయ శ్రీ వేటూరి, రామజోగయ్య శాస్త్రి, రెహమాన్, సి.ఇ.ఓ: చెర్రీ.

నవచిత్రం

కస్టడీ ఫస్ట్ గ్లింప్స్ అదుర్స్



నాగ చైతన్య

అక్కినేని నాగ చైతన్య, వెంకట్ ప్రభు క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం రెండు నెలల క్రితమే సెట్స్ పైకి వెళ్లింది. 'కస్టడీ' (ఎ వెంకట్ ప్రభు హంట్ అనేది ట్యాగ్‌లైన్) అనే టైటిల్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కృతిశెట్టి కథానాయికగా నటిస్తోంది. అరవింద్ స్వామి విలన్ పాత్రలో నటిస్తుండగా, ప్రియమణి పవర్ ఫుల్ పాత్రలో కనిపించనుంది. సంపత్ రాజ్, శరత్ కుమార్, ప్రేమ్ జీ, వెన్నెల కిషోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఇటివలే ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ డేట్‌ని ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా మే 12న విడుదలవుతోంది. గ్రాండ్‌గా న్యూ ఇయర్ 2023కి స్వాగతం పలుకుతూ.. ఆదివారం మేకర్స్ ఒక స్పెషల్ గ్లింప్స్‌ని రిలీజ్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన ఈ మొదటి గ్లింప్స్‌లో ప్రేక్షకులను, నాగ చైతన్య అభిమానులను ఎగ్జైట్ చేసే అన్ని అంశాలు ఉన్నాయి.

నాగ చైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో ఇదొకటి. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన తారాగణం, అద్భుతమైన సాంకేతిక బృందం ప్రస్తుతం చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. అత్యున్నత నిర్మాణ విలువలు, సాంకేతిక ప్రమాణాలతో ఈ సినిమా రూపొందుతోంది. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ని పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. అబ్బూరి రవి డైలాగ్స్ రాస్తుండగా, ఎస్ఆర్ కత్తిర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

ఫిబ్రవరి నుంచి షూటింగ్..



ఎన్టీఆర్

ఎన్టీఆర్, కొరటాల శివ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై కొసరాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న 30వ సినిమా ఇది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించి ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని చిత్ర యూనిట్ తెలిపింది.

న్యూ ఇయర్ రోజున ఇటు ఫ్యాన్స్‌కి, అటు ఆడియెన్స్‌కి కిక్ ఇచ్చేలా దర్శక, నిర్మాతలు ఓ ప్రకటన విడుదల చేశారు. ఏప్రిల్5, 2024లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. పోస్టర్‌ను గమనిస్తే.. అందులో కత్తులు పట్టుకున్న తారక్ చేతులు మాత్రం కనిపిస్తున్నాయి. 'వెన్ కరేజ్ టర్న్స్ ఏ డిసీజ్.. ఫియర్ ఈజ్ ది ఓన్లీ క్యూర్' అంటూ క్యాప్షన్ కూడా పోస్టర్‌లో ఉంది. పాన్ ఇండియా మూవీగా ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, కన్నడ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేయటానికి సన్నాహాలు జరుగుతున్నాయి. సినీ ఇండస్ట్రీలో టాప్ టెక్నీషియన్స్‌గా పేరున్న సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్ సాబు సిరిల్, ఎడిటర్ శ్రీకర ప్రసాద్ ఈ చిత్రానికి వర్క్ చేస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుథ్ ఈ చిత్రాకి సంగీత సారథ్యం వహించనున్నారు.

తండ్రీకూతుళ్ల అనుబంధం నేపథ్యంలో..



యువ కథానాయకుడు నాని తన 30వ సినిమా కోసం వైర ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కొలాబరేట్ అవుతున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెం 1గా రూపొందునున్న ఈ చిత్రాన్ని రెండు రోజుల క్రితం అధికారికంగా ప్రకటించారు. నిర్మాతలు మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల, మూర్తి కెఎస్ ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా నిర్మించనున్నారు.

న్యూ ఇయర్ సందర్భంగా మేకర్స్ నాని 30 వరల్డ్‌ని ఆవిష్కరిస్తూ ఒక వీడియోను విడుదల చేశారు.


నాని ఒక భవనం పైన కూర్చుని ఫోటోలు క్లిక్ చేస్తూ తన తదుపరి ప్రాజెక్ట్ గురించి తన ఆన్-స్క్రీన్ కుమార్తెతో చర్చిస్తున్నట్లు ఈ స్పెషల్ వీడియో చూపిస్తుంది.డిఫరెంట్ కాన్సెప్ట్‌తో కూడిన ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని, తండ్రీకూతుళ్ల బాండింగ్ యూఎస్‌పీగా ఉండబోతోందని ఈ స్పెషల్ వీడియో చూస్తే అర్థమౌతోంది. ఈ గ్లింప్స్ దర్శకుడితో సహా చిత్రానికి సంబంధించిన ప్రధాన సాంకేతిక నిపుణులను ప్రకటించారు. నూతన దర్శకుడు శౌర్యువ్ తొలిసారిగా మెగాఫోన్‌ను పట్టుకుని, చిన్న వీడియోతో భావోద్వేగానికి గురిచేశాడు.

సీతారామం' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన మృణాల్ ఠాకూర్ ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తుంది. సాను జాన్ వర్గీస్ డీవోపీగా పని చేస్తున్నారు. 'జెర్సీ, శ్యామ్ సింగరాయ్' తర్వాత నానితో ఇది ఆయనకి మూడవ చిత్రం. 'హృదయం' ఫేమ్ ప్రముఖ మలయాళ కంపోజర్ హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందించారు. ప్రవీణ్ ఆంథోని ఎడిటర్‌గా, జోతిష్ శంకర్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, సతీష్ ఈవీవీ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, క్రియేటివ్ ప్రొడ్యూసర్‌గా భాను ధీరజ్ రాయుడు పని చేస్తున్నారు.

హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్

శివరాజ్ కుమార్ పాన్ ఇండియా లెవెల్‌లో నటిస్తున్న హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'ఘోస్ట్'. కన్నడ 'బీర్బల్' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలు రూపొందించి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ రాజకీయనాయకుడు, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. న్యూ ఇయర్ సందర్భంగా టీం అద్భుతంగా డిజైన్ చేసిన రెట్రో మోషన్ పోస్టర్‌తో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఈ మోషన్ పోస్టర్‌ను ఎంతో కేర్ తీసుకుని డిజైన్ చేశారు. చిత్రానికి సంబంధించిన కీలక అంశాలు అన్నీ కలగలిపి థీమ్‌కి తగ్గట్లు ఆసక్తి రేపేలా పోస్టర్ ఉంది. కార్ స్పీడో మీటర్‌తో మొదలై, ఎగిరే బుల్లెట్లు, గన్ ఫైర్ అవగానే కార్ దూసుకు రావడం, వీటికి తోడు అర్జున్ జన్య అందించిన పవర్‌ఫుల్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ చివరగా శివన్న వింటేజ్ లుక్ మోషన్ పోస్టర్‌ను మరో స్థాయికి తీసుకెళ్ళాయి. ఈ లుక్ ఈ చిత్రంలో కీలకమైన ఫ్లాష్ బ్యాక్‌లో రానుంది. యాక్షన్ థ్రిల్లర్‌గా తెరెక్కుతున్న ఈ సినిమా సెకండ్ షెడ్యూల్ ఇటీవలే మైసూర్‌లో పూర్తి చేసుకుంది. ఈ షెడ్యుల్‌లో శివరాజ్ కుమార్, జయరామ్, ప్రశాంత్ నారాయణన్ మీద భారీగా నిర్మించిన ప్రిజన్ ఇంటీరియర్ సెట్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరించారు. మూడో షెడ్యూల్ ఫిబ్రవరి మొదటి వారంలో బెంగళూరులో వేసిన మరో భారీ సెట్‌లో ప్రారంభమవుతుంది. ఈ షెడ్యుల్‌లో ఇంట్రడక్షన్, క్లైమాక్స్ సన్నివేశాలు షూట్ చేస్తారు. 'హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఇప్పటికే అందరిలోనూ భారీ అంచనాలను పెంచింది. ఈ అంచనాలను న్యూయర్ కానుకగా విడుదలైన స్పెషల్ పోస్టర్ మరింతగా పెంచింది' అని మేకర్స్ తెలిపారు.



శివరాజ్ కుమార్

ప్రముఖ మలయాళ నటుడు జయరామ్ ఇందులో కీలక పాత్ర పోషిస్తుండగా, ప్రశాంత్ నారాయణ్, అచ్యుత్ కుమార్, దత్తన్న, అవినాష్ ఇతర ప్రధాన పాత్రల్లో కనిపిస్తారు.

ఈ చిత్రానికి కెమెరా మాన్ : మహేంద్ర సింహ, సంగీతం : అర్జున్ జన్య, ఆర్ట్ : శివ కుమార్ (కె జి ఎఫ్), డైలాగ్స్: మస్తీ, ప్రసన్న వి.ఎం.

Printed and Published by Nandayla Narsimha Reddy on behalf of Navatelangana Printers Private Limited, Printed at Navatelangana Printers Private Limited Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Telangana State, Published at Navatelangana Printers Private Limited, Nallapaneni Kasaiah Nagar, Tallampadu, Khammam-507170, Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60886